www.manatelangana.news

Mana Telangana

మన తెలంగాణ

హైదరాబాద్ | సంపుటి 7 | సంచిక: 224 | ఆదివారం | 3 ఫిబ్రవరి, 2019

Published from: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahabubnagar, Nizamabad

పేజీలు: 12 + 32 + టాబ్లాయిడ్ | వెల రూ. 5.00

ఒకే విడత ఎన్నికలు!



రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికలను ఒకే విడతలో జరపాలని ఇసికి నివేదించిన సిఇఒ 3
ఎటువంటి ఇబ్బంది ఉండదని వివరణ

బాధితులుగా గుర్తించండి

10 భారతీయ విద్యార్థుల నిర్బంధంపై అమెరికా ఎంబసీకి కేంద్రం దౌత్య పిటిషన్

హామీలు ఫస్ట్

ఎన్నికల్లో ప్రజలకు చేసిన వాగ్దానాల సత్వర అమలుకు వీలుగా బడ్జెట్ రూపొందించాలి : సిఎం కెసిఆర్

సాగునీటి ప్రాజెక్టులకు నిధులు



మన తెలంగాణ / హైదరాబాద్ : ఎన్నికలలో ప్రజలకిచ్చిన హామీలన్నింటినీ అమలు చేసే దిశగా రాష్ట్ర బడ్జెట్ రూపకల్పన జరగాలని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు రాష్ట్ర ఆర్థిక శాఖ అధికారులను ఆదేశించారు. నీటి పారుదల ప్రాజెక్టుల నిర్మాణానికి అవసరమైన నిధుల కేటాయింపు జరగాలని స్పష్టం చేశారు. మధ్యంతర బడ్జెట్ రూపకల్పనపై ముఖ్యమంత్రి కెసిఆర్ శనివారం ప్రగతి భవన్‌లో నిర్వహించిన సమీక్ష సందర్భంగా అధికారులకు పై విధంగా ఆదేశాలు ఇచ్చారు. బడ్జెట్ రూపకల్పనపై అధికారులకు పలు సూచనలు కూడా చేశారు. తాజా అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ తరుపున ప్రజలకు పలు హామీలు ఇచ్చామని, వాటన్నింటినీ అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని అధికారులకు గుర్తుచేసిన సిఎం కెసిఆర్ ఆ హామీల అమలు జరిగే విధంగా బడ్జెట్ రూపకల్పన జరగాలని వివరించారు. సాగునీటి పారుదల ప్రాజెక్టుల నిర్మాణం శరవేగంగా జరుగుతున్నదని, వాటికి ఎలాంటి నిధుల కొరత లేని విధంగా బడ్జెట్లో ప్రాధాన్యత కల్పించాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా బడ్జెట్ ప్రతిపాదనలను తయారు చేయాలని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్‌కె జోషి, ఆర్థిక సలహాదారు జిఆర్‌రెడ్డి, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు, పంచాయతీ రాజ్ ముఖ్య కార్యదర్శి వికాస్‌రాజ్, నీటి పారుదల శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ మురళీధర్, రోడ్లు భవనాల శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ గుణపతిరెడ్డి, రవీందర్‌రావు తదితరులు పాల్గొన్నారు. ఈ నెల మూడవ వారంలో రాష్ట్ర బడ్జెట్ సమావేశాలను నిర్వహించాలని భావిస్తున్నందున ఇప్పటి నుంచే బడ్జెట్ తయారీ కసరత్తు ప్రారంభమైంది. ఇటీవల ఆర్థిక శాఖ అధికారులతో సమావేశం నిర్వహించిన కెసిఆర్ కేంద్రం ప్రవేశపెట్టే బడ్జెట్‌కు అనుగుణంగా రాష్ట్ర బడ్జెట్ ఉండాలని పేర్కొన్నారు. ఇప్పుడు స్పష్టమైన ఆదేశాలు జారీచేశారు.




యాదగిరి గుట్టకు నేడు సిఎం కెసిఆర్ 3

గాంధీభవన్‌లో బాహాబాహీ

2 రసాభాసగా భట్టి సన్మానసభ

సిబిఐ కొత్త చీఫ్ 12 రుషికుమార్ శుక్లా



మన మంధాన నెం. 1 11



పల్లెకు పట్టం 6

కొలువుదీరిన పంచాయతీలు, సర్పంచ్‌లు, పాలకవర్గాల ప్రమాణస్వీకారాలు, గ్రామాల్లో పండగ వాతావరణం

రాష్ట్రంలో పత్తి పంటనూ తీసేయాలని, లేదంటే గులాబీ రంగు పురుగు తీవ్రత ఎక్కువయ్యే ప్రమాదం ఉందని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ వర్సిటీ హెచ్చరించింది.

భట్టి సన్మానసభలో రచ్చ

- వీహెచ్, నూతి శ్రీకాంత్ వర్గీయుల పరస్పర దాడులు
- రణరంగాన్ని తలపించిన గాంధీభవన్
- నగర ఒబిసి అధ్యక్ష పదవినుంచి శ్రీకాంత్ తొలగింపు





మన తెలంగాణ/హైదరాబాద్ : పార్టీ శాసనసభాపక్ష నేతగా ఎన్నికైనందుకు మల్లు భట్టి విక్రమార్కకు నిర్వహించిన సన్మాన సభ రసాభాసగా మారింది. ఆయన సమక్షంలోనే రెండు వర్గాలకు చెందిన కార్యకర్తలు బాహాబాహీకి దిగారు. కుర్చీలు విసిరేసుకున్నారు. రాతలకు వీలుకాని భాషలో తిట్టుకున్నారు. పిడిగుద్దులు, అరుపులతో పార్టీ రాష్ట్ర కార్యాలయమైన గాంధీభవన్ రణరంగంగా మారింది. గొడవపడుతున్న నేతలకు సర్దిచెప్పేందుకు భట్టి విక్రమార్క చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. కార్యకర్తలు హుందాగా వ్యవహరించాలంటూ చేసిన విజ్ఞప్తులను ఎవ్వరూ పట్టించుకోలేదు. కాంగ్రెస్ పార్టీ ఒబిసి సెల్ ఆధ్వర్యంలో శనివారం గాంధీభవన్‌లో జరగనున్న సన్మాన సభకు పార్టీ సీనియర్ నాయకుడు విహెచ్. హనుమంతరావుతో పాటు పలువురు నాయకులు హాజరయ్యారు. భట్టికి సన్మానం జరుగుతున్న సమయంలో విహెచ్‌ను అడ్డుకునేందుకు నగర ఓబిసి సెల్ అధ్యక్షుడు నూతి శ్రీకాంత్ వర్గీయులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. విహెచ్ కారణంగానే తమ నేతకు ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అంబర్ పేట నియోజక వర్గం నుంచి టిక్కెట్టు దక్కకుండా పోయిందని శ్రీకాంత్ వర్గీయులు ఆరోపించారు. అంతటితో ఆగకుండా విహెచ్‌కు వ్యతిరేకంగా సమావేశంలో పెద్దఎత్తున నినాదాలు చేశారు. విహెచ్ డౌన్...డౌన్ అంటూ ఆందోళన చేశారు. ఇదే సమయంలో శ్రీకాంత్ మాట్లాడేందుకు యత్నించడంతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. తనలాంటి వారిని ఎదగనీయకుండా పార్టీలోని కొందరు నేతలు ఉద్దేశపూర్వకంగా అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. తాను రాజకీయంగా ఎదిగితే ఎక్కడ ఎసరు వస్తుందోనన్న భయంతోనే సదరు నేతలు కుళ్ళు రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి నేతల వల్లే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధోగతి పాలు అవుతోందని పరోక్షంగా విహెచ్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. శ్రీకాంత్ చేస్తున్న వ్యాఖ్యలను హనుమంతరావు వర్గీయులు అడ్డుకునే ప్రయత్నించడంతో గాంధీభవన్ ఒక్కసారిగా రణరంగాన్ని తలపింపచేసింది. నాయకులు కుర్చీల నుంచి లేచి ఖాళీ కుర్చీలతో కొట్టుకున్నారు. వాటిని ఒకరిపై ఒకరు విసురుకున్నారు. పరసర్పం కొట్టుకున్నారు. దీంతో విమర్శలు...ప్రతివిమర్శలు, అరుపులు, కేకలు...నేతల ముష్టియుద్ధాలతో గాంధీభవన్ అట్టుడుకిపోయింది. ఒక దశలో గాంధీభవన్‌లో పరిస్థితి ఏ మలుపు తీసుకుంటుందోనన్న ఆందోళన నాయకుల్లోనే తలెత్తింది. పరిస్థితి మరింత చేయిదాటిపోతుందేమోననుకున్నారు. గాంధీభవన్‌లో ఉన్న నేతలంతా అగమేఘాలమీద సన్మాన సభ హాలుకు వచ్చి గొడవ పడుతున్న నాయకులకు సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. అయినా గొడవ సద్దుమణగకపోవడంతో భట్టి విక్రమార్క సైతం ఇరువర్గాల నేతలపై తీవ్ర అసంతృప్తి, ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాగే గొడవ పడితే కఠిన చర్యలు తీసుకుంటామని పదే పదే హెచ్చరించారు. అప్పటికే పోలీసులు రంగ ప్రవేశం చేసి గొడవ పడుతున్న నేతలను గాంధీభవన్ నుంచి బైటకు పంపేశారు. కొద్దిసేపటికి పరిస్థితి అదుపులోకి వచ్చింది. గొడవ విషయం తెలుసుకున్న టిపిసిసి ఓబిసి చైర్మన్ చిత్తరంజన్‌దాస్ వెంటనే చేరుకుని నగర ఓబిసి అధ్యక్షుడు శ్రీకాంత్‌పై చర్యలు తీసుకున్నారు. ఆయనను అధ్యక్ష పదవి నుంచి తక్షణమే తప్పిస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈఘటనపై పార్టీ అధిష్టానానికి కూడా నివేదించనున్నట్లు చిత్తరంజన్‌దాస్ పేర్కొన్నారు.



వాతావరణం ఎప్పటికప్పుడు అప్‌డేట్

డిస్‌ప్లే బోర్డుల ద్వారా ప్రజలకు మేలు

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సిఎస్ జోషి



మనతెలంగాణ/హైదరాబాద్ : రాష్ట్రంలోని వాతావరణ పరిస్థితులను డిస్‌ప్లే బోర్డు ద్వారా ప్రదర్శించడంతో ప్రజలకు వెంటవెంటనే సమాచారం తెలుసుకునే వీలు కలుగుతుందని, క్రమంగా వాటిపట్ల అవగాహన, అప్రమత్తత వస్తుందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సిఎస్ జోషి పేర్కొన్నారు. శనివారం రాష్ట్ర సచివాలయంలో వాతావరణంలోని ఉష్ణోగ్రత, వర్షపాతం, తేమ తదితర వివరాలను తెలియజేసే ఎల్ఈడి డిస్‌ప్లే బోర్డును ప్రారంభించిన సందర్భంగా జోషి మాట్లాడుతూ డిస్‌ప్లే బోర్డుల ద్వారా వాతావరణ ప్రతికూల పరిస్థితుల్లో ప్రజలు అప్రమత్తం కావడానికి, తదనుగుణంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన పెరుగుతుందని, వాతావరణ హెచ్చరికల సమయంలో సంబంధిత జిల్లా అధికారులు తీసుకునే చర్యలు కూడా తెలుస్తాయన్నారు. రాష్ట్ర ప్లానింగ్ సొసైటీ ఏర్పాటు చేసిన ఈ బోర్డుల వలన రాష్ట్రంలో నెలకొన్న ప్రస్తుత వాతావరణ పరిస్థితులే కాకుండా, మూడు రోజులకు ముందస్తు వాతావరణ సూచనలను ప్రజలకు, అధికారులకు తెలియచేసే వీలుకలుగుతుందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో వాతావరణ మార్పులను నమోదు చేసే 924 ఆటోమేటిక్ వెదర్ స్టేషన్లు ఉన్నాయని, ఈ స్టేషన్ల ద్వారా ప్రతిరోజూ అన్ని ప్రాంతాల వాతావరణ పరిస్థితులను ఎప్పటికప్పుడు అధికారులు సమీక్షిస్తున్నారన్నారు. వర్షపాతం, ఉష్ణోగ్రతలు, గాలిలో తేమ తదితర అన్ని రకాల వాతావరణ వివరాలను ప్రజలకు మొబైల్ యాప్, వెబ్‌సైట్ ద్వారా అందుబాటులో తీసుకొచ్చిందని, ఇప్పుడు నగరంలో వివిధ ప్రాంతాల్లో డిస్‌ప్లే బోర్డుల ద్వారా ప్రదర్శిస్తోందని సిఎస్ పేర్కొన్నారు. సచివాలయంలో డిస్‌ప్లే బోర్డు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి రామకృష్ణ రావు, ప్లానింగ్ సొసైటీ ముఖ్య కార్యనిర్వాహక అధికారి షేక్ మీరా తదితరులు పాల్గొన్నారు.

బియ్యం నాణ్యత విషయంలో రాజీ లేదు

- మిల్లర్లకు పౌరసరఫరాల సంస్థ ఛైర్మన్ స్పష్టీకరణ



మన తెలంగాణ / హైదరాబాద్ : పేదలకు అందించే బియ్యం నాణ్యత విషయంలో ఏ మాత్రం రాజీపడవద్దని పౌరసరఫరాల సంస్థ ఛైర్మన్ మారెడ్డి శ్రీనివాసరెడ్డి రైస్ మిల్లర్లకు స్పష్టంచేశారు. రాష్ట్రంలో ప్రజా పంపిణీ కోసం ఏడాదికి మూడున్నర లక్షల టన్నుల దొడ్డు బియ్యంతో పాటు 1.20 లక్షల టన్నుల సన్న బియ్యం అవసరమవుతుందని అన్నారు. దారిద్ర్య రేఖకు దిగువనున్న పేదలకు కేంద్రం ఒక్కొక్కరికి ఐదు కిలోల చొప్పున బియ్యాన్ని అందిస్తూ ఉంటే దానికి అదనంగా మరో కిలోను కలిపి రాష్ట్ర ప్రభుత్వం ఆరు కిలోల చొప్పున కిలో ఒక రూపాయికే సరఫరా చేస్తుందన్నారు. ఇందులో 2.75 లక్షల మంది కోసం ప్రతి నెల 1.75 లక్షల టన్నుల బియ్యాన్ని సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. దీంతో ప్రజా పంపిణీ కోసం ఏడాదికి 3.50 లక్షల టన్నుల బియ్యం ప్రభుత్వానికి అవసరమవుతుందన్నారు. ఈ బియ్యాన్ని మిల్లర్ల నుంచి కొనుగోలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు చెప్పారు. సంక్షేమ వసతి గృహాలు, మధ్యాహ్న భోజన పథకం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన సన్నబియ్యంతో రాష్ట్ర ప్రభుత్వం భోజనం అందిస్తుందని, ఇందు కోసం ఏడాదికి 1.20 లక్షల టన్నుల బియ్యం అవసరమవుతుందని తెలిపారు. వీటిని పౌరసరఫరాల సంస్థ టెండర్లను ఆహ్వానించి సమకూర్చుకుంటోందన్నారు. దీనికి సంబంధించి శనివారం నగరంలోని పౌరసరఫరాల భవన్‌లో సంస్థ ఛైర్మన్ మారెడ్డి శ్రీనివాసరెడ్డితో పాటు కమిషనర్ అకున్ సబర్వాల్ రైస్ మిల్లర్లతో సమావేశమయ్యారు. పేదల కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. రైస్ మిల్లర్లు కూడా దీన్ని ఒక సామాజిక బాధ్యతగా తీసుకొని ఇందులో భాగస్వామ్యం కావాలన్నారు.

ఏడేళ్లలో 8119 స్వైన్‌ఫ్లూ మృతులు

- అత్యధికంగా మహారాష్ట్రలో 2509 మంది మృతి, 1.14 లక్షల కేసుల నమోదు
- దేశవ్యాప్తంగా వేగంగా వ్యాపిస్తున్న స్వైన్‌ఫ్లూ



మన తెలంగాణ/ హైదరాబాద్: దేశవ్యాప్తంగా స్వైన్‌ఫ్లూ దావానంలా వ్యాపిస్తోంది. ఏడాదికేడాది దాని తీవ్రత పెరుగుతోంది, వివిధ ప్రాంతాలకు విస్తరిస్తోంది. వేలసంఖ్యలో ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు. దేశం మొత్తంమీద గడచిన ఏడాది స్వైన్‌ఫ్లూ బారినపడి ఏకంగా 1103 మంది మృత్యువాత పడ్డారు. దేశవ్యాప్తంగా ఉన్న స్వైన్‌ఫ్లూ కేసులపై తాజాగా కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నివేదిక విస్మయం కలిగిచే వాస్తవాలనుA వెల్లడించింది. ఆ నివేదిక ప్రకారం 2012 సంవత్సరం నుంచి ఈ ఏడాది జనవరి 27వ తేదీ వరకు దేశవ్యాప్తంగా 1.14 లక్షల మందికి స్వైన్‌ఫ్లూ వైరస్ సోకినట్లు నిర్ధారణ కాగా 8,119 మంది చనిపోయినట్లు ఆ నివేదిక వెల్లడించింది. మృతుల్లో ఎక్కువగా మహారాష్ట్రకు చెందినవారు ఉండగా ఆ తర్వాతి స్థానంలో రాజస్థాన్‌లో ఎక్కువ మృతులు నమోదయ్యాయి. అన్ని రాష్ట్రాల్లో కలిపి స్వైన్‌ఫ్లూ సోకినవారిలో 7.12 శాతం మంది మృత్యువాత పడ్డారు. 2015 సంవత్సరంలో అత్యధికంగా దేశం మొత్తంమీద 42,592 మందికి స్వైన్‌ఫ్లూ సోకగా, అందులో ఏకంగా 2,990 మంది చనిపోయారు. ఆ తర్వాత అత్యధికంగా 2017లో 38,811 మందికి ఈ వైరస్ సోకగా, అందులో 2,270 మంది చనిపోయినట్లు కేంద్ర నివేదిక పేర్కొంది. 2014లో మాత్రం కేవలం 937 మందికి మాత్రమే స్వైన్‌ఫ్లూ సోకిందని, అందులో 218 మంది చనిపోయనట్లు పేర్కొనింది. దేశంలో వాతావరణ పరిస్థితులు, తీసుకునే జాగ్రత్తలపైనే దాని విస్తరణ, మరణాలు ఆధారపడి ఉన్నాయని నివేదిక వెల్లడించింది. వాతావరణ పరిస్థితులు, శీతల ప్రాంతాల్లో ఈ వైరస్ ప్రభావం ఎక్కువగా ఉంటుందన్నది వైద్యులు చెపుతున్నప్పటికీ హిమాలయాలకు దగ్గరగా ఉన్న శీతల రాష్ట్రాలైన మణిపూర్, మేఘాలయ, మిజోరాం, అరుణాచల ప్రదేశ్ రాష్ట్రాల్లో స్వైన్‌ఫ్లూ ప్రభావం నామమాత్రంగానే కేసులు నమోదయ్యాయి.

మహారాష్ట్ర, రాజస్థాన్‌లలో మరీ ఎక్కువ

గడచిన ఏడేళ్లలో మహారాష్ట్రలోనే అత్యధికంగా కేసులు నమోదయ్యాయి. మృతుల సంఖ్య కూడా ఎక్కువగానే ఉంది. 2012 నుంచి ఇప్పటివరకు మహారాష్ట్ర రాష్ట్రంలో 19,786 కేసులు నమోదు కాగా, మృతుల సంఖ్య ఏకంగా 2,509. గతేడాది ఆ రాష్ట్రంలో 2,593 కేసులు నమోదు కాగా, ఏకంగా 461 మంది చనిపోయారు. ఆ తర్వాత రాజస్థాన్‌లో ఏడేళ్లలో నమోదైన కేసులు 16,177 కాగా, 1346 మంది చనిపోయారు. గతేడాది ఈ రాష్ట్రంలో 2,375 కేసులు నమోదు కాగా, 221 మంది చనిపోయారు. తెలంగాణలో 2014 నుంచి ఇప్పటివరకు 6,617 మందికి స్వైన్‌ఫ్లూ సోకగా, 169 మంది చనిపోయార ని కేంద్రం వెల్లడించింది. ఈ ఏడాది జనవరి ఒకటో తేదీ నుంచి 27 వరకు తెలంగాణలో అత్యధికంగా 245 కేసులు నమోదయ్యాయి. మృతుల సంఖ్య లేదని నివేదిక వెల్లడిస్తోంది. ఇక ఆంధ్రప్రదేశ్‌లోనూ 2014 నుంచి ఇప్పటివరకు 1208 మందికి స్వైన్‌ఫ్లూ సోకగా, అందులో 79 మంది చనిపోయారు. స్వైన్‌ఫ్లూపై నిరంతర అవగాహన కల్పించకపోవడం, నియంత్రణ చర్యలు కొరవడడమే వైరస్ విస్తృతి కావడానికి ప్రధాన కారణంగా వైద్యులు చెబుతున్నారు.

గౌరవ అధ్యక్ష పదవుల నుంచి
తప్పకున్న ఎంపి కవిత


- పనిభారం, పార్లమెంట్ ఎన్నికల కోసమే నిర్ణయం
- కార్మికుల సంక్షేమానికి అందుబాటులో ఉంటా
- సహాయ సహకారాలు అందిస్తా : ఎంపి కవిత

మన తెలంగాణ/హైదరాబాద్: పనిభారం, పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న దృష్ట్యా ఉద్యమకాలం నుంచి నిర్వహిస్తున్న పలు గౌరవ అధ్యక్ష పదవులకు పార్లమెంట్ సభ్యురాలు కవిత శనివారం రాజీనామా చేశారు. పదవులనుంచి తప్పుకున్నప్పటికీ తనకు సాధ్యమైన తీరులో సహాయం ఎప్పటికప్పుడు చేస్తూనే ఉంటానని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం (టిబిజికెఎస్, సింగరేణి) తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం (టిఆర్‌వికెఎస్), తెలంగాణ అంగన్ వాడి టీచర్స్, హెల్పర్స్ అసోసియేషన్, గుర్తింపు పొందిన పాఠశాలల యాజమాన్య సంఘాల గౌరవ అధ్యక్షురాలి పదవుల నుంచి తప్పుకుంటున్నట్లు ఆయా సంఘాల ప్రధాన కార్యదర్శులకు ఎంపి కవిత లేఖలు రాశారు. ఉద్యమ సమయం నుంచి సంబంధిత కార్మిక సంఘాలతో కలసి ఉద్యమ నేత కెసిఆర్ నాయకత్వంలో ప్రత్యేక రాష్ట్ర సాధనకు నిరంతరం శ్రమించామని, తెలంగాణ రాష్ట్ర సాధన అనంతరం కార్మికవర్గాల ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో పనిచేసి అనేక అంశాలను సాధించామని ఆ లేఖల్లో గుర్తుచేశారు. ఆయా సంఘాల గౌరవ అధ్యక్షురాలిగా అనేక అంశాలను సాధించి కార్మికులకు బాసటగానిలిచానని, ఇప్పుడు రాజీనామా చేస్తున్నా తన వంతు సాయం ఎప్పుడూ ఉంటుందని స్పష్టం చేశారు. ప్రధానంగా సింగరేణి కారుణ్యనియామకాల అమలు, 2013లో ఉన్న సింగరేణి లాభాల వాటా 18 శాతం నుంచి 2018 నాటికి 27 శాతం సాధించడం, కార్మికుల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు అమలు చేయడంలో వారి సాకారంతో సాధించిన విషయాన్ని కవిత గుర్తు చేశారు.

బిజెపి ఎన్ని హామీలిచ్చినా ప్రజలు నమ్మరు

మన తెలంగాణ/హైదరాబాద్: తెలంగాణ వస్తే ఏమి సాధిస్తారన్నవారు తెలంగాణ అభివృద్ధిలో తెలంగాణ దేశానికి దిక్సూచి అవుతుందని ఊహించలేకపోయారని టిఆర్‌ఎస్ పార్లమెంట్ సభ్యుడు బిబి పాటిల్ వ్యాఖ్యానించారు. తెలంగాణ వస్తే అభివృద్ధి సాధ్యంకాదని, చీకట్లు కమ్ముకుంటాయని రాష్ట్ర ఏర్పాటును అడ్డుకునే ప్రయత్నంచేసిన నాయకులు తెలంగాణ అభివృద్ధిని చూస్తూ ఇప్పుడు మాట్లాడలేకపోతున్నారని విమర్శించారు. తెలంగాణ ముఖ్యమంత్రి మానసపుత్రిక 'రైతుబంధు' పథకం దేశానికే ఆదర్శమైందన్నారు. శనివారం మీడియా సమావేశంలో పాటిల్ మాట్లాడుతూ కాంగ్రెస్, బిజెపిలను ప్రజలు ఏనాడో పక్కన పెట్టారన్నారు. శాసన సభ ఎన్నికల్లో ఆ రెండు పార్టీలు ప్రజలకు ఉచిత హామీలెన్ని ఇచ్చినా పట్టిందుకోలేదన్నారు.

పోలీసు కస్టడీకి నౌహీరా



మన తెలంగాణ/హైదరాబాద్ : మల్టీలెవల్ మార్కెటింగ్ పేరుతో వేల కోట్ల రూపాయలు మోసానికి పాల్పడిన ఆరోపణలపై హీరాగోల్డ్ అధినేత నౌహీరాషేక్‌ను ఐదు రోజుల పాటు పోలీసు కస్టడికి కూకట్‌పల్లి కోర్టు అనుమతించింది. నౌహీరా షేక్ లావాదేవీలు జరిపిన సంస్థలపై సైబరాబాద్ ఎకనామిక్ అఫెన్సెస్ వింగ్ అధికారులు లోతైన దర్యాప్తు చేపట్టనున్నారు. రాష్ట్రంలో ప్రజల నుంచి డిపాజిట్ల సేకరణ, అధిక వడ్డీలు తదితర విషయాలపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టేందుకే ఐదు రోజుల పాటు పోలీసు కస్టడీకి ఇవ్వాలని కోర్టుకు విన్నవించామని పోలీసు ఉన్నతాధికారులు పేర్కొన్నారు. హైదరాబాద్ కేంద్రంగా హీరాగోల్డ్ వ్యాపారాలు, లావాదేవీలకు సంబంధించిన విషయాలను ఆమె నుంచి పోలీసులు ఈ ఐదు రోజుల కస్టడీలో రాబట్టనున్నారు. కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్‌లో ఎండి గౌస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నౌహీరాను ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు జిల్లా నుంచి పిటి వారెంట్‌పై హైదరాబాద్‌కు తరలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు షేక్ నౌహీరా బేగంపై డిపాజిట్స్ ఆఫ్ ఫైనాన్సియల్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టం కింద కేసులు నమోదు చేశారు. హైదరాబాద్ నగరంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా హీరాగోల్డ్ అక్రమాలపై పూర్తిస్థాయిలో విచారించేందుకు సైబరాబాద్ ఎకనామిక్ వింగ్ అధికారులు మరోసారి పూర్తిస్థాయిలో దర్యాప్తు చేపట్టనున్నారు.

మళ్లీ నుమాయిష్ ప్రారంభం



మనతెలంగాణ / సిటీబ్యూరో : ఎగ్జిబిషన్ ప్రియులను అలరించేందుకు నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో పారిశ్రామిక ప్రదర్శన శనివారం మళ్లీ ప్రారంభమైంది. సందర్శకులు తాకిడి మెల్లమెల్లగా మొదలైంది. నేడు(ఆదివారం) సెలవు రోజు కావడంతో గతంలో మాదిరిగానే సందర్శకులు వస్తారని సొసైటీ ప్రతినిధులు భావిస్తున్నారు. అయితే, ప్రారంభమైన రోజే స్టాళ్ళలో తూనికలు, కొలతల విభాగపు అధికారులు తనిఖీలను చేపట్టారు. ఎంఆర్‌పి ధరలకన్నా అధికంగా విక్రయాలు జరుగుతున్నాయనే ఫిర్యాదు మేరకు అధికారులు పలు స్టాళ్ళలో తనిఖీలు నిర్వహించి మూడు స్టాళ్ళ యజమానులపై కేసులు నమోదు చేశారు.

15 వరకు ప్రదర్శన : గత బుధవారం జరిగిన అగ్ని ప్రమాదంలో సుమారు 300 స్టాళ్ళు అగ్గిలో బూడిదయ్యాయి. బాధితులు 130 మందికి తక్షణ సహాయంగా రూ.35 వేలు ఆర్థిక సహాయాన్ని అందించినట్టు, ప్రమాద ఘటనపై కమిటీ వేసినట్టు ప్రతినిధులు వెల్లడించారు. కమిటీ నివేదిక ఆధారంగా పరిహారం చెల్లిస్తామని, ఈ నెల 15 వరకు ఎగ్జిబిషన్ కొనసాగుతుందని తెలిపారు.

ఎస్‌టి అభ్యర్థుల నుంచి దరఖాస్తులు

మన తెలంగాణ/హైదరాబాద్ : ఎస్‌టి వర్గానికి చెందిన లా గ్రాడ్యుయేట్లకు మూడేళ్లపాటు న్యాయవాద శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు గిరిజన సంక్షేమ శాఖ కమిషన్ డాక్టర్ క్రిస్టియానా జెడ్ జొంగ్తు తెలిపారు. ఉమ్మడి జిల్లాలవారీగా జిల్లాకు ముగ్గురు ఎస్‌టి న్యాయవాదులను ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు. ఎంపికైన అభ్యర్థులకు మూడేళ్లపాటు నెలకు రూ.వెయ్యి స్టైఫండ్‌తోపాటు పుస్తకాలు, ఫర్నీచర్ కొనుగోలుకు రూ.6 వేలు ఇస్తామన్నారు. ఆసక్తి గల ఎస్‌టి అభ్యర్థులు మాసబ్‌ట్యాంక్‌లోని గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

వైఎస్ షర్మిల కేసులో ఇద్దరి అరెస్టు

మన తెలంగాణ/హైదరాబాద్ : వైఎస్ షర్మిలపై అసభ్యమైన పోస్టులు చేసిన కేసులో ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లా చాడవరంకు చెందిని పెద్దిశెట్టి వెంకటేశ్, మంచిర్యాలకు చెందిన మరో యువకుడిని సైబర్ క్రైం పోలీసులు అరెస్టు చేశారు. గూగుల్ సంస్థ ఇచ్చిన ఐపి అడ్రస్ ఆధారాలతో నిందితుడ్ని సిసిఎస్ పోలీసులు పట్టుకుని హైదరాబాద్‌కు తరలించారు. నిందితుడు వెంకటేశ్ గుంటూరులోని ప్రైవేట్ కాలేజీలో ఎంసిఎ అభ్యసిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. నిందితునిపై ఐపిసి సెక్షన్ 509. 67 ఐటి యాక్ట్ కింద కేసులు నమోదు చేశారు. నిందితున్ని విచారించిన అనంతరం కోర్టులో హాజరుపర్చనున్నారు. మరోవైపు మంచిర్యాలకు చెంది మరో వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. అతన్ని కూడా హైదరాబాద్‌కు తరలించనున్నారు. ఈ కేసులో మరికొందరిని పోలీసులు విచారణ చేపడుతున్నారు. ఓ అధికార పార్టీకి చెందిన మూడు వెబ్‌సైట్లలో పోస్టుల ఆధారంగా వీరంతా అసభ్యకరమైన కామెంట్లు పెట్టనట్లు పోలీసుల గుర్తించారు. వైఎస్ జగన్ సోదరి షర్మిల ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు సైబర్ క్రైం పోలీసులు ఇప్పటి వరకు 12 మందిని అదుపులోకి తీసుకుని ప్రశ్నించారు. సామాజిక మాధ్యమాల్లో వీడియోలు, కామెంట్లకు సంబంధించి యూఆర్‌ఎల్‌లపై దర్యాప్తు చేపడుతున్నారు.

ఒకే విడతలో ఎన్నికలు!

- ఇసికి నివేదించిన సిఇఒ రజత్ కుమార్
- పోలీసు బందోబస్తుకే కొంత ఇబ్బంది.. మిగతావన్నీ ఒకే
- ఇప్పటికే మొదటి దశ తనిఖీ పూర్తి చేసుకున్న ఇవిఎంలు





మన తెలంగాణ/హైదరాబాద్: రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికలను ఒకే దఫాలో నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి రజత్ కుమార్ కేంద్ర ఎన్నికల సంఘానికి నివేదించారు. ఈ ఏడాది ఫిబ్రవరి చివరలో లేదా మార్చి మొదటి వారంలో పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ జారీ చేసే అవకాశం ఉన్నందున రాష్ట్రంలోని పరిస్థితులను వివరిస్తూ రజత్‌కుమార్ ఒకే విడత ఎన్నికల నిర్వహణకు సూచన చేశారు. ఇప్పటికే అని రాష్ట్రాల నుంచి పోలింగ్ స్టేషన్‌లు, సిబ్బంది, పోలీసు బందోబస్తు, శాంతి భద్రతల ఏర్పాట్లు, ఇవిఎంలు, వివిప్యాట్‌లు వంటి వాటిపై ఇసి సమగ్ర సమాచారం తీసుకుంది. దీంట్లో మన రాష్ట్రంలో ఇటీవలే అసెంబ్లీ ఎన్నికలను నిర్వహించినందున, ఎటువంటి ఇబ్బందులు లేకుండా పార్లమెంట్ ఎన్నికలను కూడా ఒకే దఫాలో నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నట్లు సిఇఒ రజత్ కుమార్ ఇసికి పంపిన నివేదికలో చెప్పినట్లు తెలిసింది. అయితే దీనిపై తుది నిర్ణయం ఇసి తీసుకోవాల్సి ఉంది. ఎన్నికలకు 1.80 లక్షల సిబ్బంది అందుబాటులో ఉన్నారని, కాకపోతే సరిహద్దు రాష్ట్రాలైన చత్తీస్‌ఘడ్, మహారాష్ట్రల నుంచి కొంత నక్సలైట్ల ప్రభావం ఉండే అవకాశం ఉందని అందులో వివరించినట్లు సమాచారం. జయశంకర్ భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, కొమురం భీం, ఆసిఫాబాద్, మంచిర్యాల్ జిల్లాల్లో వామపక్ష తీవ్రవాద ప్రభావం ఉందని పేర్కొన్నారు. అయినప్పటికీ తగిన బందోబస్తు ప్రణాళికలతో వ్యవహరిస్తామని పేర్కొన్నారు. గత 2014 సార్వత్రిక ఎన్నికల్లో మొత్తం 42 పార్లమెంట్ స్థానాలు ఉండగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఒకే రాష్ట్రంగా పరిగణనలోకి తీసుకుని తెలంగాణలో ఒకసారి, ఎపిలో ఒకసారి రెండు దఫాలుగా ఎన్నికలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రం కొత్తగా ఏర్పడినందున 17 పార్లమెంట్ స్థానాలకు ఒకేవిడతలో ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఇందులో రెండు ఎస్‌టి స్థానాలు ఉండగా, మూడు ఎస్‌సి, 12 జనరల్ స్థానాలు ఉన్నాయి. మొత్తంగా 34,603 పోలింగ్ స్టేషన్‌లు ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో 25,282 పోలింగ్ స్టేషన్‌లకు లోకేషన్‌లు గుర్తించారు. గడిచిన డిసెంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలతో చూస్తే 2030 పోలింగ్ స్టేషన్‌లు కొత్తగా ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే అన్ని కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించామని, కొత్త వాటిలో కూడా తగిన సౌకర్యాలు కల్పిస్తామని రజత్ కుమార్ 'మన తెలంగాణ'తో చెప్పారు. నాలుగు రాష్ట్రాలు మినహా అన్ని రాష్ట్రాల్లో తుది ఓటరు జాబితా ప్రకటన పూర్తయింది. మన రాష్ట్రంలో ఈ నెల 22వ తేదీన తుది ఓటరు జాబితా ప్రకటించనున్నారు. ఆ వెంటనే పోలింగ్ స్టేషన్‌లలో ఏర్పాట్లపై పూర్తిస్థాయిలో దృష్టి సారించనున్నారు.

ఈసారి పక్క రాష్ట్రాల పోలీసులు ఎట్లా ?

తాజాగా ముగిసిన అసెంబ్లీ ఎన్నికల్లో ఇతర రాష్ట్రాల నుంచి 18,850 పోలీసులను బందోబస్తు కోసం తెలంగాణ సమకూర్చుకుంది. అయితే ఈసారి పార్లమెంట్ ఎన్నికలు జరుగుతుండటం, అవి కూడా ఒకే విడతలో వస్తే సిబ్బందిని ఎలా సమకూర్చుకోవడం అనే అంశంపై పోలీసు శాఖ తంటాలు పడుతోంది. ప్రణాళికాబద్ధంగా షెడ్యూలును రూపొందిస్తే సమస్య రాదని రాష్ట్ర పోలీసులు అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం రాష్ట్రంలో అందుబాటులో 39 వేల మంది పోలీసులు ఉన్నారు. కేంద్రం నుంచి కొన్ని బలగాలు రానున్నాయి. సరిహద్దు రాష్ట్రాలతో పాటు ఎన్నిక ఒకే తేదీకి రాకుండా ఇసి జాగ్రత్త తీసుకుంటే ఈ సమస్యను అధిగమించవచ్చునంటున్నారు.

57,500 బ్యాలెట్ యూనిట్లు

బ్యాలెట్ పద్ధతిలోనే ఎన్నికలు నిర్వహించాలని కొన్ని పార్టీలు డిమాండ్ చేస్తున్నప్పటికీ ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఇవిఎంలే వినియోగిస్తామని కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసిన విషయం విధితమే. అందుకు అనుగుణంగా రాష్ట్రానికి 57,500 బ్యాలెట్ యూనిట్లు (బియూ), 45,300 కంట్రోల్ యూనిట్లు (సియూ), 48,800 వివిప్యాట్‌లు అవసరమని గుర్తించారు. ఇందులో 55,708 బియూలు, 40,537 సియూలు, 42,751 వివిప్యాట్‌లు మొదటి దశ తనిఖీని పూర్తి చేసుకున్నాయి. కొంత కొరత ఉన్నాయని వాటిని కూడా తెప్పించుకుంటున్నట్లు సిఇఒ వర్గాలు వెల్లడించాయి.

నేడు యాదాద్రికి కెసిఆర్





మన తెలంగాణ / హైదరాబాద్ : రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ఆదివారం యాదాద్రికి వెళ్ళనున్నారు. యాదగిరిగుట్టలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామివారిని దర్శించుకుని యాదాద్రి అభివృద్ధి, విస్తరణ పనులపై అధికారులతో సమీక్ష జరుపుతారు. అనంతరం కొండపైన జరుగుతున్న ఆ పనులను స్వయంగా పరిశీలించనున్నారు. రెండవసారి ముఖ్యమంత్రిగా పదవీ స్వీకారం చేసిన తర్వాత కెసిఆర్ యాదాద్రిని సందర్శించడం ఇదే తొలిసారి. ఇప్పటికే పలుమార్లు యాదాద్రికి వెళ్ళి అభివృద్ధి పనులను సమీక్షించగా ఇప్పుడు ఆ పనులు ముగింపుకు చేరుకుంటున్న సమయంలో క్షేత్రస్థాయిలో వాటిని పరిశీలించి తగిన సూచనలు, సలహాలు చేయనున్నారు. పనులు ఎప్పటికల్లా పూర్తికావాలో స్పష్టమైన దిశానిర్దేశం చేయనున్నారు. సుమారు మూడు వేల మంది యాదగిరిగుట్ట అభివృద్ధి పనుల్లో నిమగ్నమయ్యారు. ఈ పనులు చివరి దశకు చేరుకోవడంతో యాదాద్రి శోభాయమానంగా మారుతోంది. తూర్పు, ఉత్తర, దక్షిణ, ఈశాన్య, పశ్చిమ దివ్యవిమాన గోపురం, స్వాగత గోపురం, రాజగోపురాల నిర్మాణ పనులు శిల్పకళా వైభవంతో విరాజిల్లుతున్నాయి. ఆర్కిటెక్ట్ ఆనంద సాయి, వైటిడిఏ చైర్మన్ కిషన్‌రావు, ఇంజనీర్ ఇన్ చీఫ్ రవీందర్‌రావు, స్థపతులు ఎస్ సుందరరాజన్, డాక్టర్ ఆనందాచారివేలు ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షిస్తూ త్వరితగతిన పూర్తిచేయించేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

ఉన్నత విద్యతోనే ఉత్తమ సమాజం

రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కెవి రమణాచారి

మన తెలంగాణ/హైదరాబాద్ : ఉన్నత విద్యతోనే ఉత్తమ సమాజాన్ని నిర్మించవచ్చని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కెవి రమణాచారి పేర్కొన్నారు. శనివారం సచివాలయంలోని ఛాంబర్లో ముదుగంటి సుధాకర్‌రెడ్డికి డాక్టరేట్ వచ్చిన సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా రమణాచారి మాట్లాడుతూ మానవీయ విలువలు ఉన్నత విద్య, ఉత్తమ సమాజ స్థాపన, నూతన దశ, దిశను నిర్ణయిస్తాయన్నారు. మూడు దశాబ్దాలుగా సమాజసేవ సమాచార పరిజ్ఞాన పరివ్యాప్తిలో ముదుగంటి విశేష సేవలు చేశారని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ గ్రంథాలయ వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు ముదిగంటి సుధాకర్‌రెడ్డి చేసిన పలు సేవలను గుర్తించి నేషనల్ వర్చువల్ యూనివర్శిటీ ఫర్ పీస్ అండ్ ఎడ్యుకేషన్ బెంగళూరు గౌరవ డాక్టరేట్ ఇచ్చిందన్నారు. ఈ డాక్టరేట్ వ్యక్తులతో పాటు, స్వచ్ఛంద సేవా సంస్థలకు మణికిరీటం లాంటిదన్నారు. ముదుగంటి గ్రంథాలయ విస్తరణ సేవల పరి వ్యాప్తి, అవినీతి నిర్మూలన పర్యావరణ రక్షణ తెలంగాణ తొలి, మలి ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించారని ఆయన పేర్కొన్నారు. సమాజ చైతన్యమే ధ్యేయంగా ఓటరులో చైతన్యంతో పాటు పలు కార్యక్రమాలు చేపట్టిన చైతన్యశక్తి ముదుగంటిని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా



ముదుగంటి సుధాకర్‌రెడ్డిని రమణాచారి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు కొండూరు జగన్మోహన్ రావు, తెలంగాణ ఫోరం అధ్యక్షుడు నేదునూరి కనకయ్య, యునెస్కో అవార్డు గ్రహీత సత్య తిరునగరి తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్లలో మ్యూజికల్ వాటర్ పౌంటెయిన్

త్వరలో ప్రారంభించనున్న కెటిఆర్

మన తెలంగాణ/హైదరాబాద్: ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపుదిద్దుకున్న మ్యూజికల్ వాటర్ పౌంటెయిన్‌ను టిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న సిరిసిల్లలోని బతుకమ్మ ఘాట్ దగ్గర త్వరలో ప్రారంభించనున్నారు. సిరిసిల్ల శాసనసభ్యుడిగా కెటిఆర్ తన నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుంచి మంజూరు చేసిన రూ. 60 లక్షలతో జిల్లా అధికారులు ఈ నూతన ఆవిష్కరణ చేశారు. ఈ పౌంటెయిన్‌కు సంబంధించిన ట్రయల్ వీడియోను జిల్లా కలెక్టర్, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ కెటిఆర్‌కు ట్విట్టర్‌లో పంపగా ఆయన చూసి రూపొందించిన వారిని అభినందించా రు. ఇప్పటివరకు ఇలాంటి వాటర్ మ్యూజికల్ పౌంటెయిన్‌లు అలహాబా ద్, తిరుపతిలోనే ఉన్నాయని అధికారు లు తెలిపారు. ఆధునిక టెక్నలజీతో రూ పొందించిన దీన్ని త్వరలో ప్రారంభించి సిరిసిల్లా అందాలను ద్విగుణీకృతం చేసేందుకు కెటిఆర్ అంగీకరించినట్లు అధికారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

తెలంగాణకు కేంద్రం అన్యాయం

- అవార్డుతో బాధ్యత పెరిగింది
- విల్లా మేరీ ట్రేడ్ ఫెయిర్‌ను ప్రారంభించిన ఎంపి కవిత

మన తెలంగాణ/ సిటీబ్యూరో: తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం అన్యాయం చేస్తుందని ఎంపీ కె. కవిత అన్నారు. గత ఐదేళ్లుగా రాష్ట్రం పట్ల ఉదాసీత చూపుతుందని చెప్పారు. శనివారం ఆమె సోమాజీగూడలోని విల్లామేరీ మహిళా డిగ్రీ కళాశాలలో కమర్షియో ఎసీసా ట్రేడ్ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ కవితి మాట్లాడుతూ..రైతు బంధు పథకాన్ని కేంద్ర బడ్జెట్‌లో కాపీ కొట్టారని ఎంపీ కవిత స్పష్టం చేశారు. ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు రావడం సంతోషంగా ఉందన్నారు. ఈ అవార్డు తనపై మరింత బాధ్యత పెంచిందన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందజలో ఉంటూ సమాజ అభ్యున్నతికి పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఏషియోలోనే తొలి మహిళా వైద్యనిపుణురాలైన డా.సౌదామిని గంగూలీ, గీతా గోపినాథ్, ఇంద్రాణిల ప్రతిభను ప్రస్తావించారు. వారిని స్ఫూర్తిగా చేసుకుని మహిళలు తమ తమ రంగాల్లో నిష్ణాతులై ఆదర్శప్రాయంగా నిలవాలన్నారు.

దేశం వాణిజ్య రంగంలో మరింత విస్తరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కామర్స్ విద్యార్థులు ఆటపాటలతో పాటు ఆర్థిక, వాణిజ్య రంగాలల్లో అందిస్తున్న మార్పులను ఆకళింపు చేసుకుని తద్వారా దేశ ఆర్థికాభివృద్ధికి బాటలు వేయాలని పిలుపునిచ్చారు. ఈ క్రమంలో అభివృద్ధి





చెందిన వివిధ దేశాల ఆర్థిక, సమాజక, వాణిజ్య రంగాలపై అధ్యాయనం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తాను ఎన్నో దేశాలలో పర్యటించానని చెప్పారు. అక్కడి అభివృద్ధిని అధ్యాయం చేసినట్లు చెప్పారు. ఆయా దేశాల నుంచి అభివృద్ధిపరంగా నేర్చుకోవాల్సింది ఎంతో ఉందన్నారు. భారతదేశంలోని వాణిజ్య మౌలిక సదుపాయాలపై అవగాహన పర్చుకునే క్రమంలో శ్రీలంక, బెల్జియం, సౌత్ ఆఫ్రికా, మెక్సికో, స్విజ్జర్లాండ్, యుఎస్‌ఎ,చైనా దేశాల ప్రగతిని ప్రతిబింపచేసే విధంగా ఎగ్జిబిట్స్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. వాస్తవానికి విల్లా మేరీ మహిళా డిగ్రీ కళాశాలలో సీటు లభించడమే ఆయా విద్యార్థులకు పెద్ద సర్టిఫికేట్‌గా పేర్కొనవచ్చున్నారు. అలాంటి అక్కడి కామర్స్ విద్యార్థులు ఆర్థిక, వాణిజ్య రంగాల్లో ప్రతిభపాటవాలను ప్రదర్శించి సమాజాభ్యున్నతికి పాటుపడాలని కవిత కోరారు. విద్యార్థులు ముఖ్యంగా సెల్ఫ్ అప్‌గ్రేడింగ్.. సెల్ఫ్ అప్‌డేట్ అంశంపై దృష్టి పెట్టాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వ ఐటీ అండ్ కామర్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్ రంజన్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో వాణిజ్య రంగం అభ్యున్నతికి అవసరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ క్రమంలో కామర్స్ విద్యార్థులను ప్రోత్సహించే క్రమంలో పలు కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తొలి ఐపిఎస్ అధికారిణి అరుణ బహుగుణ, ఢిల్లీ యూనివర్శిటీకి చెందిన చిల్డ్రన్ ఫిజియాలజిస్టు రుచి రంజన్, విల్లా మేరీ కాలేజీ ప్రిన్సిపాల్ ఫిలోమినా, వైస్ ప్రిన్సిపాల్ అన్నమ్మ తదితరులు పాల్గొన్నారు. రెండు రోజుల పాటు కొనసాగే కమర్షియో ఎసీనా ఎక్సపోలో దాదాపు 40 స్టాళ్లను ఏర్పాటు చేశారు. అంతే కాకుండా ఆర్థిక, వాణిజ్య రంగాల్లో ప్రగతి పథంలో పయణిస్తున్న భారత్ పాటు ఎనిమిది దేశాలకు సంబంధించి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్టాళ్లు సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. విల్లా మేరీ విద్యార్థులే ఆయా దేశాలకు సంబంధించి సంప్రదాయపరంగా, ఆర్థికంగా, వాణిజ్య, పర్యాటక రంగాల్లో అభివృద్ధికి దర్పణంపడుతూ ప్రదర్శనాంశాలను రూపొందించడం అభినందనీయం.

కుంచెపోటు



ఈ సారి మన ఓటెంత ప్రియమో కూడా వాళ్లకు చెప్పాల్సిందే..!

నిరుద్యోగ భారతావని

సంపాదకీయం


జనాభాలో మూడోవంతు మంది యువతరమే ఉన్న దేశంలో నిరుద్యోగం తగ్గుముఖం పట్టకపోగా గత అనేక దశాబ్దాలుగా ఎన్నడూ లేనంతగా అది పెరిగి పేట్రేగిపోవడం ఆందోళనకరం. 2017– 18 ఆర్థిక సంవత్సరంలో దేశంలో నిరుద్యోగ వృద్ధి రేటు 6.1శాతంగా నమోదయిందని, ఇది గత 45 సంవత్సరాల కాలంలో అత్యధికమని జాతీయ నమూనా గణాంకాల సర్వే (ఎన్ఎస్ఎస్ఒ) సంస్థ పరిశీలనలో వెల్లడయిన చేదు వాస్తవం భయోత్పాతాన్ని కలిగించడం సహజం. 2016 నవంబర్‌లో పెద్దనోట్లను రద్దు చేసిన తర్వాత తొలిసారిగా జరిపిన ఈ సర్వే నివేదికను ప్రభుత్వం తొక్కిపెట్టినందుకు నిరసనగా జాతీయ గణాంకాల సేకరణ కమిషన్ అత్యున్నత స్థాయి అధికారులిద్దరు గత సోమవారం నాడు రాజీనామా చేసి బాధ్యతలనుంచి తప్పుకున్నారు. పెద్దనోట్ల రద్దు చర్యను పాలకులు సమర్థించుకుంటున్న సమయంలో దాని గాలి తీసివేసేలా ఉన్న ఈ నివేదికను కీలకమైన లోక్‌సభ ఎన్నికలకు ముందు ప్రధాని మోడీ ప్రభుత్వం దాచిపెట్టాలనుకోవడం సహజమే. ఇప్పుడు జరుగుతున్న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలలో ఎన్‌డిఎ పాలకులకు ఈ నివేదికాంశాలు తల నొప్పి కలిగించడం ఖాయం.

దేశంలో నిరుద్యోగం అదేపనిగా ఎక్కువవుతున్నదని, చాలా కాలం పాటు 2.3 శాతం వద్ద నిలకడగా ఉన్న ఈ పెరుగుదల రేటు 2015లో ఒక్కసారిగా 5 శాతానికి చేరుకున్నదని యువతలో నిరుద్యోగం వృద్ధి రేటు 16 శాతంగా నమోదయిందని ఉద్యోగ భారతం – 2018 (ది స్టేట్ ఆఫ్ వర్కింగ్ ఇండియా – 2018 – ఎస్‌డబ్ల్యుఐ) నివేదిక వెల్లడించింది. కనీసం గత 20 ఏళ్ల చరిత్రలో ఇది అత్యధిక పెరుగుదల అని కూడా స్పష్టం చేసింది. ఉద్యోగాలు లేకపోవడం ఒక చేదు వాస్తవం కాగా చాలీచాలని, నోటినీ చేతినీ కలపలేని చిరుద్యోగాల సమస్య కూడా తీవ్రంగా ఉందని, పురుషుల్లో 82 శాతం మంది, మహిళల్లో 92 శాతం మంది నెలకు వెయ్యి రూపాయలలోపు ఆదాయంతో రోజులు వెళ్లదీస్తున్నారని కూడా కుండబద్దలు కొట్టింది. మరో ఆందోళనకరమైన విషయమేమంటే స్థూల దేశీయ ఉత్పత్తి (జిడిపి)పెరుగుదల ఉద్యోగ వృద్ధిలో ప్రతిబింబించకపోవడం. జిడిపి 10 శాతం వృద్ధి చెందితే ఉద్యోగాలు మాత్రం కేవలం 1 శాతం పెరుగుతున్నట్టు ఈ నివేదిక పేర్కొన్నది. మాటాడితే తమ హయాంలో జిడిపి అపూర్వంగా, అపారంగా పెరిగిందని చెప్పి జబ్బలు చరుచుకునే పాలకులకు ఇది చెంప పెట్టు వంటిది. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, ఆ మేరకు నూతన సంపద కిందికి బొట్టుబొట్టుగా జారి పేద, మధ్య తరగతి వర్గాల బతుకులు బాగుపడతాయన్న సాకు చూపి బడా వ్యాపార, పారిశ్రామిక వేత్తలకు మితిమించిన రాయితీలు, ఇతర సదుపాయాలు కల్పించడం వల్ల ప్రయోజనం పరిమితమేనని దీని వల్ల స్పష్టపడుతున్నది.

ఉన్నత సాంకేతిక విద్యావంతుల సంఖ్య పూర్వంకంటే బాగా పెరిగింది. తగిన ఉద్యోగావకాశాలు కరువై వారు వీధులు పట్టి తిరుగుతున్నారు. చదువుకు, వృత్తి నైపుణ్యానికి తగిన స్థాయి అనుసంధానం లేక దేశంలో విద్య కింద పెడుతున్న ఖర్చు చాలా వరకు వృథా అవుతున్నది. అదే సందర్భంలో ఆధునిక యంత్రాల ప్రవేశం మనుషుల అవసరాన్ని తగ్గిస్తున్నది. నిరుద్యోగం ఈ స్థాయిలో పెరగడానికి ఈ రెండూ కారణాలే. ఈ నేపథ్యంలో విరివిగా ఉద్యోగాల కల్పనకు పాలకుల వద్ద సరైన వ్యూహం కొరవడిందని సందేహాతీతంగా రుజువవుతున్నది.

ప్రభుత్వ రంగాన్ని ఒక పద్ధతి ప్రకారం కూల్చివేసి ఆ రంగంలోని సంస్థల షేర్లను కారుచౌకగా అమ్మేసి ప్రైవేటు రంగాన్ని అసాధారణంగా ప్రోత్సహించడం ఎవరి ప్రయోజనాల కోసమో ఈ నిరుద్యోగ భారత దుర్భర దృశ్యం సందేహాతీతంగా నిరూపిస్తున్నది. గత లోక్‌సభ ఎన్నికలలో యువతకు నరేంద్ర మోడీ ఎటువంటి ఆశలు కల్పించారో తెలిసిందే. ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు సృష్టిస్తామని హామీ ఇచ్చారు. అది నిజమై ఉంటే గత ఐదేళ్లలో పది కోట్ల కొలువుల కల్పన జరిగి ఉండాల్సింది. అందుకు విరుద్ధంగా ఒక్క 2017–18 లోనే 6 కోట్ల పైచిలుకు మంది కొత్త నిరుద్యోగులు తయారయ్యారు. పెద్ద నోట్ల రద్దు వల్ల అనేక చిరు వ్యాపారాలు మూతపడిపోయాయి. వస్తు, సేవల పన్ను (జిఎస్‌టి) కాఠిన్యత కారణంగా మరెంతో మంది వీధినపడ్డారు. బ్యాంకుల విలీనం వంటి చర్యలతో కొత్తగా ఉద్యోగాల కల్పన కుంటుపడిపోయింది. అంతర్జాతీయ ఆర్థిక మాంద్యం అగ్గికి ఆజ్యమయింది. ఈ నేపథ్యంలో ప్రధాని మోడీ తన వైఫల్యాన్ని ఒప్పుకొని వాస్తవ పరిస్థితులు వివరించి ఉంటే యువత హర్షించి ఉండేది. అందుకు బదులుగా పకోడీలు అమ్ముకోవడం కూడా ఒక ఉద్యోగమేనని ప్రకటించిన సందర్భాన్ని నిరుద్యోగులు మరిచిపోరు.

పెన్షన్ స్కీముల టెన్షన్



తాత్కాలిక ఆర్థికమంత్రి పియూష్ గోయల్ భారీ పెన్షన్ స్కీము ప్రకటించారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రకటించిన గొప్ప స్కీముల్లో ఇది ఒకటని బిజెపి నేతలు ప్రచారం చేస్తున్నారు. కాని ట్రేడ్ యూనియన్లు, అసంఘటిత రంగంలో పనిచేసే కార్యకర్తలు ఈ స్కీములో స్పష్టత లేదని విమర్శిస్తున్నారు. పీయూష్ గోయల్ ప్రకటించిన ప్రధానమంత్రి శ్రమ యోగి మాన్ ధన్ స్కీము ద్వారా అసంఘటిత రంగంలో కార్మికులు 60 సంవత్సరాల వయసు తర్వాత నెలకు 3000 రూపాయల పెన్షన్ పొందుతారు. అయితే ఇది ఉచితమేమీ కాదు, ఈ స్కీములో చేరిన కార్మికుడు నెలనెల కొంత చెల్లించాలి. 18 సంవత్సరాల వయసులో ఈ స్కీములో చేరితే నెలకు 55 రూపాయలు చెల్లించాలి. 29 సంవత్సరాల వయసులో చేరితే నెలకు 100 రూపాయలు చెల్లించాలి. అలా కార్మికులు కూడబెట్టుకున్న సొమ్ముకు సమానమైన మొత్తం ప్రభుత్వం కూడా కలిపి, వారి పెన్షన్ ఖాతాలో వేస్తుంది.

అసంఘటితరంగంలో దాదాపు 42 కోట్ల మంది కార్మికులు పని చేస్తున్నారు. మన జిడిపిలో సగం ఈ కార్మికుల చెమటవల్లే వస్తుంది. నిర్మాణ కార్మికులు, రిక్షా కూలీలు, వీధుల్లో చెత్త ఏరుకునే వారు, రోడ్లపై వస్తువులు అమ్ముకునేవారు, వ్యవసాయ కూలీలు, బీడీ కార్మికులు, తోలు పరిశ్రమల్లో పనిచేసేవారు, చేనేత కార్మికులు మాత్రమే కాదు ఇండ్లలో పని మనుషులుగా ఉన్నవారు, చిన్న చితక పనులు చేసుకుని బతికేవారందరికీ సామాజిక భద్రత కల్పించాలని, వారిని ముసలి వయసులో ఆదుకోవాలని మంత్రి అన్నారు. ఈ స్కీము కోసం 500 కోట్ల రూపాయలు కేటాయించారు. ఆవుల కోసం 750 కోట్ల రూపాయలు కేటాయించారన్నది కూడా గమనించాలి. అసంఘటితరంగంలో కార్మికుల సంక్షేమానికి ఉద్దేశించిన ఈ స్కీము ఈ సంవత్సరం నుంచే అమలులోకి వస్తుందని చెప్పారు.

ఆయుష్మాన్ భారత్, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజనలు ఇప్పటికే ఉన్నాయి. ఈ స్కీముల క్రింద ఇప్పటికే ఇన్సూరెన్స్ కవరేజీ వంటి కొన్ని సదుపాయాలు లభిస్తున్నాయి. ఇప్పుడు ఈ కొత్త స్కీము వల్ల పది కోట్ల మంది ప్రయోజనం పొందుతారని మంత్రి చెప్పారు. రానున్న ఐదేళ్ళలో ప్రపంచంలోనే అతిపెద్ద పెన్షన్ స్కీముగా మారుతుందని కూడా అన్నారు. మనకు పెన్షన్ స్కీము ఇంతకు ముందు కూడా ఒకటి ఉంది. అటల్ పెన్షన్ యోజన కూడా అసంఘటిత రంగానికి సంబంధించిందే. 2015లో ఈ స్కీమును అరుణ్ జైట్లీ ప్రకటించారు. ఇప్పుడు ఈ కొత్త స్కీము దానికి పొడిగింపు మాత్రమేనని చాలా మంది అంటున్నారు. అటల్ పెన్షన్ యోజనలో లబ్ధిదారులకు నెలకు 1000 లేదా 2000 లేదా 3000 లేదా 4000 లేదా 5000 రూపాయల నెలసరి పెన్షన్ లభిస్తుంది.

18 – 40 సంవత్సరాల వయసులోని కార్మికులు ఈ స్కీములో చేరవలసి ఉంటుంది. 18 సంవత్సరాల వయసులో చేరితే నెలకు 42 రూపాయల నుంచి 210 రూపాయల వరకు చెల్లించుకోవాలి. నెల నెల చెల్లించిన మొత్తం ఎంత ఉంటే ఆ ప్రకారం పెన్షన్ మొత్తం ఉంటుంది. కార్మికుడు 40 సంవత్సరాల వయసులో చేరితే నెలకు 291 నుంచి 1454 రూపాయలు చెల్లించుకోవాలి. ఈ స్కీములో ప్రభుత్వం సంవత్సరానికి దాదాపు వెయ్యిరూపాయల వరకు ఇస్తుంది. కార్మికుడు నెల నెలా ఈ చెల్లింపులు ఇవ్వాలి లేకపోతే పెనాల్టీలు ఉంటాయి. ఇంకా ఇతర ఆంక్షలు చాలా ఉన్నాయి. కాని ఇప్పుడు ప్రధానమంత్రి శ్రమయోగి మాన్ ధన్ యోజనలో ఈ వివరాలేవీ లేవు. ఈ వివరాలు లేకపోతే స్కీము ఎలా అమలు చేస్తారన్నది అయోమయం. కార్మిక హక్కుల కార్యకర్తలు ఏమంటున్నారంటే, పెన్షన్ ఎంత తక్కువ మొత్తమైనా గాని, చెల్లించడం ప్రభుత్వ బాధ్యత. కార్మికుడు దాచుకునే దాంట్లోంచి ఇస్తామనడం న్యాయం కాదు.

ఈ స్కీముకు సంబంధించిన వివరాలు రూపొందించవలసి ఉంది. కార్మికుడు పెన్షన్ పొందాలంటే ఎన్ని సంవత్సరాలు ఈ చెల్లింపులు ఇవ్వాలి? అసంఘటిత రంగంలో కార్మికులకు ఉద్యోగ భద్రత ఉండదు. వారికి నిరంతరాయంగా పని దొరకడం కూడా జరగదు. మధ్యలో పనిలేక చెల్లింపులు జరక్కపోతే ఏమిటి? ప్రభుత్వం ఆ నష్టాన్ని పూడ్చుతుందా? కార్మికుల ఉద్యోగాలు తరచు మారుతూ ఉంటాయి. వారి రిజిస్ట్రేషన్ ఎలా జరుగుతుంది? ఇలాంటి అనేక ప్రశ్నలున్నాయని తపన్ సేన్ అన్నారు. ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అమర్ జిత్ కౌర్ ఇది ఎన్నికల బడ్జెట్ అని సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ ప్రధాన కార్యదర్శి తపన్ సేన్ అన్నారు. అంకెల గారడీ తప్ప మరేమీ లేదన్నారు. ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ వివిధ స్కీముల క్రింద అసంఘటిత కార్మికులకు పెన్షన్ సదుపాయం ఇస్తోంది. ఈ పెన్షన్లకు సంబంధించి స్పష్టమైన అవగాహనతో పెన్షన్ మొత్తం పెంచే ఆలోచన లేనట్లయితే ఈ కొత్త స్కీము వల్ల ప్రయోజనమేమిటని ప్రశ్నిస్తున్నారు. కనీసం నెలకు 7000 రూపాయల పెన్షన్ కావాలని కార్మికులు కోరుతున్నారు. ఆ విషయం గురించి ప్రభుత్వం ఏమీ మాట్లాడలేదు.

దేశంలోని మొత్తం మానవ వనరుల్లో 94 శాతం అసంఘటిత రంగంలోనే ఉన్నారు. కాంట్రాక్టు ఉద్యోగాలు పెరుగుతున్నాయి కాబట్టి ఈ కార్మికులకు ప్రావిడెంట్ ఫండ్, ఇన్సూరెన్స్ వంటి సదుపాయాలు లభించడం లేదు. మైక్రో, స్మాల్ మీడియం ఎంటర్ ప్రయిజస్ సాధారణంగా తమ వద్ద పనిచేసే ఉద్యోగుల సంఖ్యను చాలా తక్కువగా చూపిస్తు ఉంటాయి. ఆ విధంగా వారికి ప్రావిడెంట్ ఫండ్, ఉద్యోగుల ఇన్సూరెన్స్ సదుపాయం వంటివి ఇచ్చే బాధ్యత నుంచి తప్పించుకుంటాయి. కాబట్టి ఈ కార్మికులు కాగితాలపై కనిపించరు. పనిచేసుకుని బతకడమే వారికి సరిపోతుంది. ఇలాంటి వారందరికీ పెన్షన్ సదుపాయం కల్పించడం చెప్పినంత తేలిక కాదు. ఇదంతా గారడీ చేయడం తప్ప మరేమీ కాదని, నిజానికి ఇస్తున్నదేమీ లేకపోయినా చాలా ఇచ్చేస్తున్నట్లు నమ్మించడమేనని జెఎన్యు ప్రొఫెసర్ సంతోష్ మహ్రోత్రా అన్నారు. రాష్ట్రీయ స్వాస్త్ బీమా యోజన అనే ఒక స్కీము ఉంది. గత పది సంవత్సరాలుగా ఈ స్కీము అమలులో ఉంది.

ఆయుష్మాన్ భారత్ దాని తర్వాత వచ్చింది. నిజానికి ఈ రెండు స్కీములకు పెద్ద తేడా ఏమీ లేదు. కాని కొత్తగా వచ్చిన ఆయుష్మాన్ భారత్ చాలా గొప్ప స్కీముగా ప్రచారం మాత్రం జరుగుతోంది. అలాగే అటల్ పెన్షన్ యోజన ఉంది. ఇప్పుడు ఈ ప్రధానమంత్రి శ్రమయోగి మాన్ ధన్ యోజన వచ్చింది. రెండింటికి తేడా పెద్దగా ఏమీ లేదు. అంతేకాదు దాదాపు 42 కోట్ల మంది కార్మికుల పెన్షన్ కోసం 500 కోట్ల రూపాయల కేటాయింపు ఏ మూలకీ చాలదు. ప్రభుత్వ ఉద్యోగులకు పెన్షన్ స్కీము తప్పనిసరి చేస్తూ న్యూ పెన్షన్ స్కీము వచ్చింది. ఇది తప్పనిసరి కాబట్టి ప్రతి ఒక్కరు అందులో చేరవలసి ఉంది. స్వచ్ఛందంగా చేరవచ్చని చెబితే ప్రపంచంలో ఎక్కడ కూడా ఏ స్కీము జయప్రదంగా అమలు కాదు. అసంఘటితరంగంలో కార్మికుల సామాజిక భద్రత కోసం చట్టబద్ధమైన చర్యలు తీసుకోవాలి. స్వచ్ఛందంగా ఇష్టమున్నవారు ఈ స్కీములోకి రండి అని పిలవడం వల్ల లాభం లేదు.

✻ అఖిల్ కుమార్ (ది వైర్)

నోటి క్యాన్సర్ నివారణ సాధ్యమే



డా. బి. చంద్రకాంత్‌రావు
ఎండిఎస్
040–23393030

ఆధునిక వైద్య శాస్త్రం ఎంతగా అభివృద్ధి చెందినా క్యాన్సర్ ఇప్పటికీ ఒక మహమ్మారిలానే మిగిలిపోయింది. ప్రతి సంవత్సరం ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న మరణాలలో క్యాన్సర్, గుండె జబ్బులు అగ్రస్థానాలలో నిలుస్తున్నాయి. ఆధునిక జీవన శైలి, ఆహారపుటలవాట్ల కారణంగా క్యాన్సర్ కేసులు రోజు రోజుకి ఎక్కువైపోతున్నాయి. భారతదేశంలో ముఖ్యంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో ఎంతో మంది ఈ వ్యాధి బారినపడటం ఆందోళన కలిగిస్తోంది. దేశం మొత్తం మీద హైదరాబాద్ నగరం క్యాన్సర్‌కు సంబంధించి అగ్రస్థానంలో ఉంది.గత దశాబ్ది కాలంలో క్యాన్సర్ చికిత్సలో విప్లవాత్మకమైన మార్పులు వచ్చి నా రోగులు ఆఖరి దశలో చికిత్సకు రావడంతో తమ విలువైన ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ వ్యాధి పట్ల సరియైన అవగాహన లేకపోవడమే ఇందుకు ముఖ్యకారణం. ప్రాథమిక దశలో వ్యాధిని గుర్తిస్తే పూర్తిగా నయం చేయవచ్చు. కానీ వ్యాధి ముదిరిపోయిన దశలోవస్తే రోగి జీవితకాలాన్ని కొంత వరకు పెంచ దం తప్ప చేయగలిగిందేమి ఉండదు. అందుకే ఈ వ్యాధిపట్ల ప్రతివారూ కనీస అవగాహన పెంచుకోవడం చాలా ముఖ్యం. ఈ ఉద్దేశంతోనే ఫిబ్రవరి 4వ తేదీని ప్రపంచ క్యాన్సర్ దినోత్సవంగా పరిగణించి ఎన్నో అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

ప్రతి సంవత్సరం యూనియన్ ఫర్ ఇంటర్నేషనల్ క్యాన్సర్ కంట్రోల్ (UICC) ఆధ్వర్యంలో ఈ అవగాహన కార్యక్రమాలు, వర్క్‌షాప్‌లు జరుగుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా క్యాన్సర్‌పై అవగాహన కల్పించి ఈ వ్యాధిపై విజయం సాధించే లక్ష్యంతో ఈ సంస్థ పని చేస్తోంది. ఇందులో భాగంగా ప్రతి ఫిబ్రవరి 4వ తేదిన ఒక థీమ్‌తో ముందుకు వెళుతుంది. ఈ సారి థీమ్... I AM AND I WILL. ప్రతి ఒక్కరూ ఈ వ్యాధిపై అవగాహన పెంచుకుంటే క్యాన్సర్‌పై విజయం సాధించడం అంత కష్టం కాదు. క్యాన్సర్‌లలో ఎన్నో రకాలు ఉన్నా ప్రతి 100 కాన్సర్ రోగులలో 38 శాతం నోటి క్యాన్సర్ రోగులే ఉండటం గమనించదగ్గ విషయం. ప్రతి 10 నిమిషాలకు ఒక నోటి కేన్సర్ కేసును గుర్తించడం జరుగుతోంది.మిగతా వాటితో పోలిస్తే ఓరల్ క్యాన్సర్‌ను సులభంగా గుర్తించవచ్చు. దంత వైద్యులు ఈ వ్యాధిని నిర్ధారణ చేయగలుగుతారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి దంత వైద్యుడ్ని సంప్రదించి స్కేలింగ్ చేయించుకున్నట్లయితే ప్రాథమిక దశలో, క్యాన్సర్ రావడానికి ముందు దశలో ఉన్న ఆ వైద్యుడు క్యాన్సర్‌ను గుర్తిస్తాడు. ఈ క్యాన్సర్‌ను గుర్తించడం, నివారించడం చికిత్స చేయడం చాలా సులభం.

నోటి క్యాన్సర్ రావడానికి పొగాకు ఉత్పత్తులు ప్రధాన కారణంగా నిలుస్తున్నాయి. సిగరెట్ చుట్ట, బీడీ, గుట్కా, పాన్‌పరాగ్, జర్దా, ఆల్కహాల్ సేవించడం మొదలైనవి నోటి క్యాన్సర్‌లో ప్రధాన భూమిక వహిస్తున్నాయి. పొగాకు ఎక్కువగా సేవించే వారికి చిగుళ్ళ వ్యాధులు వస్తాయి. క్రమంగా పళ్ళు జీవం కోల్పోతాయి. పళ్ళ మీద నల్లటి గార ఏర్పడుతుంది. నోట్లోంచి దుర్వాసన, పొగాకు వాసన వస్తుంటాయి. వాసన, రుచి గుణాలు దెబ్బతింటాయి. పొగ త్రాగడం వల్ల నోట్లో కణాలు దెబ్బతిని పళ్ళు పీకించుకున్నా నోట్లో గాయమై మానడానికి ఆలస్యమవుతుంది. చాలా కాలం పొగాకుకు అలవాటుపడిన వారికి నోటి క్యాన్సర్ రూపంలో ప్రమాదం పొంచి ఉంటుంది. పొగాకు ఉత్పత్తులు ఎక్కువగా తీసుకునే వారు ఈ లక్షణాలు కనిపిస్తే వెంటనే దంత వైద్యుడ్ని సంప్రదించాలి.


పెదాల మీద, చిగుళ్ళ మీద ఎర్రటి పుళ్ళు ఏర్పడి రెండు వారాల కన్నా ఎక్కువగా మానని పుండ్లు ఉన్నా, వాటి నుంచి రక్తం కారుతున్నా / నాలుక మీద, పెదాల మీద, నోట్లో తెల్లటి మచ్చలు ఏర్పడినా / ఆహారం తినడం, నమలడం, మింగడం కష్టంగా ఉన్నా / చిగుళ్ళు, దంతాలు కోసుకుపోయేలా ఉన్నా, అవి అరిగిపోయి తరుచుగా నాలుకకు బుగ్గలకు పుండ్లు అవుతున్నా / నోట్లో మెడ, పెదాలు, నాలుక బాగా వాచినా / డెంచర్స్ పెట్టుకునే వాళ్ళు అవి కదిలిపోయి పుండ్లు అవుతున్నా / తరచుగా నాలుక, నోట్లో మంటగా ఉన్నా / నోరు మొద్దు బారడం, కారణం లేకుండా నొప్పి వస్తున్నట్లు అనిపించినా / ఎలాంటి కారణం లేకుండా నోట్లోంచి రక్తం పడుతున్నా / నోరు తెరుచుకోలేకపోవడం, నోట్లోంచి మంటరావడం జరిగినా / లాలా జలం ఊరడం తక్కువైపోయి, తరచుగా నోరు పొడి ఆరిపోవడం జరుగుతున్నా...

పైన పేర్కొన్నవన్నీ నోటి క్యాన్సర్‌కు సంబంధించిన లక్షణాలు. ఇలాంటి సమస్యలతో బాధపడుతున్నప్పుడు ఏమా త్రం ఆలస్యం చేయకుండా వెంటనే దంతవైద్యుడ్ని సంప్రదించాలి. అతను పరీక్షించి క్యాన్సర్ ఉన్నదీ, లేనిదీ నిర్ధారిస్తాడు.

ఇవేకాకుండా ఇంకా వక్కపొడి ఎక్కువగా తింటున్నవాళ్ళకి, బి12 విటమిన్, అనీమియాలోపం ఉన్నా, ఆహారాన్ని చాలా వేడి, వేడిగా తింటున్న వాళ్ళకి, అడ్డచుట్టలు కాలుస్తున్న వాళ్ళకి, చర్మసంబంధమైన వ్యాధులు, చర్మాంతర్గత వ్యాధులు, సబ్ మ్యూకస్ ఫైబ్రోసిస్ ఉన్నా సురక్షితం కాని నోటి ద్వారా శృంగారం జరిపినా ఓరల్ క్యాన్సర్ హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్‌పివి) వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. క్యాన్సర్ అంటువ్యాధి కాదుగాని, కొన్ని రకాల వైరస్‌లకు గురయితే నోటి క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. ఒకరి నుంచి ఒకరిని ఆ వైరస్‌లు నోటి శృంగారం ద్వారా లేదా రక్తమార్పిడి ద్వారా సోకుతాయి. వ్యాధిగ్రస్థమైన స్త్రీ జననాంగాలను పురుషుడు నోటి ద్వారా చుంబించినపుడు అతనికి నోటి క్యాన్సర్ వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. హ్యూమన్ పాపిలోమా వైరస్, (హెచ్‌పివి) హైపటైటిస్ బి, హైపటైటిస్ సి, హెచ్ఐవి వైరస్‌లు ఇలా సంక్రమిస్తాయి. హెచ్‌పివి వైరస్ వలన రోగ నిరోధక శక్తి పూర్తిగా తగ్గిపోయి శరీరంలో ఏ భాగమైనా, నోటి క్యాన్సర్ కూడా వచ్చే అవకాశం ఉంటుంది. హెచ్‌పివి వైరస్ వల్ల క్యాన్సర్ రాకుండా ఉండటానికి వ్యాక్సిన్ ఉంది. 9 ఏళ్ళ వయసు నుండి 40 సంవత్సరాల లోపు మహిళలు మూడు డోసులుగా ఈ వ్యాక్సిన్ వేయించుకుంటే గర్భాశయముఖ ద్వార క్యాన్సర్ బారిన పడకుండా రక్షింపబడతారు.

జీవనశైలి, ఆహారం ప్రధాన పాత్ర

నోటి క్యాన్సర్‌లో జీవనశైలి, ఆహారం ప్రధాన పాత్ర పోషిస్తాయి. అర్ధరాత్రి మసాలాలతో కూడిన మాంసాహార బిర్యానీలు ఎక్కువగా తినడం ఆపై మద్యం సేవించడం నోటి క్యాన్సర్‌కు కారణం అవుతాయి. పెద్ద పెద్ద నగరాలలోని నాన్ వెజ్ రెస్టారెంట్‌లలో మిగిలిపోయిన చికెన్, మటన్‌లను ఫ్రిజ్‌లలో నిల్వ ఉంచి తర్వాత రోజు వడ్డిస్తున్నారు. అలాగే ఇళ్ళలో కూడా వండిన నాన్‌వెజ్ పదార్థాలను వారం రోజుల వరకు నిల్వ ఉంచి ఆ తర్వాత వేడి చేసుకొని తింటున్నారు. ఇలా నిల్వ ఉంచిన నాన్‌వెజ్‌లలో క్యాన్సర్ కారకాలైన కార్సినోజెన్స్ ఉత్పత్తి అవుతాయి. వీటిని ఎక్కువగా తినడం వల్ల తర్వాత క్రమంలో నోటి క్యాన్సర్ బారినపడే ప్రమాదం ఉంటుంది. మద్యం తాగడంవల్ల శరీరంలో డీ హైడ్రేషన్ పెరుగుతుంది. నోరు ఎండిపోతుంది. అతిగా మద్యం తాగే వాళ్ళ కు దీర్ఘకాలంలో, నోటిలో ఊరే



ద్రవాలు తగ్గిపోతాయి. దానివల్ల నోటికి సంబంధించిన ఆరోగ్య సమస్యలు తలెత్తి కాల క్రమంలో నోటి క్యాన్సర్ బారినపడే ప్రమాదం ఉంటుంది. నోట్లో కొనదేలిన పళ్ళు దవడలకు అదే పనిగా గుచ్చుకుంటుంటే రాపిడి అయ్యి ఆ ప్రాంతం ఎర్రగా కందిపోయి నోటి క్యాన్సర్ రావడానికి అవకాశాలు ఉంటాయి. అందుకే నోటి క్యాన్సర్‌ను గుర్తించడంలో దంతవైద్యుడు కీలక పాత్ర పోషిస్తాడు. ఈ క్యాన్సర్‌ను గుర్తించడానికి ఈ క్రింది పరీక్షలు అవసరమవుతాయి.

1) క్లినికల్ ఎగ్జామ్. 2) బయాప్సీ టెస్ట్. 3) టోలిడ్ ఇన్ బ్లూ. 4) ఓరోస్కోప్, వెలిడియోస్కోప్. 5) బ్రష్ బయాప్సి. ప్రాథమిక దశలో ఉన్న నోటి క్యాన్సర్‌ను ఓరల్ అండ్ మాక్సి లో ఫేషియల్ సర్జన్‌లు నయం చేయగలుగుతారు. దీనికి సంబంధించి రీకన్‌స్ట్రక్టివ్ సర్జరీ చేస్తారు. ఇందులో భాగంగా క్యాన్సర్ వచ్చిన భాగాన్ని, చుట్టూ ఉన్నలింఫ్ నోడ్స్‌ని, టిష్యూలను తొలగిస్తారు. ఈ సర్జరీలు జరిగినపుడు ఆ అవయవాలు పనితీరు మెరుగు పడటానికి, అందవికారంగా కనబడకుండా ఉండటానికి ఇతర భాగాల నుండి టిష్యూలను, ఎముకలను లేదా, మెటల్, ఇతర ప్లాస్టిక్స్‌తో చేసిన ప్రోస్థటిక్స్‌ను ఈ రీకన్‌స్ట్రక్టివ్ సర్జరీలలో ఉపయోగిస్తుంటారు. ఈ సర్జరీ వల్ల ముఖం అందవికారం కాకుండా మునుపటి రూపాన్ని సంతరించుకుంటుంది. మొదటి, రెండు దశలలో నోటి క్యాన్సర్‌ను పూర్తిగా నయం చేయవచ్చు. ఈ తర్వాత దశలలో క్యాన్సర్ ప్రక్కనున్న ఎముకలకు, కండరాలకు మెడలోపల ఉన్న లింఫ్ నోడ్స్‌కు పాకుతుంది. అడ్వాన్స్ స్టేజిలో సర్జరీతో పాటు రేడియేషన్, కీమోథెరపీ, ఇమ్యూనోథెరపీ మొదలైన చికిత్సలు చేయవలసి ఉంటుంది. అయితే ఇంటిగ్రేటెడ్ థెరపీ తీసుకుంటే మంచి ఫలితాలు రావడానికి అవకాశాలు ఉంటాయి. ప్రారంభ దశలో ఉన్న నోటి క్యాన్సర్ ఎలాంటి బాధను కలిగించకపోవచ్చు. అందువల్ల దీని గురించి పెద్దగా పట్టించుకోరు. వ్యాధి ముదిరిన తర్వాత అనేక చికిత్సలు చేయించుకున్నా పలు సందర్భాలలో అది ప్రాణాంతకంగా మారే అవకాశం ఉంటుంది. ఎంతో డబ్బు ఖర్చయిపోవడంతో పాటు ఇల్లూ, ఒళ్ళూ గుల్లవుతాయి. బహిరంగ ప్రదేశాలలో ధూమపానం చేయడం నేరం అని తెలిసినా రైల్వేస్టేషన్‌లలో, బస్‌కాంప్లెక్స్‌లలో పొగతాగుతూనే ఉంటారు. వారితో పాటు ఇతరులకు కూడా హాని కలిగిస్తుంటారు. స్మోకింగ్ ఎంత ప్రమాదమో పాసివ్ స్మోకింగ్ కూడా అంతే ప్రమాదం. కాలేజీ రోజుల్లో హాస్టల్ రూమ్‌లలో ఉండే స్టూడెంట్లు ఒకరి నోట్లోంచి ఒకరు సిగరెట్లు పెట్టుకొని కాలుస్తూ ఉంటారు. మొదట్లో ఏదో ఫ్యాషన్‌గా మారిన ఈ అలవాటు కాలక్రమంలో వ్యసనంగా మారుతుంది. వాళ్ళు స్మోకింగ్‌ను మానలేని పరిస్థితి వస్తుంది. దీనికి ప్రధాన కారణం పొగాకులోని నికోటిన్ మత్తు వాళ్ళనలా ఎంజాయ్ చేయిస్తుంది. ఈ విధంగా నికోటిన్‌కు ఎక్స్‌పోజ్ అవ్వడం వల్ల భవిష్యత్‌లో నోటి క్యాన్సర్ బారినపడతారు.

పొగాకును సిగరెట్లు, బీడీలు, చుట్టలు, జర్దా, గుట్కా తదితర రూపాల్లో సేవిస్తారని అందరికీ తెలిసిన విషయమే. అయితే ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాల్లో ముఖ్యంగా శ్రీకాకుళం, ఇతర కోస్తాంధ్ర ప్రాంతాల్లో చుట్టను వెలిగించిన తర్వాత నిప్పు ఉన్న భాగాన్ని నోటిలో పెట్టుకొని చుట్టకాల్చడమనే విధానం ఎన్నో సంవత్సరాల నుంచి జరుగుతోంది. దీనిని అడ్డ చుట్ట అని వ్యవహరిస్తారు. నోటి క్యాన్సర్‌లలో మరీ ముఖ్యంగా అంగుటి క్యాన్సర్ సోకడానికి ఈ అడ్డచుట్ట కాల్చడం ప్రధాన కారణం. ధూమపానం కారణంగా మ్యూకస్‌మెంబ్రేన్ దెబ్బతింటుంది. ఆ సమయంలో ఎలాంటి నొప్పి ఉండకపోవచ్చు కానీ దానిని నిర్లక్ష్యం చేయరాదు. ఎందుకంటే అది నోటి క్యాన్సర్‌గా రూపాంతరం చెందుతుంది. ధూమపానం దంతాలకు, నోటికి ఎంతో హాని కలిగిస్తుంది. పొగాకుకు బానిసలైన వారికి నోటి క్యాన్సర్ వచ్చే అవకాశాలు అధికంగా ఉన్నట్లు అనేక సర్వేలు రుజువు చేసాయి. ధూమపానం చేసే వారికి చిగుళ్ళ వ్యాధులు వస్తాయి. దంతాల మీద నల్లటి గారలు ఏర్పడతాయి. పళ్ళు దెబ్బతిని క్రమంగా ఊడిపోతాయి. వాళ్ళ నోరు దుర్వాసన కొడుతుంటుంది. వాసనలు గుర్తు పట్టలేరు. రుచి అసలే తెలియదు. పొగాకు కారణంగా నోటిలో కణాలు దెబ్బతిని పళ్ళు తీసివేసినా, నోటిలో గాయమైనా త్వరగా మానదు. దంతాలకు సంబంధించిన ఇంప్లాంట్స్ మొదలైనవి. వీళ్ళకు అమర్చడం కూడా కష్టమవుతుంది.

పొగ తాగడం వల్లే కాదు, పొగాకు పదార్థాల్ని నమలడం వల్ల ఎంతో హాని జరుగుతుంది. ఇలాంటి వారికి చిగుళ్ళ వ్యాధులు వచ్చి క్రమంగా నోటి క్యాన్సర్‌గా రూపాంతరం చెందుతుంది. 60 సిగరెట్లు తాగితే లోపలికి చేరే నికోటిన్‌ని కొందరు ముక్కు పొడు పీల్చడం ద్వారా రోజూ చేస్తున్నారు. ఈ నికోటిన్‌లో క్యాన్సర్ కలిగించే నైట్రోసమైన్స్ ఉంటాయి. అందుకే పొగాకు పదార్థాల్ని నమిలే వాళ్ళకి నోటి క్యాన్సర్ వచ్చే ప్రమాదం చాలా ఎక్కువ. పొగాకు పదార్థాలు నోట్లో ఉన్న చోట తెల్లటి మచ్చలు ఏర్పడతాయి. కాలక్రమంలో అవి క్యాన్సర్‌గా మారతాయి.

నోటిలోపల మ్యూకస్‌మెంబ్రేన్ ఎప్పుడూ తడిగా ఉండాలి. లేకపోతే చాలా అనర్థాలు జరుగుతాయి. పొగాకు సేవించేవారికి మ్యూకస్ మెంబ్రేన్ పొడిగా ఉండటం వల్ల నోట్లో అల్సర్స్ ఏర్పడి చాలా నొప్పిని కలిగిస్తాయి. వీరికి లాలా జలోత్పత్తి సరిగా లేక నోరు అపరిశుభ్రంగా మారి చెడు వాసన వస్తుంది. ఇలా నోట్లో లాలాజలం ఉత్పత్తి సరిగా లేకపోతే ఎన్నో నష్టాలు జరుగుతాయి. వీళ్ళు తరచుగా నోరు ఎండిపోయే జబ్బుతో బాధపడుతుంటారు. ఇన్ని రకాల జబ్బులకు కారణం అవుతూ నోటి క్యాన్సర్‌కు కారణం అయ్యే పొగాకు అలవాటును వెంటనే మానివేయాలి. దీనికి దంతవైద్యులు, సైకాలజిస్ట్‌ల సహకారం తీసుకోవడం మంచిది. కనీసం ఈ వరల్డ్ క్యాన్సర్ డే నుంచి అయినా పొగాకు మానేస్తాననే గట్టి నిర్ణయం తీసుకోండి. దానిని తక్షణం అమలుపరచండి. దీని వల్ల నోటి క్యాన్సర్ మహమ్మారి బారిన పడే ప్రమాదం నుంచి మిమ్మల్ని మీరు రక్షించుకున్న వాళ్ళు అవుతారు.

ఈ దేశ భవిష్యత్తు యువత భుజస్కంధాలపై ఆధారపడి ఉంది. చెడు వ్యసనాలకు బానిసలైన యువతరం మత్తులో జోగుతోంది. పొగాకు, మద్యం వల్ల ప్రభుత్వాలను పన్నుల రూపంలో ఎక్కువ ఆదాయం వస్తే వస్తుండవచ్చుగాక. ఈ దురలవాట్లతో వారు క్యాన్సర్ బారిన పడితే హాస్పిటల్స్‌కి చికిత్సలకయ్యే ఖర్చు అంతకు ఎన్నో రెట్లు ఉంటుంది. ఎంతో విలువైన సమయం, మానవ వనరులు వృథా అవుతాయి. కాబట్టి ప్రభుత్వాలు పొగాకును, మద్యాన్ని నిషేధించే దిశగా ఆలోచించాలి. రైతుల్ని పొగాకు పంటలకు ప్రోత్సహించరాదు. పొగాకు పండించే రైతులంతా ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి పెట్టాలి. పొగాకు రైతులు ఆలోచించాల్సిన ముఖ్య విషయం ఒకటుంది. పొగాకు పంటపై వారికి లాభాలు వస్తే రావచ్చుగాక. కాని ఆరోగ్యవంతమైన దేశాన్ని నిర్మించాలంటే పొగాకు లాంటి పంటలను మానేసి సేంద్రియ వ్యవసాయంతో కూడిన ఇతర పంటలను పండించాలి.

భారతదేశంలో ఇంత వరకు హైదరాబాద్ నగరం డయాబెటిస్ కేపిటల్‌గా ఉంది. ఇప్పుడు క్యాన్సర్ కేపిటల్‌గా మారింది. కంటి వెలుగు లాంటి కార్యక్రమాలతో పాటు పల్లె పల్లెలో క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమాలు, క్యాన్సర్ అవగాహన కార్యక్రమాలు తరచుగా నిర్వహించాలి. హైదరాబాద్‌లో ఉన్న రీజినల్ క్యాన్సర్ సెంటర్ సహకారంతో ఈ కార్యక్రమాలు నిర్వహించడం పెద్ద కష్టం ఏమీ కాదు. క్యాన్సర్ మహమ్మారిని పారద్రోలడానికి ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు, వైద్యులు, విద్యార్థులు, ప్రజలు అందరూ కలిసికట్టుగా ఉద్యమించాల్సిన సమయం ఏర్పడింది. తెలంగాణ ప్రభుత్వం త్వరలో నిర్వహించబోయే ఇఎన్‌టి, దంత వైద్య పరీక్షలతో పాటు నోటి క్యాన్సర్ అవగాహనా శిబిరాలను, నోటిక్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు కూడా నిర్వహిస్తే ప్రజలకు ఎంతో మేలు చేసినట్లవుతుంది.

(ఫిబ్రవరి 4 ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం)

ప్రతి ఆదివారం ప్రజాజీవన ప్రతిబింబం
మన తెలంగాణ
మన
మనపేజీ
మనందరిపేజీ
www.manatelangana.news
హైదరాబాద్ | ఆదివారం | 3 ఫిబ్రవరి | 2019

ఫుట్‌పాత్ స్టార్ హోటళ్లు

కడుపారా... కడు చవుక

రోడ్డు సైడ్ హోటళ్ళలో తినే వారిలో పేద, ధనిక అనే తేడా లేకుండా ప్రాంతాలకు అతీతంగా ఉంటారు. స్థానికంగా పెద్దమనుషులుగా చెలామణి అయ్యేవారి ఒత్తిళ్ళు, జిహెచ్‌ఎంసి, పోలీసు తదితర విభాగాల సిబ్బంది వేధింపులు, రోజువారీ మామూళ్ళు లాంటి బలవంతపు వసూళ్ళ సమస్యలు ఉన్నప్పటికీ కుటుంబ పోషణార్థం వేలాది మంది ఈ వ్యాపారం మీద ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. ఇక ఉపాధి నిమిత్తం ఇంజనీరింగ్ లాంటి ఉన్నత చదువులు చదివిన విద్యార్థులు నలుగురైదుగురు కలిసి ఆర్థిక వనరులను పోగు చేసుకుని ఇలాంటి ఫుట్‌పాత్ హోటళ్ళను పెట్టి సొంత కాళ్లమీద నిలబడుతున్నారు. పదిమంది కడుపు నింపుతున్నారు. బంజారాహిల్స్ మొదలు గచ్చిబౌలి వరకు సంపన్నులు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో కనిపించే ఫుట్‌పాత్, సంచార హోటళ్ళలో పేదలు మాత్రమే కాక ఆర్థికంగా స్థితిమంతంగా ఉన్న ఎంతో మంది ప్రతి నిత్యం తింటున్నారు. ఈ హోటళ్ళలోని ఆహార పదార్థాల రుచి, శుభ్రత వారి ని ఆకర్షించడమే ఇందుకు కారణం. కొన్ని హోట ళ్ళు కస్టమర్ల కళ్ళముందే ఇడ్లీ, దోశ, పూరి, వడ లాంటి పదార్థాలను తయారుచేస్తుండగా భోజనం, కూరలు, బిర్యానీ, మాంసాహార వంటకాలను ఇళ్ళ లో వండి తీసుకొచ్చి ఇక్కడ వడ్డిస్తుండడం గమనించవచ్చు. ఇంట్లో వండుకుని తిన్నంత తృప్తి ఉండడమే కాకుండా ఇంట్లో వండుకోలేని వెరైటీలు ఇక్కడ దొరుకుతుండడం కూడా ఒక కారణం.



దేశం మొత్తం జనాభాలో సుమారు 35% పటణాలు, నగరాలోనే జీవిస్తున్నట్లు అంచనా. వీరిలో చాలా మంది వివిధ రకాల స్వయం ఉపాధి కల్పనా రంగాల్లో రోడ్ల మీద, ఫుట్‌పాత్‌ల మీద చిన్నచిన్న హోటళ్ళు, బండ్లు పెట్టుకుని క్యాంటీన్‌లు నిర్వహిస్తున్న వారి సంఖ్య కూడా గణనీయంగానే ఉంది. దేశం మొత్తం మీద సుమారు 67 లక్షల మంది (2017 నాటికి) టిఫిన్‌లు, భోజనాలు సమకూర్చే ఫుడ్ పరిశ్రమపై ఆధారపడి బతుకుతున్నట్లు ఇండియన్ ఫుడ్ సర్వీస్ ఇండస్ట్రీస్ నివేదిక స్పష్టం చేస్తోంది. మినీ మెట్రో నగరమైన హైదరాబాద్‌లో కూడా లక్షలాది మంది ఇలాంటి హోటళ్ళను నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నారు. ఒకవైపు స్విగ్గీ, జొమాటో, ఉబర్ ఈట్స్, దయల్ ఏ పిజ్జా లాంటి ఎన్ని మొబైల్ యాప్‌ల ద్వారా ఉన్నచోటికే రకరకాల ఆహార పదార్థాలను తీసుకొచ్చి ఇస్తున్నా రోడ్డు సైడ్ ఫుడ్ స్టాళ్ళ గిరాకీ మాత్రం తగ్గలేదు. నగరంలో బస్తీలతో పాటు ఎక్కడ చూసినా ఇలాంటి ఫుట్‌పాత్ ఫుడ్ వ్యాపారం కనిపిస్తుంది. సంపన్నులు వాకింగ్, జాగింగ్ కోసం వచ్చే కెబిఆర్ పార్కు నెక్లెస్‌రోడ్డు, టాంక్‌బండ్ లాంటి ప్రాంతాల మొదలు లక్షల రూపాయల నెల జీతం అందుకునే సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు ఉండే హైటెక్ సిటీ, మాదాపూర్, కొండాపూర్, మియాపూర్, గచ్చిబౌలి లాంటి ప్రాంతాల వరకు ఫుట్‌పాత్ హోటళ్ళ వ్యాపారం భేషుగ్గా సాగుతోంది.నిత్యం లక్షలాది మంది కడుపునింపే ఈ చిరు హోటళ్ళ పరిశ్రమ వేలాది మందికి ఉపాధి కల్పిస్తోంది. ఇడ్లీ దోశె లాంటి టిఫిన్ల నుంచి శాకాహార, మాంసాహార భోజనాలు, సాయంత్రం వేళ బజ్జీలు, బోండాల లాంటి స్నాక్స్ వరకు సర్వం ఈ హోటళ్ళలో లభ్యమవుతున్నాయి. ఆకలి సమయంలో కడుపు నింపుకోవడానికి కొంతమంది ఈ హోటళ్ళను ఆశ్రయిస్తూ ఉంటే ప్రతీరోజూ ఆఫీస్ క్యాంటీన్లలో ఒకే రకమైన ఫుడ్ తిని విసిగిపోయినవారు మరికొంత మంది. వారానికోసారి బైట తినాలనే కోరికతో ఇటువైపు వచ్చేవారు లేకపోలేదు. శుచి, రుచి, శుభ్రత, వెరైటీ వంటకాలు.. ఫుట్‌పాత్ హోటళ్ళ వ్యాపారం ఏటేటా పెరుగుతూనే ఉంది.

పేద, ధనిక తేడా లేకుండా...

రోడ్డుసైడ్ హోటళ్ళలో తినేవారిలో పేద, ధనిక అనే తేడా లేకుండా ప్రాంతాలకు అతీతంగా ఉంటారు. స్థానికంగా పెద్దమనుషులుగా చెలామణి అయ్యేవారి ఒత్తిళ్ళు, జిహెచ్‌ఎంసి, పోలీసు తదితర విభాగాల సిబ్బంది వేధింపులు, రోజువారీ మామూళ్ళు లాంటి బలవంతపు వసూళ్ళ సమస్యలు ఉన్నప్పటికీ కుటుంబ పోషణార్థం వేలాది మంది ఈ వ్యాపారంమీద ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. ఇక ఉపాధి నిమిత్తం ఇంజనీరింగ్ లాంటి ఉన్నత చదువులు చదివిన విద్యార్థులు నలుగురైదుగురు కలిసి ఆర్థిక వనరులను పోగుచేసుకుని ఇలాంటి ఫుట్‌పాత్ హోటళ్ళను పెట్టి సొంత కాళ్లమీద నిలబడుతున్నారు. పదిమంది కడుపు నింపుతున్నారు. బంజారాహిల్స్ మొదలు గచ్చిబౌలి వరకు సంపన్నులు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో కనిపించే ఫుట్‌పాత్, సంచార హోటళ్ళలో పేదలు మాత్రమే కాక ఆర్థికంగా స్థితిమంతంగా ఉన్న ఎంతో మంది ప్రతి నిత్యం తింటున్నారు. ఈ హోటళ్ళలోని ఆహార పదార్థాల రుచి, శుభ్రత వారిని ఆకర్షించడమే ఇందుకు కారణం. కొన్ని హోటళ్ళు కస్టమర్ల కళ్ళ ముందే ఇడ్లీ, దోశ, పూరి, వడ లాంటి పదార్థాలను తయారుచేస్తుండగా భోజనం, కూరలు, బిర్యానీ, మాంసాహార వంటకాలను ఇళ్ళలో వండి తీసుకొచ్చి ఇక్కడ వడ్డిస్తుండడం గమనించవచ్చు. ఇంట్లో వండుకుని తిన్నంత తృప్తి ఉండడమే కాకుండా ఇంట్లో వండుకోలేని వెరైటీలు ఇక్కడ దొరుకుతుండడం కూడా ఒక కారణం.

తక్కువ ధర, వెంటనే వడ్డింపు...

పక్కనే విలాసవంతంగా కనిపించే హోటల్ ఉన్నప్పటికీ ఇలాంటి చిరు హోటళ్ళను ఆశ్రయించడానికి చాలా కారణాలు ఉన్నాయి. కళ్ళముందే వంట చేసి వడ్డించడం, తక్కువ ధరకు లభ్యం కావడం, సెకన్ల వ్యవధిలోనే ఆహార పదార్థాలు అందడం లాంటివాటిని వినియోగదారులు ప్రస్తావిస్తున్నారు. హోటల్‌కు వెళ్ళినట్లయితే ఎక్కువ సమయం పట్టడంతో పాటు ధరలు ఎక్కువగా ఉండడం, రకరకాల పన్నుల భారం, వాహనాలను పార్కింగ్ చేయడంలో ఉన్న సమస్యలు లాంటివి పేర్కొంటున్నారు. ఒక్క వ్యక్తి హోటల్‌లో తినడానికి వెచ్చించే డబ్బుతో ఇంటిల్లిపాదీ ఈ చిరు హోటళ్ళ ద్వారా కడుపు నింపుకోవచ్చని ఉదహరిస్తున్నారు. చిరు హోటళ్ళలో ఎక్కువగా 'యూజ్ అండ్ త్రో' తరహా ప్లేట్లు, గ్లాసులు వినియోగిస్తుండడం ద్వారా పరిశుభ్రతపై కూడా సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. శాకాహార భోజనం రూ. 30 వరకు లభిస్తుండగా మాంసాహార భోజనం ఆ వెరైటీని బట్టి రూ. 50 వరకూ ఉన్నాయి. హోటల్‌కు వెళ్తే రూ. 150 అయ్యే ఖర్చును ఇక్కడ మూడవ వంతు ధరలోనే ముగించుకునే వెసులుబాటు ఉంది.

రుచికి, వెరైటీకి ప్రాధాన్యత...

రోడ్డుసైడ్ హోటళ్ళలో కొన్నింటికి విభిన్న ప్రత్యేకతలు ఉన్నాయి. నగరంలోని కృష్ణా నగర్ (శ్రీనగర్ కాలనీ) దగ్గర పూర్ణ టిఫిన్ సెంటర్ అంటే తెలియని వారు లేనంతగా ప్రజాదరణ పొందింది. ఇక్కడ ఇడ్లీలకు వెన్నపూస ఇడ్లీ అనే పేరు ఉంది. ఏ టిఫిన్ తిన్నా దానికి 'ఎర్ర చట్నీ' పేరుతో వడ్డించే ఈ చట్నీని తినడానికే తాము రెగ్యులర్‌గా ఇక్కడకు వస్తుంటామని పలువురు ఉదహరించారు.

> ఫుట్‌పాత్ హోటళ్ళకు ఉన్న ఆకర్షణ కారణంగా 'ఫుడ్ ఆన్ వీల్స్', 'ఫుడ్ ట్రక్' లాంటివి కూడా వచ్చేశాయి. వంట మొదలు వడ్డింపు వరకు అన్నీ ఒక వ్యాన్‌లోనే జరిగిపోతాయి. టిఫిన్, లంచ్, డిన్నర్ లాంటి సమయాలకు అనుకూలంగా ఆహార పదార్థాల మెనూ ఉంటుంది. ఆ సమయం అయిపోగానే వ్యాన్ అక్కడి నుంచి వెళ్ళిపోతుంది. మొత్తం కిచెన్ వ్యాన్‌లోనే సమకూరే విధంగా ప్రత్యేకంగా డిజైన్ చేసిన ఇలాంటి వాహనాలను అద్దెకు ఇచ్చే సంస్థలు కూడా పుట్టుకొచ్చాయి. సంప్రదాయ టిఫిన్ మొదలు నార్త్ ఇండియన్, చైనీస్, తండూరి, కాంటినెంటల్ రుచుల్లో రకరకాల వెరైటీ వంటలు వీటి ప్రత్యేకత. సాఫ్ట్‌వేర్ సంస్థలు ఎక్కువగా ఉండే మాదాపూర్, కొండాపూర్ లాంటి ప్రాంతాల్లో ప్రతీ ఇరవై మీటర్లకు ఒకటి చొప్పున కనిపించే ఈ ఫుడ్ ట్రక్‌లలో ఒక్కో చోట ఒక్కో రకమైన ఫుడ్ కనిపిస్తుంది. కొన్ని కేవలం ఫాస్ట్‌ఫుడ్‌లను అందిస్తుంటే కొన్ని భోజనాన్ని మాత్రమే వడ్డిస్తుంటాయి. మరికొన్ని కేవలం ఇడ్లీ దోశె లాంటి టిఫిన్‌లను మాత్రమే ఇస్తుంటాయి. ఒక ఫుడ్ ట్రక్ పన్నీర్, బటర్, పేపర్ లాంటి పేర్లతో 77 రకాల దోశెలను అందిస్తోంది. వెరైటీని కోరుకునేవారు వారి అభిరుచికి అనుగుణంగా కొత్త రుచుల్ని ఇచ్చే ఫుడ్ ట్రక్‌లను ఆశ్రయిస్తుంటారు.

ఇక పాతబస్తీలోని చార్మినార్ దగ్గర 'గోవింద బండి హోటల్' పేరుతో ఉండే చిరు హోటల్ 'వెన్న దోశె'కు గుర్తింపు పొందింది. నూనెకు బదులు వెన్నతో దోశెను కాల్చడం వినియోగదారులను ఆకర్షిస్తోంది. దాదాపు ఇరవై రకాల దోశెలు ఇక్కడ కనిపిస్తాయి. అమీర్‌పేటలోని డి.కె. రోడ్డు దగ్గర అయ్యర్ టిఫిన్ సెంటర్ తమిళనాడు వంటకాలతో ప్రసిద్ధి చెందింది. తమిళ రుచి కలిగిన కొబ్బరి చట్నీ, సాంబార్ ఇడ్లీలతో పాటు అరటి ఆకుల్లో పెట్టి వడ్డించడం ప్రత్యేక ఆకర్షణ. ఇక తమిళ పొంగల్ కోసమే ఇక్కడికి వచ్చేవారు చాలా మందే ఉన్నారు. నాంపల్లి సమీపంలోని గోషామహల్ దగ్గర లక్ష్మణ్ బండి హోటల్‌కు కొన్ని ప్రత్యేకతలు ఉన్నాయి. ఆకుపచ్చ చట్నీ, చటపట్ దోశె ఇక్కడి స్పెషల్. ఇలా ఒక్కో ప్రాంతంలో ఒక్కో రకమైన ప్రత్యేకత కారణం రీత్యాగా వినియోగదారులు క్రమం తప్పకుండా అక్కడికే వచ్చి తింటుంటారు.

ఫుడ్ ఆన్ వీల్స్...

ఫుట్‌పాత్ హోటళ్ళకు ఉన్న ఆకర్షణ కారణంగా 'ఫుడ్ ఆన్ వీల్స్', 'ఫుడ్ ట్రక్' లాంటివి కూడా వచ్చేశాయి. వంట మొదలు వడ్డింపు వరకు అన్నీ ఒక వ్యాన్‌లోనే జరిగిపోతాయి. టిఫిన్, లంచ్, డిన్నర్ లాంటి సమయాలకు అనుకూలంగా ఆహార పదార్థాల మెనూ ఉంటుంది. ఆ సమయం అయిపోగానే వ్యాన్ అక్కడి నుంచి వెళ్ళిపోతుంది. మొత్తం కిచెన్ వ్యాన్‌లోనే సమకూరే విధంగా ప్రత్యేకంగా డిజైన్ చేసిన ఇలాంటి వాహనాలను అద్దెకు ఇచ్చే సంస్థలు కూడా పుట్టుకొచ్చాయి. సంప్రదాయ టిఫిన్ మొదలు నార్త్ ఇండియన్, చైనీస్, తండూరి, కాంటినెంటల్ రుచుల్లో రకరకాల వెరైటీ వంటలు వీటి ప్రత్యేకత. సాఫ్ట్‌వేర్ సంస్థలు ఎక్కువగా ఉండే మాదాపూర్, కొండాపూర్ లాంటి ప్రాంతాల్లో ప్రతీ ఇరవై మీటర్లకు ఒకటి చొప్పున కనిపించే ఈ ఫుడ్ ట్రక్‌లలో ఒక్కో చోట ఒక్కో రకమైన ఫుడ్ కనిపిస్తుంది. కొన్ని కేవలం ఫాస్ట్‌ఫుడ్‌లను అందిస్తుంటే కొన్ని భోజనాన్ని మాత్రమే వడ్డిస్తుంటాయి. మరికొన్ని కేవలం ఇడ్లీ దోశె లాంటి టిఫిన్‌లను మాత్రమే ఇస్తుంటాయి. ఒక ఫుడ్ ట్రక్ పన్నీర్, బటర్, పేపర్ లాంటి పేర్లతో 77 రకాల దోశెలను అందిస్తోంది. వెరైటీని కోరుకునేవారు వారి అభిరుచికి అనుగుణంగా కొత్త రుచుల్ని ఇచ్చే ఫుడ్ ట్రక్‌లను ఆశ్రయిస్తుంటారు.

చైనీస్, ఫాస్ట్‌ఫుడ్‌లకు మరింత ఆదరణ

సాయంత్రం వేళల్లో ఈ ఫుడ్ స్టాళ్ళు ప్రజల అభిరుచికి అనుగుణమైన మెనూలతో భిన్నమైన వంటకాలను అందిస్తుంటాయి. సాయంత్రం మొదలు రాత్రి వరకు ఎక్కువగా వెజ్, నాన్‌వెజ్ ఫాస్ట్‌ఫుడ్, చైనీస్ వంటకాలకే గిరాకీ ఉంటుంది. నైట్ లైఫ్ ఎక్కువగా ఉండే మాదాపూర్, హైటెక్‌సిటీ, కొండాపూర్, మియాపూర్, గచ్చిబౌలి లాంటి ప్రాంతాల్లో చైనీస్, ఫాస్ట్‌ఫుడ్‌లతో పాటు చికెన్ కబాబ్, టిక్కా, ఫ్రై, ఫిష్ ఫ్రై, చికెన్ పకోడా లాంటివి లభ్యమవుతుంటాయి. ఇలాంటి హోటళ్ళన్నీ ఎక్కువగా వ్యాన్‌లలో ఉంటాయి. సాయంత్రం ఆరు గంటలకు మొదలయ్యే వీటి వ్యాపారం అర్ధరాత్రి ఒంటి గంట వరకూ కొనసాగుతుంది. డ్యూటీ ముగించుకుని ఇంటికి వెళ్ళేటప్పుడు వీటిని తినడం మాత్రమే కాక ఇండ్లకు కూడా ప్యాక్ చేసుకుని తీసుకెళ్తుంటారు. ఎక్కువగా ఈ హోటళ్ళను నిర్వహిస్తోంది చదువుకున్న యువతే. పేదలు నడిపే టిఫిన్, భోజన హోటళ్ళు తోపుడు బళ్ళ మీద ఉంటే చదువుకున్న యువకులు మాత్రం ఫుడ్ కోర్ట్, ఫుడ్ ట్రక్ లాంటి వ్యాన్‌లను సమకూర్చుకుని హోటళ్ళను నిర్వహిస్తున్నారు. లైటింగ్ కోసం జనరేటర్లను వాడుతుంటారు. రోజుకు కనీసంగా పది లీటర్ల కిరోసిన్ ఖర్చవుతుందని, కమర్షియల్ గ్యాస్ సిలిండర్లను వాడుతున్నామని రవికుమార్ అనే యజమాని పేర్కొన్నారు. ఎక్కువగా ఇళ్ళకు తిరిగివెళ్ళే సమయంలో లేదా కుటుంబంతో సహా వచ్చి తినేవారు ఉంటారు కాబట్టి బైక్‌లు, కార్ల పార్కింగ్‌తో సమస్య లేకుండా, ట్రాఫిక్ పోలీసులతో ఇబ్బంది లేని ప్రాంతాలను ఎంపిక చేసుకుంటామని, రెగ్యులర్‌గా వచ్చే కస్టమర్లు పదుల సంఖ్యలోనే ఉన్నారని తెలిపారు. ఇంజనీరింగ్ లాంటి చదువులు చదివినా స్వంత కాళ్ళ మీద నిలబడుతున్నామన్న తృప్తి ఉందని, ఈ పని చేయడానికి తమకు ఎలాంటి నామోషీ లేదని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

నెలకు రూ. 40 వేల ఆదాయం...

ఫుట్‌పాత్ హోటళ్ళను నిర్వహించడంలో ఎన్నో సమస్యలు ఉన్నాయని, ఇంటిల్లిపాదీ కష్టపడితేనే సాధ్యమవుతుందని నిర్వాహకులు వాపోతున్నారు. టిఫిన్‌లకు పెద్దగా ఇబ్బంది లేకున్నా భోజనం మాత్రమే వడ్డించే హోటళ్ళకు ఎక్కువ పని ఉంటుందని ఉదహరించారు. మధ్యాహ్న భోజనం కోసం పొద్దున్నే కూరగాయలను తెచ్చుకుని ఇంట్లోనే కూరల్ని, అన్నాన్ని, సాంబార్‌ను వండి



వాటిని పెద్దపెద్ద గిన్నెల్లో పెట్టుకుని బండిమీద తెచ్చి ఇక్కడ రెండు మూడు గంటల్లోనే ముగించేస్తున్నారు. ప్రతీరోజూ 120 నుంచి 150 మందికి సరిపోయేలా వండుకుని తెస్తున్నారు. సాధారణ భోజనానికి నాలుగైదు రకాల కూరలు, సాంబార్/రసం, అప్పడం లాంటిది కలిపి రూ. 35కే అందజేస్తున్నారు. నెలకు సగటున రూ. 40 వేల వరకు ఆర్జిస్తున్నామని, దాంతోనే పిల్లల చదువులు, కుటుంబాన్ని పోషించుకుంటున్నామని నాగమణి అనే మహిళ వివరించారు. రుచికరంగా ఉంటేనే ఎవరైనా వస్తారని లేదంటే వ్యాపారం సాగదని పేర్కొన్నారు. దాదాపు పదేళ్ళుగా హోటల్‌ను నడపించగలుగుతున్నానంటే రుచిగా, శుభ్రంగా ఉండడమే కారణమని పేర్కొన్నారు.

అన్నపూర్ణ ఉన్నా తగ్గని వ్యాపారం...

పేదల కోసం ఐదు రూపాయలకే భోజనం సమకూర్చే సుమారు 150 'అన్నపూర్ణ' క్యాంటీన్లను జిహెచ్‌ఎంసి నిర్వహిస్తున్నా ఫుట్‌పాత్ హోటళ్ళ గిరాకీలో మాత్రం పెద్దగా తేడా లేదు. ఎక్కువగా మార్కెటింగ్ ఉద్యోగులు, క్యాబ్ డ్రైవర్లు, వివిధ ప్రాంతాల నుంచి పనుల మీద వస్తున్నవారు ఈ హోటళ్ళను ఆశ్రయిస్తున్నారు. కార్లల్లో తిరిగే వారూ వీటి దగ్గరే ఆకలి తీర్చుకుంటున్నారు. కొన్ని చోట్ల ఉదయం పూట సైకిళ్ళమీద ఇడ్లీ, ఉప్మా లాంటివాటిని క్యాన్లలో తగిలించుకుని తిరుగుతూ అమ్ముకుంటున్నారు. మరికొద్దిమంది చిన్న మోపెడ్‌లమీద ఈ వ్యాపారం చేస్తున్నారు. ఇక ఎంపిక చేసిన ప్రాంతాల్లో మారుతీ వ్యాన్‌లలో మధ్యాహ్నం సమయంలో కేవలం బిర్యానీ మాత్రమే అమ్మే దృశ్యాలూ కనిపిస్తుంటాయి. నిమిషాల వ్యవధిలోనే హాట్‌కేకుల్లా బిర్యానీ పొట్లాలు అమ్ముడుపోతుంటాయి. ఈ చిరుహోటళ్ళలో తిన్న ఆహార పదార్థాలు ఎలాంటి అనారోగ్యానికి కారణం కాకపోవడంతో ప్రజలు మక్కువ చూపుతున్నారు.

ఫుడ్ పరిశ్రమలో 70% చిరు హోటళ్ళదే

దేశం మొత్తం మీద ఫుడ్ పరిశ్రమలో సుమారు 70% ఆదాయం చిరు హోటళ్ళ (అసంఘటిత రంగం) నుంచే వస్తోందని ఇండియన్ ఫుడ్ సర్వీస్ ఇండస్ట్రీ నివేదిక (2017) వెల్లడించింది. 2013లో 46 లక్షల మందికి ప్రత్యక్షంగా ఉపాధి కల్పించిన చిరు హోటళ్ళ రంగం 2017 నాటికి 62 లక్షల మందికి ఉపాధి కల్పించిందని, సుమారు రూ. 3.37 లక్షల కోట్ల మేర వ్యాపారాన్ని నిర్వహించిందని ఆ నివేదిక వెల్లడించింది. 2013–2017 మధ్యకాలంలో పది శాతం వృద్ధి నమోదుచేసిందని, 2022 నాటికి ఇది రూ. 5.52 లక్షల కోట్లకు చేరుకుంటుందని, సుమారు 90 లక్షల మంది ప్రత్యక్షంగా ఉపాధి పొందుతారని, పరోక్షంగా మరింత మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని అంచనా వేసింది. ముంబాయి, ఢిల్లీ నగరాల్లో ఇది 22%గా ఉందని, హైదరాబాద్, బెంగుళూరు, కోల్‌కతా లాంటి నగరాల్లో 20% మేర ఉందని పేర్కొంది. 2017లో ఫుడ్ పరిశ్రమ ద్వారా వచ్చిన రూ. 3.37 లక్షల కోట్ల వ్యాపారంలో చిరు హోటళ్ళ వాటా సుమారు రూ. 2.39 లక్షల కోట్లు అని పేర్కొంది. స్థిరమైన (ఆర్గనైజ్డ్) హోటళ్ళ వ్యాపారం కేవలం రూ. 1.15 లక్షల కోట్లుగా అంచనా వేసింది. ఎక్కువగా ఈ చిరు హోటళ్ళను ఆశ్రయిస్తున్నవారిలో 33% మంది 24 ఏళ్ళ లోపు వయసువారుకాగా, 50% మంది 34 ఏళ్ళ వయసులోపు వారేనని నివేదించింది. పట్టణ ప్రాంతాల్లో నివసించే జనాభా 33% ఉంటున్నందున రానున్న కాలంలో ఇది మరింత పెరిగే అవకాశం ఉందని, దానికి అనుగుణంగా ఫుడ్ పరిశ్రమలో కూడా వ్యాపారం గణనీయంగా పెరుగుతుందని అంచనా వేసింది. ఏడాదికి సగటున తొమ్మిది రోజులు బైట తింటున్నారని, 14 రోజుల పాటు గెట్ టుగెదర్ పేరుతో, తొమ్మిది రోజులు బర్త్‌డే పార్టీల పేరుతో.. ఇలా ఒక్కో సందర్భానికి అనుగుణంగా దాదాపు పన్నెండు వారాలు హోటళ్ళలోనే తింటున్నట్లు మెట్రో, మిని మెట్రో, 21 నగరాలు/పట్టణాల్లోని గణాంకాల ద్వారా స్పష్టమైందని పేర్కొంది. మెట్రో నగరాల్లో నెలకు వారం రోజుల పాటు ఆర్గనైజ్డ్ హోటళ్ళలో సగటున ఆరున్నర వేల రూపాయలను ఖర్చు చేస్తున్నారని, హైదరాబాద్‌లో ఇది రూ. 4500గా ఉందని పేర్కొంది. మరే రంగం కంటే హోటల్ రంగం ఎక్కువ వేగంతో వృద్ధి చెందుతూ ఉందని, ఎక్కువ లాభాలను ఆర్జించే పరిశ్రమగా ఉందని, మొత్తం దేశ జిడిపిలో హోటల్ పరిశ్రమ వాటా దాదాపు 2.3%గా ఉందని ఆ నివేదిక వివరించింది.

\- కె. వాసు



రోజూ క్యాంటీన్ ఫుడ్‌తో విసుగొచ్చింది



''నేను సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా హైటెక్ సిటీలో పనిచేస్తున్నాను. మా ఆఫీసులో క్యాంటీన్ ఉంది. కానీ రోజూ ఒకే రకమైన ఫుడ్ తిని విసుగొచ్చింది. బ్యాచిలర్‌గా ఉన్నాను. ఇంట్లో వండుకునే సౌకర్యం లేదు. అందుకే మధ్యాహ్నం బైటకు వచ్చి ఫుట్‌పాత్ హోటళ్ళలో రోజుకో రకమైన రుచితో తింటున్నాను. అనారోగ్యం సమస్యలు లేవు. దాదాపు ఏడాదిన్నరగా తింటున్నాను. తక్కువ ధరకు నాణ్యమైన ఆహారం దొరుకుతోంది. ఈ ఫుడ్ తృప్తిగా ఉంది''.

–అరవింద్, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్

ఇంటి భోజనం రుచి కలుగుతోంది



''ఇంటికి దూరంగా ఇక్కడ ఉంటున్నాను. సివిల్ ఇంజనీర్‌గా ఒక ప్రైవేటు సంస్థలో పనిచేస్తున్నాను. బంధువులెవరూ హైదరాబాద్‌లో లేనందున రూమ్ తీసుకుని ఉంటున్నాను. ఉత్తరాది రాష్ట్రాల్లో పనిచేసేటప్పుడు అక్కడి వంట తినడానికి చాలా ఇబ్బంది పడ్డాను. కానీ ఇప్పుడు హైదరాబాద్‌లో ఇంటి భోజనాన్ని మరిపించే తీరులో మహిళలు ఫుట్‌పాత్ హోటల్‌లో వండి వడ్డిస్తున్నారు. మధ్యాహ్న భోజనం ఇక్కడే సరిపెట్టుకుంటున్నాను. దీనిలాగానే బండిమీద ఉంటుంది. కడుపు నిండా తృప్తిగా తినగలుగుతున్నాను''

– ప్రశాంత్, సివిల్ ఇంజనీర్

రొటీన్ ఫుడ్‌కు భిన్నంగా ఉంటుంది



''నేను పక్క రాష్ట్రం నుంచి వచ్చాను. ఇక్కడే రూమ్ తీసుకుని సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నాను. ఇంటి భోజనం తినే అవకాశం లేదు. అందుకే మూడు పూటలా ఫుట్‌పాత్ హోటళ్ళలోనే తింటున్నాను. రెండేళ్ళుగా ఇలాగే కొనసాగుతోంది. మా ఆఫీసు చుట్టూ పదుల సంఖ్యలో ఫుడ్ స్టాల్స్ ఉన్నాయి. రోజుకో టేజుకో తినే వెసులుబాటు ఉంది. తక్కువ ధరకే వస్తుంది. తొందరగా తినేయొచ్చు. ఇక్కడ ఇంటి భోజనం తిన్నంత తృప్తి ఉంటోంది. రుచి, శుభ్రత బాగుంది''.

– శ్రావణ్, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్

అంబేద్కర్ విద్యానిధికి దరఖాస్తులు

మన తెలంగాణ/హైదరాబాద్ : విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే పేద ఎస్‌టి విద్యార్థులు రాష్ట్ర ప్రభుత్వం అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకం కింద అందించే రూ. 20 లక్షల ఆర్థిక సహాయం కోసం దరఖాస్తు చేసుకోవాలని గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ డాక్టర్ క్రిస్టినా చొంగ్తు తెలిపారు. అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, కెనడా, సింగపూర్, జర్మనీ, న్యూజిలాండ్, జపాన్, ఫ్రాన్స్, సౌత్ కొరియా దేశాలలోని విశ్వవిద్యాలయాలలో చదువుకోవాలనుకునే వారికి ఈ పథకం కింద రూ. 20 లక్షలు లేదా 1–20 ప్రకారం ఆర్థిక సహాయం మంజూరు చేయడంతో పాటు వీసా ఛార్జీలు, ఒకవైపు విమాన ప్రయాణ ఛార్జీలు ఇవ్వబడతాయని పేర్కొన్నారు. వార్షిక కుటుంబ ఆదాయం రూ. 5 లక్షల లోపు కలిగి ఉండి, జూలై 1,2019 నాటికి 35 సంవత్సరాలలోపు వయసు ఉన్న విద్యార్థులు ఈ పథకానికి అర్హులని తెలిపారు. అర్హత గల విద్యార్థులు www. telanganaepass.cgg.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

సరుకు రవాణాలో సరికొత్త రికార్డు



మన తెలంగాణ / హైదరాబాద్ : దక్షిణ మధ్య రైల్వే మరో సరికొత్త రికార్డును సృష్టించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (జనవరి 31 2019 వరకు)లో వంద మిలియన్ టన్నుల సరుకును రవాణా చేసి రూ.8,655 కోట్ల ఆదాయాన్ని అర్జించింది. గత ఆర్థిక సంవత్సరం 82.619 మిలియన్ టన్నుల సరుకు రవాణా చేయగా ఈ ఏడాది అది 100.052 మిలియన్ టన్నులకు చేరింది. దీంతో గత ఏడాది కంటే 17.433 మిలియన్ టన్నుల అధికంగా రవాణా చేసింది. రికార్డు స్థాయిలో జరిగిన సరుకు రవాణా ఎగుమతి వల్ల గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 26 శాతం అధికంగా నమోదైందని రైల్వే అధికారులు తెలిపారు. దీనివల్ల రూ. 1,764 కోట్లు అధికంగా ఆదాయం సమకూరిందని తెలిపారు. సరుకు రవాణాలో అత్యధిక రికార్డు సాధించిన దక్షిణ మధ్య రైల్వే ఇదే పనితీరును కొనసాగించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవడంతో ఆ దిశగా కృషి చేయాలని అధికార యంత్రాంగం భావిస్తోంది. ఈ నేపథ్యంలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగింపు నాటికి 120 మిలియన్ టన్నులను సరుకును రవాణా చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు అధికారులు తెలిపారు. సరుకు రవాణాలో వంద మిలియన్ టన్నులకు చేరుకున్నందుకు అధికారులు, సిబ్బందిని జనరల్ మేనేజర్ ఆర్‌కె. కులశ్రేష్ట అభినంధించారు

గిరిజనుల కల సాకారమైంది : ధరావత్

మన తెలంగాణ/హైదరాబాద్: 'మా తండాలో మా రాజ్యం' కల నెరవేరిందని టిఆర్‌ఎస్ గిరిజన విభాగం అధ్యక్షుడు ధరావత్ మోహన్ గాంధీ ఆనందం వ్యక్తంచేశారు. గిరిజన తండాలను గ్రామ పంచాయితీలుగా గుర్తించాలని దశాబ్దాల తరబడి ఉద్యమాలు చేసినా ఆనాటి పాలకులు స్పందించలేదని, తెలంగాణ ఆవిర్భవించగానే ముఖ్యమంత్రిగిరిజనుల కలను సాకారం చేశారని చెప్పారు. టిఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ధరావత్ మోహన్ గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ తీసుకున్న నిర్ణయంతో రాష్టంలో 3121 గిరిజన తండాలు పంచాయితీలుగా కొలువుతీరాయన్నారు. ఇక గిరిజన గ్రామాల అభివృద్ధిపై సర్పంచులు దృష్టి సారించి ముఖ్యమంత్రి అకాంక్షలను నెరవేర్చాలని విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి పాలనలో గిరిజనులను ఓట్ల బ్యాంకులుగానే గుర్తించారే కానీ వారి అభివృద్ధికి ఎలాంటి ప్రయత్నం జరగలేదని గిరిజన విభాగం ప్రధాన కార్యదర్శి వాల్మ నాయక్ దుయ్యబట్టారు. రాష్ట్రంలో గిరిజనుల కల నెరవేరిందనే ఆనందం వ్యక్తం చేశారు.

సికింద్రాబాద్ టు కాకినాడ ప్రత్యేక రైళ్లు

మన తెలంగాణ / హైదరాబాద్ : ప్రయాణీకుల రద్దీని దృష్టిలో ఉంచుకొని దక్షిణ మధ్య రైల్వే అధికారులు పలు ప్రత్యేక రైళ్లను నడుపుతున్నారు. సికింద్రాబాద్ నుంచి కాకినాడకు రెండు వైపుల నుంచి సర్వీసులను నడుపుతున్నారు. ఈ ప్రత్యేక రైలు (నెం.7436) ఈ నెల 7, 9, 15, 21 తేదీల్లో సికింద్రాబాద్‌లో రాత్రి ఎనిమిది గంటలకు బయలుదేరి తర్వాత రోజు ఉదయం 6:25 గంటలకు కాకినాడ టౌన్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో (నెం. 7435) ఈ నెల 8, 10, 17, 24 తేదీల్లో రాత్రి 8:20 గంటలకు కాకినాడలో బయలుదేరి తర్వాత రోజు ఉదయం 8:50కి సికింద్రాబాద్ చేరుకుంటుంది. ఎసి టు, త్రి, ఎసి చైర్ కార్‌తో పాటు స్లీపర్ క్లాస్ బోగీలతో కాజీపేట, ఖమ్మం, రాయనపాడు, ఏలూరు, తాడేపల్లిగూడెం, నిడదవోలు, రాజమండ్రి, ద్వారాకపూడి, సామర్లకోట మీదుగా రాకపోకలు సాగిస్తుంది.


హైదరాబాద్ టు కాకినాడ టౌన్ టు హైదరాబాద్ (07001) : ప్రత్యేక రైలు ఈనెల ఐదవ తేదీన హైదరాబాద్‌లో సా. 6:50 గంటలకు బయలుదేరి తర్వాత రోజు ఉదయం ఆరు గంటలకు కాకినాడ టౌన్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో 07002 నెంబర్ గల రైలు ఈ నెల ఆరవ తేదీన రాత్రి తొమ్మిది గంటలకు కాకినాడ టౌన్‌లో బయలుదేరి తర్వాత రోజు ఉదయం 8:15 గంటలకు హైదరాబాద్ చేరుకుంటుంది.

ఉన్నత విద్యలో సంస్కరణలపై సదస్సు

మనతెలంగాణ/హైదరాబాద్ : ఉన్నత విద్యలో సంస్కరణలపై కళాశాల విద్యా శాఖ, సాంకేతిక విద్యాశాఖ, ఉన్నత విద్యామండలి సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 4,5 తేదీలలో మారియట్ హోటల్‌లో సదస్సు నిర్వహించనున్నట్లు కళాశాల విద్యాశాఖ కమిషనర్ నవీన్ మిట్టల్ తెలిపారు. శనివారం కళాశాల విద్యాశాఖ కార్యాలయంలో ఉన్నత విద్యామండలి వైస్ ఛైర్మన్, 'దోస్త్' కన్వీనర్ ఆర్.లింబాద్రితో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సదస్సులో విద్యావిధానంతో పరిశ్రమలను అనుసంధానం చేసే అంశాలను చర్చించనున్నట్లు తెలిపారు. పరిశ్రమల అవసరాలను గుర్తించి వాటికి అనుగుణంగా ఉన్నత విద్యలో తీసుకురావాల్సిన సంస్కరణలపై చర్చించనున్నట్లు పేర్కొన్నారు. అలాగే ఉన్నత విద్యలో మన రాష్ట్రంతో పాటు వివిధ రాష్ట్రాలు అనుసరిస్తున్న విధానాలను పరిశీలించి వాటిపై చర్చలు జరుపనున్నట్లు తెలిపారు.

పిఎం కిసాన్‌కు లబ్ధిదారుల వివరాలివ్వండి

అన్ని రాష్ట్రాల సిఎస్‌లకు కేంద్రం లేఖ



మన తెలంగాణ/హైదరాబాద్ : కేంద్ర బడ్జెట్‌లో కొత్తగా ప్రవేశపెట్టిన ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధికి సంబంధించిన వివరాలను ఇవ్వాలని కేంద్ర వ్యవసాయ శాఖ అన్ని రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులను కోరింది. ఈ మేరకు శనివారం లేఖ ద్వారా తెలిపింది. దీని ప్రకారం ప్రతి రాష్ట్రంలో ఐదెకరాలలోపు ఉన్న రైతుల పేర్లు, సామాజిక వర్గం, ఆధార్ నెంబర్, బ్యాంకు ఖాతా నెంబర్ సేకరించి పంపాలన్నారు. ఆధార్ లేనట్లయితే ఓటరు ఐడి కార్డు, ఉపాధి హామీ పథకం కార్డు, డ్రైవింగ్ లైసెన్స్‌ను పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. ఈ ఏడాది ఫిబ్రవరి 1వ తేదీ వరకు ఉన్న భూ యాజమానుల వివరాలనే ఇవ్వాలని అందులో స్పష్టం చేసింది. ఇందుకోసం రాష్ట్రంలో ఒక నోడల్ శాఖను ఏర్పాటు చేయాలని సూచింAచింది. పూర్తి మార్గదర్శకాలు త్వరలోనే విడుదల చేస్తామన్నారు. మార్చి చివరికల్లా మొదటి కిస్తీ రూ. 2 వేలు చెల్లించేందుకు కేంద్రం కసరత్తు చేస్తోంది.

కొలువుదీరిన పంచాయతీలు

- ప్రమాణ స్వీకారం చేసిన పంచాయతీల పాలకవర్గాలు
- గ్రామాల్లో పండుగ వాతావరణం
- 4,5 తేదీలల్లో సర్పంచ్‌లకు సిఎం కెసిఆర్ దిశా నిర్దేశం?





మన తెలంగాణ/హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, ఎన్నికైన ఉపసర్పంచ్‌లు శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. అన్ని గ్రామాల్లో జరిగిన పంచాయతీల పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమాలకు అందుబాటులో ఉన్న ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు హాజరయ్యారు. తొలుత జాతీయగీతం ఆలపించిన తరువాత స్థానిక ప్రజాప్రతినిధుల ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని పంచాయతీ అధికారులు చేపట్టారు. తెలుగు భాషలోనే ఈ ప్రక్రియ పూర్తయింది. ముందుగా సర్పంచ్‌లు, అనంతరం ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులు ఒక్కరొక్కరుగా రాష్ట్ర ప్రభుత్వం పంపించిన ఫార్మాట్ ప్రకారం ప్రమాణ స్వీకారం చేశారు. సర్పంచ్‌లను ఉద్దేశించి ఈ నెల 4,5 తేదీలలో రెండు రోజుల పాటు ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రసంగించనున్నారు. ఈ మేరకు రాజేంద్రనగర్‌లోని తెలంగాణ రాష్ట్ర గ్రామీణాభివృద్ధి సంస్థ కార్యాలయంలో ప్రత్యేక ఏర్పాట్లు జరుగుతున్నాయి.

స్థానిక పాలనపై సర్పంచ్‌లు అవగాహన పెంచుకునేందుకుగాను ఈ శిక్షణా కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, వాటి ఉద్దేశ్యాలు, సాధించాల్సిన లక్ష్యాలను కెసిఆర్ ఈ సందర్భంగా కొత్తగా బాధ్యతలు తీసుకున్న సర్పంచ్‌లకు వివరించనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి వెలువడే ఆదేశాలను విధిగా పాటించడంతో పాటుగా గ్రామాల్లో పాలన సంతృప్తికరంగా సాగే విధంగా రూపొందించాల్సిన కసరత్తులపై మార్గంనిర్దేశం చేస్తారు.

పంచాయతీల పాలనలో విధి, విధానాలు, గ్రామసభల నిర్వహణ, ఆదాయ, వ్యయాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వివిధ పథకాల కింద వచ్చే నిధులు, ప్రజలకు కల్పించాల్సిన కనీస సౌకర్యాలు, చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రధానంగా వ్యవసాయం రంగం అభివృద్ధి కోసం యుద్ధప్రాతిపదికన తీసుకోవాల్సిన నిర్ణయాలు, రైతులను ఆదుకునేందుకు చేపట్టాల్సిన కార్యక్రమాలు, పంచాయతీల పరిధిలోని ఏర్పాటు చేయాల్సిన వివిధ కమిటీల నియామకాల్లో ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలి? తదితర అంశాలపై కూడా వివరిస్తారు. సిఎం ప్రసంగం అనంతరం రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తీసుకవచ్చిన పంచాయతీరాజ్ చట్టంపై సర్పంచ్‌లకు సంబంధిత అధికారులు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించనున్నారు.

నూతన పాలకవర్గాలకు శుభాకాంక్షలు : ఎంపి కవిత



మన తెలంగాణ/హైదరాబాద్ : నూతనంగా బాధ్యతలు స్వీకరించిన గ్రామ పంచాయితీల పాలకవర్గాలు పల్లె సీమలను ప్రగతిపథంలో నడిపించేందుకు నిరంతరం కృషిచేయాలని ఎంపి కల్వకుంట్ల కవిత పిలుపునిచ్చారు. రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి సాధించాలని ముఖ్యమంత్రి కెసిఆర్ అకాంక్షిస్తున్నారనే విషయాన్ని గ్రామపంచాయితీల పాలకవర్గాలు ఎప్పుడూ గుర్తుంచుకోవాలని ప్రకటనలో కోరారు. సిఎం కెసిఆర్ ఆలోచనలకు, ఆశలకు, ఆకాంక్షలకు అనుగుణంగా పాలకవర్గాలు ముందుకు సాగాలని పేర్కొన్నారు. గతపాలకులు గ్రామాల అభివృద్ధి, సంక్షేమాన్ని విస్మరించడంతో గ్రామాలు అనుకున్నంత స్థాయిలో అభివృద్ధి సాధించలేకపోయాయని విచారం వ్యక్తం చేశారు. అయితే తెలంగాణ రాష్ట్రంలో గ్రామాలను సమగ్రంగా అభివృద్ధి చేయడంతోపాటు స్వయం పోషకాలుగా మార్చాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి కెసిఆర్ 2018 కొత్త పంచాయితీ రాజ్ చట్టాన్ని అమల్లోకి తెచ్చారని తెలిపారు.గ్రామసర్పంచ్‌లతో పాటు పాలకవర్గ సభ్యులు అందరికీ ఈ చట్టంలో కీలక బాధ్యతలు అప్పగించారని తెలిపారు.ఈ చట్టం అమలుతో గ్రామంలోని సమస్యల పరిష్కారంకోసం జరినామాలువేసే అధికారం పాలకవర్గాలకు సంక్రమించిందని పేర్కొన్నారు. సిఎం. కెసిఆర్ రూపొందించిన నూతన పంచాయితీరాజ్ చట్టం అధ్యయనం చేసి పాలనలో నూతన ఒరవడిని సృష్టించాలని, పాలనాకాలంలో ఆదర్శవంతంగా నిలవాలని, ఎంతో నమ్మకంతో ప్రజల ఆశలు, ఆశయాలను నెరవేర్చాలని నూతన పాలకవర్గాలను ఎంపి. కవిత కోరుతూ శుభాకాంక్షలు తెలిపారు.

జన్మదిన వేడుకల్లో విషాదం

- గోదావరి నదిలో ముగ్గురు యువకుల గల్లంతు



మన తెలంగాణ/బూర్గంపాడు : తెలంగాణ,ఆంధ్ర రాష్ట్ర సరిహద్దు ప్రాంతమైన వేలేరు గ్రామ సమీపంలోని గోదావరి నది ప్రాంతంలో తెలంగాణా రాష్ట్రం, భద్రాద్రికొత్తగూడెం జిల్లా, నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామానికి చెందిన ఆరుగురు యువకులు తమ మిత్రుడి జన్మదిన వేడుకలలో భాగంగా వేలేరు గ్రామ సమీపంలోని గోదావరి నది ప్రాంతంకి వెళ్లి ముగ్గురు యువకులు గోదావరి నదిలో గల్లంతు అయిన సంఘటన శనివారం అంటూ ఆంధ్ర,తెలంగాణా రాష్ట్రంలోని ప్రజలను కలిచివేసింది. ఈ సంఘటన గురించి బూర్గంపాడు ఎస్‌ఐ టి వెంకటప్పయ్య, కుక్కునూర్ ఎస్‌ఐ పైడిబాబు తెలిపిన వివరాల ప్రకారం నాగినేనిప్రోలు గ్రామానికి చేందిన గాదె విజయ్‌కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలల్లో భాగంగా తమ మిత్రులు గాదే పృధ్వీరెడ్డి, కుందూర్ సతీష్ రెడ్డి, కుందురి శ్రీనివాసరెడ్డి, కారంపూడి దుర్గశేషు, తిరుమలరెడ్డి శివరెడ్డిలు కలిసి వేలేరు గ్రామ సమీపంలోని గోదావరి నది ప్రాంతానికి వచ్చారని, వేడులను పురష్కరించుకొన్న తరువాత వారిలో కుందురి శ్రీనివాసరెడ్డి, కారంపూడి దుర్గశేషు, తిరుమలరెడ్డి శివరెడ్డి గోదావరి నదిలో స్నానం చేయాటానికి దిగి కొంత దూరం నడిచి వెళ్లి తరువాత ఒకసారిగా గోదావరి నదిలో మునిగిపోయారని మునిగిపోయిన వారికోసం గాలిపుచర్యలు చెప్పటామని తెలిపారు. సుమారు రెండు గంటల పాటు గాలిపుచర్యలు అనంతరం కూడా తమ కుమారులు కనిపించకపోవడంతో గోదావరి తీరంలో గల్లంతు అయిన యువకుల తల్లిదండ్రులు బంధువులు కన్న మాకోసం రావా అంటూ ఎదురు చూపుల చూస్తున్న సంఘటన పలువురిని కలిచివెసింది. సంఘటన ప్రాంతంలో గోదావరి నది అధికలోతుగా ఉండటంతో ఎండిఆర్‌ఎఫ్ సిబ్బందిని రప్పించడం కోసం ఉన్నత స్థాయి అధికారులతో సంప్రదించినప్పటికి ఎండిఆర్‌ఎఫ్ సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో గాలిపుచర్యలు మరింత అలస్యం అయ్యే అవకాశం ఉందని, అయిన స్థానికంగా ఉండే మత్యకారుల సహయంతో మూడు పడవలు, గజఈత గాళ్లను రప్పించి గాలిపు చర్యలను చెప్పటామిని, కానీ అచూకి లభ్యంకాలేదని అన్నారు. యువకులు దొరికే వరకు సహయక చర్యలు చెపడుతామని పేర్కొన్నారు. ఒకే గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు గల్లంతు కావడంతో నాగినేనిప్రోలు రెడ్డి పాలెం గ్రామంలో విషాద చాయలు అలముకున్నాయి. గల్లంతు అయిన యువకులులల్లో కుందురి శ్రీనివాసరెడ్డి అనే యువకుడు గత సంవత్సరం నుండి సారపాకలోని ఐటిసి కర్మాగారంలో ట్రైనీ ఎంప్లాయిగా విధులను నిర్వహిస్తున్నాడు, మరో ఆరునెలల్లో ట్రైనీ ముగించుకుని ఉద్యోగంలో చేరతాడు అనే క్రమంలో ఈ సంఘటన చోటు చేసుకోవడంతో ఆ కుటుంబం తీవ్ర దిగ్భాంత్రికి గురి అయింది. కుందురి పెద్దిరెడ్డి,అనసూర్యలకు ఒక్కగానోక్క కూమారుడు కావడంతో గోదావరి యువకుడు గల్లంతు ప్రాంతంలో తండ్రి ఎదురు చూపులు చూస్తు నా కోడుకు వస్తాడు అని అంటున్న మటాలను విన్న ప్రతి ఒక్కరు చలించి పోయారు. మరో యువకుడు కారంపూడి దుర్గశేషు గత నాలుగు సంవత్సరాల నుంచి ఐ వోక్ ఐటిసి కెమికల్ లో క్యాజువల్ వర్కర్‌గా పని చేస్తున్నాడు. కొన్ని సంవత్సరాల క్రితం తండ్రి సుబ్బారెడ్డి మరణించడంతో తల్లి రమణమ్మ నాగినేనిప్రోలు రెడ్డి పాలెం గ్రామంలో చిన్నపాటి హెటల్ పెట్టుకుని యువకుడిని చదివించింది,కొడుకు చేతికి వచ్చాడు అన్న తరుణంలో ఈ ఘటన చోటు చేసుకొవడంతో ఆ తల్లి దుఖంలో మునిగిపోయింది కాగ ఈ యువకుడికి ఈ మధ్యనే వివాహం కుదిరింది.మరో యువకుడు తిరుమల రెడ్డి శివరెడ్డి అనే యువకుడు విజయవాడలోని ఫైనాన్స్ కంపెనీలో గత ఆరు నెల నుంచి పని చేస్తున్నాడు,ఈగత నెల జరిగిన పంచాయితీ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవాటానిక వచ్చాడు.గల్లంతు అయిన శివరెడ్డికి తండ్రి వెంకటేశ్వరెడ్డి,తల్లి లక్ష్మి లు ఉన్నారు. తమ కుమారుడు క్షేమంగా తిరిగి రావాలని వెంకటేశ్వరరెడ్డి గోదావరి నది ప్రాంతంలో కన్నిటితో ఎదురు చూపులు చూస్తు ఇదిగో నాకోడుకు వస్తాడని పలువురితో చెప్పుతుంటే ఆ మాటలు విన్న ప్రతి మనస్సు గల్లంతు అయిన ముగ్గురు యువకులు క్షేమంగా రావాలని ఎదురు చూపులు చూశారు. చికటి పడటంతో గాలింపు చర్యలకు అంతరాయం కలిగాయి. సంఘటన స్థలాన్ని పాల్వంచ డి.ఎస్.పి మధూసుధన్‌రావు,పాల్వంచ సిఐ ప్రవీణ్‌కుమార్ పరిశీలించారు.

పంట ఉత్పత్తులన్నీ ఆన్‌లైన్‌లో కొనండి

- కంది రైతులకు రూ.93 కోట్లు బాకీ !
- వెంటనే విడుదల చేయాలని పార్థసారథి ఆదేశాలు



మన తెలంగాణ/హైదరాబాద్ : కంది రైతులకు ఇంకా రూ.93 కోట్లు బాకీ ఉన్నామని, వారంలోపు పూర్తి చెల్లింపులు చేయాలని వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ ముఖ్యకార్యదర్శి సి. పార్థసారధి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పత్తి, ధాన్యం మాదిరి పారదర్శకత పెంచి, రైతులకు వెంటనే చెల్లింపులు చేసేందుకు అన్ని పంట ఉత్పత్తులను ఆన్‌లైన్ సాఫ్ట్‌వేర్ ద్వారా కొనుగోలు చేయాలన్నారు. వివిధ పంట ఉత్పత్తుల కొనుగోళ్లు, చెల్లింపులపై మార్కెటింగ్ శాఖ, మార్క్‌ఫెడ్, సిసిఐ అధికారులతో శనివారం ఆయన సమీక్ష నిర్వహించారు. ఇప్పటివరకు 123 కేంద్రాల ద్వారా 0.43 మెట్రిక్ టన్నుల కందులను కొనుగోలు చేశామన్నారు. ఇందులో ఇప్పటివరకు రైతులకు రూ. 153 కోట్లు విడుదలయ్యాయని, ఇంకా రూ.93 కోట్లు విడుదల చేయాల్సి ఉందని, వాటిని వారంరోజుల్లో చెల్లించాలన్నారు. సిసిఐ ఇప్పటివరకు రూ. 1329.00 కోట్ల విలువైన 2.45 లక్షల మెట్రిక్ టన్నుల పత్తిని 93,591 మంది రైతుల నుంచి ఎంఎస్‌పికి కొనుగోలు చేసినట్లు లక్ష్మి బాయి వివరించారు. ఇక మక్కలు విషయానికి వస్తే, ఇప్పటివరకు 296 కేంద్రాల ద్వారా 4.16 లక్షల మెట్రిక్ టన్నుల మక్కలను రూ. 708 కోట్లతో కొనుగోలు చేయగా రైతులకు చెల్లింపులు పూర్తిచేశారు. మినుములు 3 కేంద్రాలతో 578 మెట్రిక్ టన్నుల మినుములను రూ. 3.24 కోట్లతో కొనుగోలు చేసి చెల్లింపులు పూర్తి చేశారు. సోయాబీన్ ఇప్పటివరకు 46 కేంద్రాల ద్వారా 0.15 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేశారు. రబీ పంటలైన శనగ, మిముముల కొనుగోళ్ల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం కోసం ప్రతిపాదనలను వెంటనే పంపాలన్నారు. ఈ సమీక్షలో మార్క్‌ఫెడ్, గిడ్డంగుల శాఖ ఎం.డి. వి. భాస్కరాచారి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఎంసెట్ తరహాలో 'దోస్త్' కౌన్సెలింగ్

- ఆన్‌లైన్‌లోనే ఫీజు చెల్లింపు
- చివరి విడత కౌన్సెలింగ్ తర్వాత కళాశాలలకు సర్టిఫికెట్ల అందజేత

మన తెలంగాణ/హైదరాబాద్ : డిగ్రీలో ప్రవేశాలకు నిర్వహించే 'దోస్త్' (డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ ఆఫ్ తెలంగాణ) కౌన్సెలింగ్ మరింత సులభతరం కానుంది. ఎంసెట్ కౌన్సెలింగ్ తరహాలో దోస్త్ కౌన్సెలింగ్ నిర్వహించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ప్రైవేట్ యజామాన్యాల ఆగడాలను కట్టడి చేసి విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించేందుకు నూతన విధానాన్ని అందుబాటులోకి తీసుకురానున్నారు. 2019–20 ప్రవేశాలకు ఈ నూతన విధానాన్ని అమలు చేయనున్నారు. పాత విధానంలో తొలి విడతలో కౌన్సెలింగ్‌లో సీటు లభించిన విద్యార్థులు కళాశాలలో ఫీజు చెల్లించి ఒరిజినల్ సర్టిఫికెట్లు అందజేయాల్సి ఉండేది. దాంతో రెండవ దశ కౌన్సెలింగ్‌లో వేరే కళాశాలలో సీటు లభిస్తే మొదటి కళాశాల యాజమాన్యం ఫీజును తిరిగి ఇచ్చేందుకు ఇబ్బుందులు పెట్టేవి. విద్యార్థులను విసిగించి చెల్లించిన ఫీజులో కొంత మొత్తాన్ని మినహాయించుకుని ఫీజు తిరిగిచ్చేవి. దాంతో విద్యార్థులు కొంత నష్టపోవాల్సి వచ్చేది. దీంతో ఇంజనీరింగ్, ఫార్మసీ కోర్సులలో ప్రవేశాలకు నిర్వహించే ఎంసెట్ కౌన్సెలింగ్ మాదిరిగానే డిగ్రీ ప్రవేశాలలోనూ ఆన్‌లైన్ ఫీజు చెల్లింపుతోపాటు చివరి విడత కౌన్సెలింగ్ ముగిసి కళాశాల ప్రారంభం రోజున ఒరిజినల్ సర్టిఫికెట్లు అందజేసే విధానాన్ని తీసుకువచ్చేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

6న దోస్త్ సమావేశం

డిగ్రీ ప్రవేశాలకు నిర్వహించే దోస్త్ నోటిఫికేషన్, కౌన్సెలింగ్ విధానంపై చర్చించేందుకు ఈ నెల 6న దోస్త్ సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో దోస్త్ కన్వీనర్, ఉన్నత విద్యామండలి వైస్ ఛైర్మన్ ఆర్.లింబాద్రి, కళాశాల విద్యాశాఖ కమిషనర్ నవీన్ మిట్టల్, ఇతర అధికారులు పాల్గొని దోస్త్ కౌన్సెలింగ్‌లో తీసుకురావాల్సిన మార్పులపై చర్చించి తుది నిర్ణయం తీసుకోనున్నారు.



ఇంధన పొదుపులో ఆర్‌టిసికి ప్రత్యేక గుర్తింపు

వరుసగా మూడేళ్లు మెరుగైన స్థానం

మన తెలంగాణ / హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు సరికొత్త గుర్తింపు దక్కింది. ఇంధన పొదుపులో ఈ ఏడాది టిఎస్ ఆర్‌టిసికి గుర్తింపు లభించింది. 2014వ ఆర్థిక సంవత్సరం నుంచి వరుసగా మూడు సార్లు ఈ గుర్తింపు సంస్థకు గర్వకారణమని రోడ్లు, భవనాలశాఖ ముఖ్యకార్యదర్శి, ఆర్‌టిసి ఇంఛార్జీ ఎండి సునీల్‌శర్మ తెలిపారు. ఆర్‌టిసిలో పనిచేస్తున్న డ్రైవర్ల కృషి ఫలితంగానే సంస్థ ఇంధన పొదుపులో మెరుగైన స్థానాన్ని సంపాదించిందన్నారు. ఇంధన పొదుపు సంరక్షణ మహోత్సవ కార్యక్రమాన్ని సంస్థ ఆశ్వర్యంలో శనివారం బాగ్‌లింగంపల్లిలోని ఆర్‌టిసి కళాభవన్‌లో నిర్వహించారు. రాష్ట్ర, రీజియన్ స్థాయిలో అత్యుత్తమ కెఎంపిఎల్ సాధించిన డ్రైవర్లు, ఉత్తమ మెయింటనెన్స్ ద్వారా ఇంధన పొదుపునకు దోహదం చేసిన మెకానిక్‌లకు ఈ సందర్భంగా ఎండి అవార్డులు, రివార్డులను అందజేశారు. పదివేలకు పైగా బస్సులను సంస్థ సరాసరిగా 22.66 కోట్ల లీటర్ల డిజిల్‌ను వినియో గిస్తుందని తెలిపారు. ఇది మొత్తం వ్యయంలో 22.62 శాతంగా ఉందన్నారు. 1980 –81 ఆర్థిక సంవత్సరంలో కేవలం 4.09 గాఉన్న కెఎంపిఎల్ కాగా 2017 –18వ ఆర్థిక సంవత్సరానికి 5.14 శాతానికి పెరగడం చెప్పుకోదగిన విషయమన్నారు. సిబ్బంది కృషి ఫలితంగానే ఇది సాధ్యమైందని తెలిపారు. 5.30 కెఎంపిఎల్ సాధించగలిగితే సంస్థకు ఏడాది కి రూ.43 కోట్లు ఆదా అవుతుందన్నారు. మెఫిసిల్ కేటగిరిలో 4001 నుంచి పదివేల బస్సుల రవాణాకు సంబంధించి 5.46 కెఎంపిఎల్‌కు అవార్డు దక్కిందన్నారు. 2014 –15, 20415 –16, 2016–17 ఆర్థిక సంవత్సరాల్లో వరుసగా మూడు సార్లు కెఎంపిఎల్ అవార్డులు దక్కడం సంస్థకు గర్వకారణమన్నారు. సంస్థకు మంచి గుర్తింపును తెప్పించిన కార్మికులను ఈ సందర్భంగా సంస్థ ఎండి అభినందించారు. 6.00 కెఎంపిఎల్ సాధించిన 1,468 మంది డ్రైవర్లను స్ఫూర్తిగా తీసుకొని తోటి డ్రైవర్లు కూడా రానున్న రోజుల్లో ఇంధన పొదుపు లక్ష్యాన్ని సాధించాలని సూచించారు. ఇంధనాన్ని ఆదా చేయడం ద్వారా కాలుష్యం తగ్గడం తో పాటు ఇంధన వనరులు అంతరించిపోకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రత్యామ్నాయ ఇంధన వినియోగంపై సంస్థ ప్రత్యేక దృష్టి సారించింద ని తెలిపారు. ఇంధన పొదుపు డ్రైవర్లను ప్రోత్సాహించేందుకు అన్ని డిపోలు, రిజియన్లలో ప్రోత్సాహక కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ల్ రవీందర్, సిఎంఇ వెంకటేశ్వర్లు, హెచ్‌పిసిఎల్ సిజిఎం శ్రీనివాస్ పాల్గొన్నారు.

నిరంతరాయంగా తాగునీరు

మిషన్ భగీరథ ఈఎన్‌సి కృపాకర్‌రెడ్డి



మన తెలంగాణ/హైదరాబాద్ : సిఎం కెసిఆర్ లక్ష్యం మేరకు నిరంతరాయంగా రాష్ట్ర ప్రజలకు తాగునీటిని సరఫరా చేస్తామని మిషన్ భగీరథ ఈఎన్‌సి కృపాకర్‌రెడ్డి అన్నారు. ఇందుకోసం అత్యాధునిక పరిజ్ఞానాన్ని వినియోగించి అంతరాయం లేకుండా తాగునీటి సరఫరా చేస్తామన్నారు. మిషన్ భగీరథ పాలసీ, విధివిధానాలపై గచ్చిబౌలిలోని 'ఆస్కి' (అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా)లో జరుగుతున్న వర్క్‌షాప్ ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృపాకర్‌రెడ్డి మాట్లాడుతూ, ఆర్‌ఓ (రివర్స్ ఆస్మోసిస్) నీళ్ళు, క్యాన్ నీటితో కలిగే దుష్పరిణామాలపై ప్రజలను చైతన్యపరుస్తామన్నారు. మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి శుద్ధిచేసిన మంచినీటిని అందించే బాధ్యతను తమ ఇంజనీర్లు ఇప్పటికే తీసుకున్నారన్నారు. ఆ దిశగా పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. అదే లక్ష్యంతో మూడు రోజులుగా ఆస్కీలో సమావేశమై ఈ రంగంలో నిష్ణాతులతో చర్చించామన్నారు. ఎన్నో కొత్త విషయాలను తెలుసుకున్నామన్నారు. రిటైర్డ్ ఇంజనీర్లు, ప్రతిష్టాత్మక సంస్థల నుంచి విలువైన సలహాలు, సూచనలు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారులు జ్ఞానేశ్వర్, చీఫ్ ఇంజనీర్లు జగన్మోహన్‌రెడ్డి, విజయపాల్‌రెడ్డి, విజయప్రకాశ్, వినోభాదేవి, చిన్నారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రమేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎసిబి వలలో టౌన్ ప్లానింగ్ అధికారి



మన తెలంగాణ/మల్కాజిగిరి: భవన నిర్మాణానికి సంబంధించి ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ జారీ చేసేందుకు లంచం అడిగిన ఓ అధికారి అవినీతి నిరోధక అధికారులకు చిక్కిన సంఘటన మల్కాజిగిరిలో చోటు చేసుకుంది. ఎసిబి అధికారి సూర్య నారాయణ తెలిపిన వివరాల ప్రకారం మల్కాజిగిరికి చెందిన ప్రదీప్ అనే వ్యక్తి స్థానికంగా తన స్థలంలో మున్సిపల్ అనుమతి ప్రకారం జి ప్లస్ వన్ భవనాన్ని నియమ నిబంధనల ప్రకారం నిర్మించుకున్నాడు. భవన నిర్మాణం పూర్తైన తరువాత యజమాని ప్రదీప్ ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ కోసం టౌన్ ప్లానింగ్ అధికారి నరేష్‌ను సంప్రదించగా సర్టిఫికెట్ కావాలంటే రూ. 80 వేలు లంచం ఇవ్వాలని నరేష్ డిమాండ్ చేశాడు. దీంతో ప్రదీప్ అవినీతి నిరోధక శాఖ అధికారులకు ఫిర్యాదు చేయడంతో శనివారం నరేష్ మరో వ్యక్తి శ్రీనివాస్‌ను వల పన్ని పట్టుకున్నారు. వారి వద్ద నుండి నగదును స్వాధీనం చేసుకుని వారిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

లారీ దొంగ అరెస్టు

మన తెలంగాణ/యాదాద్రి : తుర్కపల్లి మండల కేంద్రం పరిధిలో కాళేశ్వరం ప్రాజెక్టు కింద కొనసాగుతున్న కెనాల్ పనుల నిమిత్తం ఉపయోగిస్తున్న లారీని దొంగతనం చేసిన నిందితుడిని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ చేశారు. శనివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో లారీ దొంగ తనంపై ఏసిపి మనోహర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం తుర్కపల్లి గ్రామ పరిధిలో కొనసాగుతున్న కాళేశ్వరం ప్రాజెక్టు కింద కొనసాగుతున్న కెనాల్ పనుల నిమిత్తం ఉపయోగిస్తున్న లారీ (టిఫర్) ఏపి 07 టిఎం 4499 నెంబరు గల వాహనాన్ని జనవరి 31వ తేదీ రాత్రి పని పూర్తికాగానే లారీ డ్రైవర్ రవి కుమార్ వాహనాన్ని పార్క్ చేసిన అనంతరం లారీ దొంగతనానికి గురైన్నట్లు పోలీసులు తెలిపారు. లారీ ఓనర్ షేక్ సుభాని ఫిర్యాదు మేరకు సిఐ అంజనేయులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా, లారీ డైవర్ చెప్పిన వివరాల ఆధారంగా విజవాడకు చెందిన కన్న సాయిబాబా అనే వ్యక్తి లారీ ఓనర్‌తో ఆర్థిక లావదేవీలు ఉండటంతో లారీ దొంగ తనం చేసినట్లు తెలిపారు. లారీ దొంగను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి నిందుతుడిని రిమాండ్ చేసినట్లు పోలీసులు తెలిపారు.

బాత్రూంలో పసికందు మృతదేహం



మనతెలంగాణ/మంచిర్యాల : మంచిర్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో దారుణ సంఘటన వెలుగుచూసింది. ఆసుపత్రిలోని బాత్రూంలో మృతిచెందిన పసికందు మృతదేహం కనిపించడం కలకలం రేపిం ది. శనివారం ఆసుపత్రి సూ పరింటెండెంట్ యశ్వంత్‌రావు వెల్లడించిన వివరాలివి. ఆసుపత్రిలో పారిశుద్ధ్య పనులు చేసే సిబ్బంది రోజువారీ పనుల్లో భాగంగా బాత్రూంలోకి వెళ్లగా అప్పుడే పుట్టినట్లుగా వున్న మగశిశువు కనిపించడంతో నిర్ఘాంతపోయారు. వెంటనే ఈవిషయాన్ని డ్యూటీలో ఉన్న డాక్టర్‌కు సమాచారం అందించారు. డ్యూటీ డాక్టర్ పరిశీలించి శిశువు మృతి చెందినట్లు నిర్ధారించా రు. వెంటనే శిశువు మృతదేహం గురించి అవుట్‌పోస్ట్ పోలీసులకు సమాచారం అందజేశారు. పసికందును ప్రసవించిన వారి కోసం ఆసుపత్రి వైద్యసిబ్బందితో పాటు పోలీసులు విచారణ చేయగా... గుర్తు తెలియని వారు బయట ప్రసవించి ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి ఎవ్వరికీ అనుమానం రాకుండా శిశువును బాత్రూంలో వదిలేసి వెళ్ళినట్లు వైద్యాధికారులు, పోలీసులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

చిట్టీల పేరుతో భారీ మోసం

మన తెలంగాణ/ అశ్వారావుపేట : భద్రాచలం జిల్లా అశ్వారావుపేట పట్టణంలో మరో చిట్టీల మోసం వెలుగు చూసిన విషయం విధితమే. దాదాపు రూ.3.5కోట్ల రూపాయల వరకూ మోసం జరిగినట్లు సమాచారం. అయితే ఇటీవల చిట్టీ వ్యాపారితో బాధితులు అనేకసార్లు చర్చలు జరుపుతూ వచ్చారు. ఇస్తాను అంటూనే సదరు చిట్టీల వ్యాపారి జయవరపు నాగేశ్వరావు కాలం వెళ్ళబుచ్చుతూ వచ్చాడని బాధితులు పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించారు. వారిలో కొందరు ఇచ్చిన ఫిర్యాదు మేరకు 1.శీమకుర్తి కైలాష్ నాద్ అనే వ్యక్తికి 25నెలలు రూ.4,75,000లు, 2. శీమకుర్తి జితేంద్ర అనే వ్యక్తికి 17నెలలు రూ.3.20లక్షలు, 3. కాకి నర్సింహారావు అనే వ్యక్తికి 25నెలలు రూ.4.75లక్షలు, 4)శీమకుర్తి రవికిరణ్ అనే వ్యక్తికి రూ.3లక్షలు, 5). వాగు మురళీ కృష్ణ 23నెలల్లో రూ.4.20లక్షలు, 6).శీమకుర్తి సతీష్ 25నెలల్లో రూ.4.75లక్షలు ఇలా ఆరుగురు ఫిర్యాదు దారుల మొత్తం పైకం రూ.25.12లక్షలు ఉన్నట్లు ఫిర్యాదు దారులు తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

సహవిద్యార్థులపై బీరుబాటిల్‌తో దాడి

మన తెలంగాణ/బాలాపూర్ : ఆవేశంతో విచక్షణ కోల్పోయి సహవిద్యార్థులపై బీరుబాటిల్‌తో దాడిచేసి గాయపరిచిన ఓ విద్యార్థిపై పోలీసులు కేసు నమోదు చేసిన సంఘటన శనివారం మీర్‌పేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బాలాపూర్ మండలం జిల్లెలగూడ గ్రా మంలోని చల్లా లింగారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న సురేష్ అనే విద్యార్థి అదే పాఠశాలలోని ఓ విద్యార్థినితో చనువుగా ఉంటున్నాడు. ఇది నచ్చని ప్రభు అనే మరో సెక్షన్‌కు చెందిన విద్యార్థి సదరు విద్యార్థినితో చనువుగా ఉండడం పట్ల సురేష్‌తో శనివారం పాఠశాల బయట వాగ్వివాదానికి దిగాడు. ఇద్దరి మధ్య మా టామాటా పెరగడంతో ఆవేశానికి గురైన ప్రభు రో డ్డుపై దొరికిన బీరు బాటిల్‌తో సురేష్,అతని సహచర విద్యార్థి గణేష్‌లపై దాడి చేయగా సురేష్ వీపు క్రింద భాగాన , గణేష్ మెడ క్రింద భాగాన గాయాలయ్యా యి. చికిత్స కోస ం వీరిద్దరిని సమీపంలోని ఓ ప్రైవే ట్ ఆసుపత్రికి తరలించిన పోలీసులు విద్యార్థులంతా మైనర్లు కావడంతో బాలనేరస్థుల చట్టం క్రింద ప్రభు పై కేసు నమో దు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

డీజిల్ పోయించలేదని
గర్భిణిని వదిలి వెళ్లిన అంబులెన్స్ డ్రైవర్

మనతెలంగాణ/కాసిపేట : అంబులెన్స్‌లో డీజిల్ పోయించలేదని ఒక గర్భిణిని పెట్రోల్ బంక్ వద్ద వదిలి వెళ్లిన సంఘటన శనివారం సాయంత్రం నెలకొంది. బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రి నుండి ఇద్దరు మహిళలను మంచిర్యాల ఆసుపత్రికి రెఫర్ చేయగా బెల్లంపల్లి నుండి మంచిర్యాల ఆసుపత్రికి ప్రభుత్వ అంబ్‌లెన్స్‌లో పంపించడం జరిగింది. ప్రభుత్వ అంబులెన్స్ డ్రైవర్ బెల్లంపల్లి రైల్వేస్టేషన్ వద్ద గల బంక్‌లో డీజిల్ పోయించేందుకు ఆపి ఇద్దరు రోగులను చెరో నాలుగు వందల రూపాయలు డీజిల్ కొరకు ఇవ్వాలని డిమాండ్ చేయగా అందులో వున్న బెల్లంపల్లికి చెందిన గర్భిణి ఆత్రం మౌనిక డబ్బులు లేవని చెప్పడంతో మనీషాను డ్రైవర్ నిర్ధాక్షిణ్యంగా బంక్ వద్ద వదిలేసి మరో పేషెంట్‌ను తీసుకొని మంచిర్యాలకు వెళ్లడంతో గర్భిణి మనీషా తీవ్ర ఇబ్బందులకు గురయ్యింది. అంబులెన్స్‌ను చెన్నూర్ ఎమ్మెల్యే బాల్కసుమన్ డొనైట్ చేసాడని పలువురు డ్రైవర్‌తో వాదనకు దిగడంతో డ్రైవర్ నిర్లక్ష్యంగా మాట్లాడుతూ బాల్క సుమన్ డీజిల్ పోయిస్తడా అని వ్యంగంగా మాట్లాడాడని ప్రత్యక్ష సాక్షులు పేర్కొన్నారు. ఈవిషయమై బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుడు వరుణ్‌ను వివరణ కోరగా విషయం తన దృష్టికి రాగానే వెంటనే మరో ప్రైవేటు అంబులెన్సును సంఘటన స్థలానికి పంపంచి మనీషాను మంచిర్యాల ఆసుపత్రికి తరలించడం జరిగిందని అంబులెన్స్ డ్రైవర్ దుర్గప్రసాద్‌పై పైస్థాయి అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.

రికార్డు ధర పలికిన ఫ్యాన్సీ నెంబర్

మన తెలంగాణ / సిద్దిపేట ప్రతినిధి : ఫ్యాన్సీ నెంబరా .. మజాకా అంటూ సిద్దిపేట రవాణా శాఖ కార్యాలయానికి వచ్చిన ప్రజలు నోరెళ్లబెట్టారు. శనివారం ఆర్టీవో కార్యాలయంలో నిర్వహించిన ఫ్యాన్సీ నెంబర్ల బిడ్డింగ్‌లో టిఎస్36డి6666 గల నంబర్‌ను కైవసం చేసుకోవడానికి ఇద్దరు వ్యక్తులు పోటాపోటీగా తలపడ్డారు. నియోజకవర్గంలోని వంగ తిరుమల్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డిలు అదే నెంబర్ కావాలని ఆర్టీవో కార్యాలయంలో సంప్రదించగా ఫ్యాన్సీ నెంబర్ కావడంతో జిల్లా రవాణా శాఖ అధికారి చిట్టి రామేశ్వర్‌రెడ్డి నిబంధనలకు అనుగుణంగా బిడ్డింగ్ నిర్వహించారు. దీంతో తిరుమల్‌రెడ్డి రూ. లక్ష 41 వేలు, మధుసూదన్‌రెడ్డి రూ. 4 లక్షల 41 వేలు పలుకుతూ సీల్డ్ కవర్‌ను రవాణా శాఖ అధికారులకు అందజేశారు. ఇద్దరి సీల్డ్ కవర్లను అధికారులు ఓపెన్ చేయగా మధుసూదన్‌రెడ్డి అత్యధికంగా కోట్ చేసినందున ఆ ఫ్యాన్సీ నెంబర్‌ను అతనికే కేటాయించారు.

'చిగురుపాటి'పై విష ప్రయోగం?





- రెండేళ్లుగా మేనకోడలు శిఖాచౌదరితో విభేదాలు
- ఆస్తుల డాక్యుమెంట్ల కోసమే?
- జయరాం హత్యపై అమెరికన్ ఎంబసీ ఆరా..!



రాకేశ్



శిఖా చౌదరి

మన తెలంగాణ/హైదరాబాద్ : కోస్టల్ బ్యాంక్ డైరెక్టర్, ఎన్నారై చిగురుపాటి జయరాం(54) హత్య కేసులో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఈ కేసులో ఏడుగురిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. జయరాం సోదరి, ఆమె కుమార్తె శిఖా చౌదరి, రాకేష్ (శిఖా చౌదరి ప్రియుడు), ఇద్దరు గన్‌మెన్లు, డ్రైవర్లను కృష్ణా జిల్లా నందిగామ పోలీసులు ప్రశ్నిస్తున్నారు. అమెరికా ఎన్‌ఆర్‌ఐగా ఉన్న చిగురుపాటి జయరాం మృతి విషయంలో నిజానిజాలను తెలుసుకునేందుకు అమెరికా ఎంబిసి అధికారులు సైతం రంగంలోకి దిగారు. జయరాం హత్య కేసులో మొత్తం 8 పోలీసు బృందాలు రంగంలోకి దిగి విచారణ చేపడుతున్నాయి. జయరాం హత్య కేసులో ఆస్తి తగాదాలు, వ్యాపార లావాదేవీలే కారణమని శిఖా చౌదరికి చెందిన కొన్ని విలువైన ఆస్తులు ఆమె పేరుతో బదలాయించి డాక్యుమెంట్లు మాత్రం జయరాం వద్ద ఉంచుకున్నట్లు పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో తేలింది. జయరాం, శిఖా చౌదరి కలిసి ఓ న్యూస్ ఛానెల్ నిర్వహించేవారని, అప్పటి నుంచి వీరిద్దరి మధ్య ఆర్థిక లావాదేవీలపై మనస్పర్థలు వచ్చినట్లు తెలుస్తోంది. ఇదిలావుండగా జయరాం మేనకోడలు శిఖా చౌదరి, రాకేష్‌లు కొద్దికాలంగా ప్రేమించుకుంటున్నారు. వీరి వివాహానికి ఇంట్లో పెద్దలు అంగీకరించలేదు. దీంతో తన మేనకోడలిని వదిలివేయాలని రాకేష్‌ను జయరాం సంప్రదించాడు. ఈ నేపథ్యంలో రూ. 3.5కోట్ల రూపాయల ఒప్పందం ప్రకారం రాకేష్ తన ప్రియురాలు శిఖా చౌదరికి దూరం గా ఉంటూ వచ్చారు. అయితే ఒప్పందం ప్రకారం ఇవ్వాల్సిన రూ.3.5 కోట్లు ఇవ్వకపోవడంతో రాకేష్, జయరాంల మధ్య వివాదం చెలరేగిందని పోలీసుల ప్రాథమిక విచారణలో వెలుగు చూసింది. దీంతో శిఖా చౌదరి, రాకేష్‌లు మళ్లీ ప్రేమాయణం సాగిస్తుడటంతో జయరాం ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఇందులో భాగంగా తన మేనకోడలు శిఖా చౌదరిని తీవ్రంగా జయరాం మం దలించినట్లు సమాచారం. దీంతో మనస్తాపం చెందిన శిఖా చౌదరి తన ప్రియుడు రాకేష్ కలిసి హత్యకు కుట్ర చేసినట్లు అనుమానాలు వెలుగులోకి వచ్చాయి. రెండేళ్లు గా జయరాం, శిఖా చౌదరిల మధ్య ఆర్థిక లావాదేవీలు, వ్యాపార సంబంధమైన వివాదాలు ఉన్నట్లు జయరాం ఇంటి వాచ్‌మెన్ వెంకటేశ్ పోలీసులకు వివరించారు. జయరాం వ్యవహారంపై విసిగెత్తిన్న శిఖా చౌదరి, ఆమె ప్రియుడు రాకేష్‌లు కలిసి ఈ హత్యకు పాల్పడినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. కృష్ణాజిల్లా నందిగామ మండలం ఐతవరం వద్ద హైదరాబాద్, విజయవాడ జాతీయ రహదారి పక్కన కారులో ఉన్న జయరాం మృతదేహం తలభాగంలో రక్తస్రావం జరిగినట్లు పోలీసులు గుర్తించారు. అలాగే జయరా ప్రయాణిస్తున్న కారు రోడ్ మార్జిన్ దిగి ఉండటం, ఆపై కారులో మద్యం సీసాలు లభించడంతో మద్యం మత్తులో చిగురుపాటిని హత్య చేసిఉంటారని పోలీసులు భావిస్తున్నారు.

విష ప్రయోగంపై అనుమానాలు

ఎన్నైరై చిగురుపాటి జయరాం హత్యలో విష ప్రయోగం(సైనెడ్) జరిగినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. మృత దేహం రంగు మారిందని, మద్యంలో విష పదార్థం కలిపి జయరాంను హత్య చేసి ఉంటారన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేపడుతున్నారు. అదేవిధంగా జయరాం మృతి చెందిన సమయంలో ముక్కులో నుంచి అధికంగా రక్త స్రావం జరిగినట్టు పోలీసులు గుర్తించారు. తలపై ఎలాంటి గాయం లేకపోయిన రక్తం అంటుకుని ఉండటంతో అది ముక్కునుంచి వచ్చిన రక్తమేనని పోలీసులు వివరిస్తున్నారు. జయరాంపై విష ప్రయోగం జరిగిందని భావిస్తున్న పోలీసులు ఆయన శరీరంలోని కొన్ని శాంపిల్స్‌ను పరీక్షల నిమిత్తం ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపించారు. కారులో జయరాం పడి ఉన్న తీరును పరిశీలించిన పోలీసులు జయరాంపై భౌతిక దాడి జరగలేదని, సైనెడ్ వంటి శక్తివంతమైన విష ప్రయోగం జరిగింఉంటుందని పోలీసు ఉన్నతాధికారులు భావిస్తున్నారు. జయరాం హత్య కేసులో కీలకంగా మారిన డ్రైవర్ వెంకటేశ్‌తోపాటు గన్‌మెన్లను పోలీసులు విచారిస్తున్నారు. అంతేకాకుండా జయరాం మేనకోడలు, వ్యాపార భాగస్వామి శిఖా చౌదరిని పోలీసులు విచారణ చేపడుతున్నారు.

భారత్‌కు బయలుదేరిన జయరాం భార్య, పిల్లలు

విదేశాలలో ఉన్న జయరాం భార్యా, పిల్లలు ఆదివారం ఉదయానికి హైదరాబాద్‌కు చేరుకునే అవకాశాలున్నాయి వారి కుటుంబ సభ్యులు వివరిస్తున్నారు. గత కొద్ది రోజులుగా మంచుతుఫాన్‌తో అతలాకుతలంగా మారిన అమెరికాలో విమాన ప్రయాణాలను కుదించారు. మంచు కమ్ముకుపోవడంతో పలు విమానాలను అమెరికా రద్దు చేసింది. ఈ క్రమంలో ఆదివారం జయరాం భార్య పద్మజ, పిల్లలు వచ్చాక అంత్యక్రియలపై నిర్ణయం తీసుకోనున్నారు. శుక్రవారం రాత్రి నందిగామలో జయరాం పోస్టుమార్టం పూర్తికాగానే మృతదేహాన్ని హైదరాబాద్‌లోని బసవతారకం ఆసుపత్రిలోని మార్చురీలో ఉంచారు.

ఎస్‌బిఐలో భారీ కుంభకోణం
రూ. 2.15కోట్లు దారి మళ్లింపు



మన తెలంగాణ/పరకాల టౌన్ : పరకాల మండలంలోని ఎస్‌బిఐ కంఠాత్మకూర్ శాఖలో భారీ కుంభకోణం వెలుగు చూసింది. పరకాల ఎస్‌బిఐ బ్యాంకులో కంఠాత్మకూర్‌శాఖ విలీనానికి ముందు రూ. 2.15కోట్లు దారిమళ్లించినట్లు తాజాగా అధికారులు గుర్తించారు. ఎస్‌బిఐ విలీనానికి ముందు కంఠాత్మకూర్ శాఖ బ్యాంకు మేనేజర్ ముద్ర, స్టాండప్, ఇండియా రుణాల పేరిట రూ. 2.15 కోట్లు స్వాహా చేసినట్లు అధికారులు వెలుగులోకి తెచ్చారు. భోగస్ సంస్థల పేరిట రుణాలు మంజూరు అయినట్లు ఎస్‌బిఐ అధికారుల తనిఖీల్లో వెల్లడైంది. ఉన్నతాధికారుల ఫిర్యాదు మేరకు సీబిఐ అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బ్యాంకు మాజీ మేనేజర్ ఎ.నరేన్‌చౌదరితో పాటు మరో ఇద్దరిపై కేసునమోదు చేశారు. అదేవిధంగా మధ్యవర్తిగా వ్యవహరించిన మర్రిశెట్టి రాజేష్‌కుమార్, బొంతల శ్రీనివాస్ పై కూడా కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు విశ్వసనీయవర్గాల ద్వారా సమాచారం. ఏదిఏమైనా లబ్ధిదారులకు అందవల్సిన రుణాలు బ్యాంకు అధికారులు స్వాహా చేయడం పై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. కంచె చేను మేస్తే చేసిది ఏమీలేక లబ్ధిదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 2.15 కోట్లు స్వాహా చేసిన అధికారులను వెంటనే సస్పెండ్ చేసి డబ్బులు రికవరీ చేయాలని ప్రజలు కోరుతున్నారు.

పెద్దపులి హత్య కేసులో అటవీ అధికారులపై వేటు

సంఘటనపై సిఎం కెసిఆర్ సీరియస్





(ఫైల్)

మనతెలంగాణ/-మంచిర్యాల ప్రతినిధి : రాష్ట్రంలోనే సంచలనం సృష్టించిన పెద్దపులి హత్య కేసులో అటవీ అధికారులపై వేటు పడింది. తాజాగా మంచిర్యాల ఎఫ్‌డిఓగా పని చేస్తున్న జూపల్లి వెంకటేశ్వర్‌రావును ఉన్నతాధికారులు శనివారం బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈమేరకు బెల్లంపల్లి ఎఫ్‌డిఓగా పని చేస్తున్న తిరుమల్‌రావుకు ఇంచార్జ్ బాధ్యతలు అప్పగించారు. పెద్దపులి హత్య కేసులో సిఎం కెసిఆర్ సీరియస్‌గా వ్యవహరిస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరించిన అటవీ అధికారులపై శాఖపరమైన చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా శివ్వారం అటవీ ప్రాంతంలో వేటగాళ్ల ఉచ్చుకు బలైన పెద్దపులి చర్మం, ఎముకలను హైదరాబాద్‌లోని సిసిఎండి ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పరీక్షల నిమిత్తం పంపించారు. ఫోరెన్సిక్ నివేధిక అనంతరం పులి మరణానికి గల కారణాలను తెలుసుకునే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. పులి హత్య కేసులో ఇప్పటికే నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఒక బీట్ అధికారిని సస్పెండ్ చేయడంతో పాటు మరో ముగ్గురు అధికారులకు చార్జి మెమోలు జారీ చేశారు. జైపూర్ మండలంలోని శివ్వారంలో వేటగాళ్లు పులిని హతమార్చిన కేసులో అక్కడ ఇంచార్జ్ బీట్ ఆఫీసర్ ఎం.జ్యోతిని సస్పెండ్ చేయగా, అక్కడ పని చేస్తున్న ఇంచార్జ్ సెక్షన్ ఆఫీసర్ టి.బాలకృష్ణలకు చార్జ్ మెమోలు జారీ చేశామన్నారు. మంచిర్యాలలోని రంగంపేటలో వేటగాళ్ల ఉచ్చుకు చిరుత పులి బలైన కేసులో లక్సెట్టిపేట రేంజ్ పరిధిలోని సెక్షన్ ఆఫీసర్ చంద్రమోహన్, పాతమంచిర్యాల బీట్ ఆఫీసర్ సంతోష్‌మండల్‌లకు చార్జి మెమో అందజేశారు. విధి నిర్వాహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లనే సంతోష్‌మండల్‌కు చార్జి మెమో అందజేశారు. అటవీ ప్రాంతంలో నీటి గుంతలను ఏర్పాటు చేయకపోవడం వల్ల వన్యప్రాణులు రోడ్లపైకి వస్తుండగా అటవీ అధికారులు విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. పెద్దపులి హత్య కేసులో చర్మం స్వాధీనం చేసుకున్న అనంతరం శివ్వారం అటవీ ప్రాంతంలో రామగుండం పోలీస్ కమీషనర్ సత్యనారాయణ, సిబ్బంది కళేబరాన్ని గుర్తించగా మరుసటి రోజు పులి గోళ్లను స్వాధీనం చేసుకొని 9 మందిని అరెస్టు చేశారు.

రైతులు బాగుంటేనే.. దేశం బాగుంటుంది

- వ్యవసాయరంగంలో విప్లవాత్మక మార్పు తెచ్చిన ఘనత సిఎం కెసిఆర్‌దే
- త్వరలోనే జిల్లాకు కాళేశ్వరం నీళ్లు
- నకిలీ ఎరువులు, విత్తనాలు అమ్మితే పిడి యాక్టు నమోదు చేస్తాం
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు



మన తెలంగాణ / సిద్దిపేట ప్రతినిధి : దేశంలోనే వ్యవసాయరంగంలో విప్లవాత్మక మార్పు తెచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు అన్నారు. శనివారం పట్టణంలోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో ఎరువులు, విత్తన డీలర్లకు నిర్వహించిన శిక్షణ తరగతుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. త్వరలోనే జిల్లాకు కాళేశ్వరం నీళ్లు రానున్నాయని, దీంతో రైతులు రెండు పంటలు సాగు చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. రైతు బాగుంటేనే దేశం బాగుంటుందన్నారు. 48 వారాల పాటు జరిగే ఈ శిక్షణలో డీలర్లు అందరూ హాజరై వ్యవసాయరంగంలో వచ్చే ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు అందించడంలో ముందుండాలన్నారు. నకిలీ ఎరువులు, విత్తనాలు అమ్మితే పీడీ యాక్టు కింద కేసు నమోదు చేస్తామన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సీఎం కేసీఆర్ వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తూ రైతులకు ఎంతో భరోసా కల్పించారన్నారు. రైతులకు పంట పెట్టుబడి సాయం, రైతుబీమా లాంటి పథకాలు ఎంతగానో అండగా నిలిచాయన్నారు. సమీక్షలో జిల్లా కలెక్టర్ దేవరకొండ కృష్ణభాస్కర్, జిల్లా వ్యవసాయశాఖ అధికారి శ్రవణ్‌కుమార్, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు వంగ నాగిరెడ్డి, మునిసిపల్ ఛైర్మన్ కడవేర్గు రాజనర్సు, శిక్షణ తరగతుల ఇంచార్జి శంకర్ రావు, డీలర్లు ఉన్నారు.

లిక్కర్ లారీ దొంగల అరెస్టు

- రూ.73 లక్షల మద్యం స్వాధీనం
- ఏడుగురి అరెస్టు



మన తెలంగాణ/సిటీబ్యూరో : ఐఎంఎఫ్‌ఎల్ నుంచి 950 కార్టన్స్ మద్యం దొంగిలించిన ఏడుగురు దొంగలను మల్కాజ్‌గిరి పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి 849 కార్టన్ల మద్యం, లారీని స్వాధీనం చేసుకున్నారు. రాచకొండ పోలీస్ కమిషనర్ మహేష్ భగవత్ ఎల్‌బి నగర్ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. పెద్దపల్లి జిల్లా గోదావరిఖనికి చెందిన కొమురవెల్లి రాకేష్, సమ్మయ్య, ఎండి మునీర్, కచాపూర్ గ్రామానికి చెందిన గాందు సంజీవ్, డెకాంత్ రవి కుమార్, చిలుముల్ల నగేష్, హైదరాబాద్‌కు చెందిన ఎండి మజీద్ కలిసి లారీ మద్యాన్ని దొంగిలించారు. మద్యం లారీని దొంగలు పట్టుకెళ్లారని యునైటెడ్ స్పిరిట్ లిమిటెడ్ కమర్షియల్ మేనేజర్ రవికుమార్ ఈ నెల గత నెల 18వ తేదీన పోలీసులకు ఫిర్యాదు చేయడంతో విచారణ చేయగా విషయం బయటపడింది. 950 కార్టన్ల మద్యం బాటిళ్లను అసోసియేటెడ్ రోడ్‌వేయిస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన లారీలో మంచిర్యాలకు పంపించారు. అయితే జనవరి 21వ తేదీ వరకు అక్కడి మద్యం డిపోకు చేరుకోలేదు. ఆర్థిక ఇబ్బందులు పడుతున్న రాకేష్, మునీర్, సమ్మయ్య మద్యంను దొంగిలించి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అవసరమైన వారికి విక్రయించాలని డబ్బులు తీసుకోవాలని ప్లాన్ వేశారు. రాకేష్‌కు లారీ ఉండడంతో డ్రైవర్‌గా పనిచేస్తున్న సమ్మయ్య, రాకేష్‌కు రెండు సిమ్‌లు రవి అందజేశాడు. మద్యం తీసుకువెళ్లేందుకు నాచారానికి గోదావరిఖని నుంచి లారీలో సమ్మయ్య, మునీర్ వచ్చారు. నాచారంలో రాకేష్ వీరితో కలిశాడు. అక్కడే సమ్మయ్య, రాకేష్ ఇద్దరూ జియో ఫోన్లు కొనుగోలు చేశారు. మజీద్‌ను లిక్కర్ గోడౌన్ నుంచి లారీని బయటికి తీసుకురావాలని ఒప్పందం చేసుకున్నారు. మంచిర్యాలలోని తన స్నేహితుడు సదానందానికి ఫోన్ చేయగా మద్యం తీసుకువచ్చేందుకు డ్రైవర్లు కావాలని కోరాడు. దీంతో సమ్మయ్య, మజీద్ కంపెనీ వద్దకు వెళ్లారు. తాము అసోసియేటెడ్ రోడ్ వేస్ నుంచి వచ్చామని తెలిపారు. అక్కడ ఉన్న లారీలో మద్యం బాటిళ్లను లోడ్ చేసుకుని మంచిర్యాలకు బయలు దేరారు, మధ్యలో లారీ నంబర్‌ను మార్చారు. సంజీవ్ సాయంతో పెద్దపల్లి జిల్లా వడ్కాపూర్ సమీపంలోని పౌల్ట్రీ ఫాంలో డంపింగ్ చేశారు. అక్కడి నుంచి సమ్మయ్య, రాకేష్ మహారాష్ట్రలోని బల్లార్షకు వెళ్లి లారీ కలర్‌ను మార్పించి రెండు రోజుల తర్వాత గోదావరిఖనికి వచ్చారు. సిసిటివి ఫుటేజ్ ఆధారంగా నిందితులను మల్కాజ్‌గిరి పోలీసులు ఏడుగురు నిందితులను అరెస్టు చేశారు.

నా చిన్నతనం నుంచి నాకు హార్మోన్ సమస్యలున్నాయి. అందుకే బరువు పెరుగుతున్నాను. గత కొంతకాలంగా నా పాత ఫొటోలను చూసుకోవడం మానేశాను. ఎందుకంటే వాటిని చూసినప్పుడల్లా ఇప్పుడు నేను ఇంకా బరువు పెరిగాననే బాధ నన్ను వేధిస్తుంది. ఇప్పుడు నేను బరువు తగ్గడం కంటే ముందు నా ఆరోగ్యం మీద దృష్టి పెట్టాలి.

–బాలీవుడ్ నటి విద్యాబాలన్

నవ్వులు పూయించిన మహేష్



సూపర్‌స్టార్ మహేష్‌బాబు చాలా పొదుపుగా మాట్లాడతారని అందరికీ తెలుసు కానీ కొద్ది పదాల్లోనే అవతలి వాళ్లను ఫిదా చేసే మ్యాజిక్ కూడా వాటిలో ఉంటుంది. తాజాగా ఓ పర్ ఫ్యూమ్ బ్రాండ్‌కు అంబాసిడర్‌గా ఎంపికైన సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మహేష్ వద్ద తన ప్రేమ కథ ప్రస్తావన వచ్చింది. ఓ జర్నలిస్ట్ ఈ వాలెంటైన్స్ డేకు ఏం ప్లాన్ చేసుకుంటున్నారు? అని అడిగితే... పెళ్లయి 14 ఏళ్ల తర్వాత కూడా ఇలాంటి ప్రశ్నలు అడిగి తన నుంచి ఏం ఆశిస్తున్నారని సున్నితంగా చురకలు వేసి అందరినీ నవ్వించేశారు. అక్కడితో అయిపోలేదు. మీకు వచ్చిన బెస్ట్ ప్రపోజల్ ఏది? అని అడిగితే భార్య నమ్రతను ఎదురుగా పెట్టుకొని తనకన్నా బెస్ట్‌గా ప్రపోజ్ చేసేవాళ్లు ఉంటారా... అని ఇన్‌డైరెక్ట్‌గా పంచ్ ఇచ్చి మరోసారి నవ్వించేశారు. అయితే ప్రేమికుల రోజుకు, తన పెళ్లికి లింక్ ఉందని మాత్రం మహేష్ చెప్పుకొచ్చారు. తమ పెళ్లి రోజు ఫిబ్రవరి 10 అని... అయితే మూడు రోజుల గ్యాప్‌లోనే వాలెంటైన్స్ డే వస్తుంది కాబట్టి రెండు సందర్భాలను ఒకే రోజు గ్రాండ్‌గా సెలబ్రేట్ చేసుకుంటామని క్లారిటీ ఇచ్చారు. ఇక 'వంశీ' సినిమా సందర్భంగా మహేష్‌తో నమ్రతకు పరిచయం ఏర్పడింది. వారిద్దరి మధ్య ప్రేమ చిగురించి చివరికి పెళ్లి చేసుకున్నారు. ప్రస్తుతం వారికి ఇద్దరు పిల్లలు గౌతమ్, సితార ఉన్న విషయం తెలిసిందే. మొత్తానికి విలేకరులతో సరదాగా మాట్లాడిన మహేష్ నవ్వుల పువ్వులు పూయించారు. ఇక 'మహర్షి' చిత్రం పూర్తయ్యాక దర్శకుడు సుకుమార్‌తో ఓ సినిమా చేయబోతున్నారు ఈ సూపర్‌స్టార్. ఆతర్వాత ఏ చిత్రం చేస్తారు అనే క్లారిటీ ఇంకా రావాల్సి ఉంది. త్రివిక్రమ్‌తో పాటు సందీప్ వంగాల పేర్లు వినిపిస్తున్నాయి కానీ ఇవన్నీ తేలేందుకు కొంత సమయం పడుతుంది.



'యాత్ర' ప్రీ రిలీజ్ ఫంక్షన్‌లో మమ్ముట్టి, మహి వి.రాఘవ్, విజయ్ చిల్లా, శ్యామ్‌దత్ తదితరులు

వైఎస్‌ఆర్‌లాగే నన్ను కూడా గుండెల్లో పెట్టుకోవాలని కోరుకుంటున్నా –మమ్ముట్టి

వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి జీవిత చరిత్రలో ఆయన చేపట్టిన పాదయాత్రకు ఎంతో ప్రాముఖ్యత ఉంది. ఈ పాదయాత్రలోని కీలక ఘట్టాలను ఆధారంగా చేసుకొని రూపొందించిన సినిమా 'యాత్ర'. ఈ చిత్రంలో వైఎస్ఆర్ పాత్రలో మలయాళ సూపర్ స్టార్ మమ్ముట్టి అద్భుతంగా నటించారు. 70 ఎంఎం ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై మహి వి.రాఘవ్ దర్శకత్వంలో విజయ్ చిల్లా, శశిదేవి రెడ్డి నిర్మించిన ఈ చిత్రం ఫిబ్రవరి 8న విడుదల కానుంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో జరిగిన ప్రీ రిలీజ్ ఫంక్షన్‌లో మమ్ముట్టి మాట్లాడుతూ "ఈ సినిమా కోసం కష్టపడి తెలుగు నేర్చుకున్నాను. నాకు తెలుగు భాష అంటే చాలా ఇష్టం. ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్ అని తెలుగు భాషను పిలుస్తారు. 21 ఏళ్ల తర్వాత తెలుగులో నేను చేసిన చిత్రమిది. వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి చేసిన పాదయాత్రలో జరిగిన సంఘటనల ఆధారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించడం జరిగింది. ఇక సినిమా ప్రారంభానికి ముందుగానే డైలాగ్స్ నేర్చుకొని చేశాను. తెలుగులో నేను నటించిన మూడో స్ట్రయిట్ సినిమా ఇది. ఎంతో మంది వైఎస్ఆర్‌ను తమ గుండెల్లో పెట్టుకున్నారు. అలాంటి వారు నన్ను కూడా వారి గుండెల్లో పెట్టుకోవాలని కోరుకుంటున్నాను"అని అన్నారు. మహి వి.రాఘవ్ మాట్లాడుతూ "మమ్ముట్టికి నేను ఎప్పటికీ రుణ పడి ఉంటాను.

ఆయన ఓ మెంటర్‌లా నన్ను నడిపించారు. సత్య గొప్ప విజువల్స్ అందించారు. కె గొప్ప సంగీతాన్ని అందించారు. ఆర్ట్ డైరెక్టర్స్ రామకృష్ణ, మోనిక చక్కగా పనిచేశారు. ఇక సినిమా విషయానికొస్తే... నాకు, వైఎస్‌ఆర్‌కు ఏ సంబంధం లేదు. మా అమ్మ గారిది కడప దగ్గర చిన్న ఊరు. అక్కడ పుట్టడం వల్ల మాకు నొప్పిని ఓర్చుకునే బలం, ఓపిక వచ్చింది. ఇక ఈ కథ విన్న మమ్ముట్టి ఈ సినిమా చేయడానికి ఓకె చెప్పారు. నేను గోదావరి జిల్లాలో జగన్ అన్నను కలిసి వైఎస్ఆర్ పాదయాత్రపై సినిమా చేద్దామని అనుకుంటున్నానని చెప్పాను. "మా నాయన ఏం చేశాడో అదే సినిమాలో చూపించు"అని ఆయన నాకు చెప్పారు. ఆతర్వాత ట్రైలర్ చూడమంటే చూసి బావుందన్నారు"అని తెలిపారు. నిర్మాత విజయ్ చిల్లా మాట్లాడుతూ "శ్యామ్‌దత్ వల్లే ఈ సినిమా చేస్తున్నాం. ఆయనే ఈ సినిమా కథను మమ్ముట్టి వద్దకు తీసుకెళ్లారు. మా కథను నమ్మి ఆయన ఈ సినిమా చేశారు. సీతారామశాస్త్రి ఐదు పాటలను అద్భుతంగా రాశారు. దర్శకుడు మహి మంచి మనసున్న వ్యక్తి. ఫిబ్రవరి 8న 'యాత్ర'ను విడుదల చేస్తున్నాం"అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్యామ్‌దత్, శ్రీరామ్ ఆదిత్య, సుధీర్‌బాబు, ఆశ్రిత, యలమంచిలి రవి, కె.ఎల్.దామోదర్ ప్రసాద్‌తో పాటు చిత్ర బృందం పాల్గొంది.



నాగశౌర్య, సుకుమార్

సుకుమార్ రైటింగ్స్ బ్యానర్‌లో...

స్టార్ డైరెక్టర్ సుకుమార్ తన నిర్మాణ సంస్థ సుకుమార్ రైటింగ్స్ బ్యానర్‌లో తన దర్శకత్వ శాఖలో పనిచేస్తున్న యంగ్ టాలెంట్‌ను ప్రోత్సహించడానికి ఇతర ప్రముఖ నిర్మాణ సంస్థలతో కలిసి సినిమాలను రూపొందిస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా సుకుమార్ రైటింగ్స్ బ్యానర్‌పై సుకుమార్, నార్త్ స్టార్ ఎంటర్‌టైన్‌మెంట్ శరత్ మరార్ కలయికలో ఓ చిత్రాన్ని ప్లాన్ చేస్తున్నారు. ఈ చిత్రంలో నాగశౌర్య హీరోగా నటిస్తారు. సుకుమార్ దర్శకత్వ శాఖలో పనిచేస్తున్న కాశీ విశాల్ ఈ సినిమాను డైరెక్ట్ చేస్తారు. ఈ చిత్రానికి సంబంధించిన పూర్తి వివరాలను త్వరలోనే ప్రకటిస్తారు.

సంపూర్ణమైన వినోదంతో లవర్స్ డే



వింక్ గర్ల్ ప్రియా ప్రకాశ్ వారియర్, రోషన్ నటించిన 'లవర్స్ డే' చిత్రం ప్రేమికుల దినోత్సవం సందర్భంగా ఫిబ్రవరి 14న విడుదలకానుంది. తెలుగు,మలయాళం, కన్నడ, తమిళ భాషల్లో ఏక కాలంలో ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఒమర్ లులు దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని తెలుగులో నిర్మాతలు ఎ.గురురాజ్, సి.హెచ్.వినోద్ రెడ్డిలు సుఖీభవ సినిమా బ్యానర్‌పై అందిస్తున్నారు. ఈ సందర్భంగా నిర్మాతలు గురురాజ్, వినోద్ రెడ్డి మాట్లాడుతూ "ఇటీవల జరిగిన ఆడియో ఫంక్షన్‌కు స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్ అతిథిగా విచ్చేసినందుకు ఆయనకు ధన్యవాదాలు చెబుతున్నాను. ఆయన రాకతో మా సినిమాకు మరింత క్రేజ్ ఏర్పడింది. తెలుగులో ఈ సినిమాను సంపూర్ణమైన వినోదంతో అందించేందుకు ప్రీ ప్రొడక్షన్ పనులను క్వాలిటీతో రూపొందించాం. తెలుగులో ప్రియా వారియర్‌కు ఉమ (దర్శకుడు రేలంగి నరసింహారావు తమ్ముడి కూతురు), మరో ప్రధాన పాత్రను పోషించిన నూరిన్‌కు సింగర్ లిప్సిక డబ్బింగ్ చెప్పారు. ఈ చిత్రంలో మొత్తం ఎనిమిది పాటలున్నాయి. గీత రచయితలు చంద్రబోస్, చైతన్య ప్రసాద్, శివ గణేష్, శ్రీ సాయికిరణ్ మంచి సాహిత్యాన్ని అందించారు. ప్రేమికుల దినోత్సవం సందర్భంగా 'లవర్స్ డే' చిత్రాన్ని ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్నాం"అని అన్నారు. ప్రియా వారియర్, నూరిన్ షెరీఫ్, రోషన్, మాథ్యూ జోసఫ్, వైశాఖ్ పవనన్, మైఖేల్ యాన్ డేనియల్, దిల్ రూపా, హరీష్ పెరుమన్న నటించిన ఈ చిత్రానికి కెమెరాః శీను సిద్ధార్థ్, సంగీతంః షాన్ రెహమాన్, ఎడిటింగ్ః అచ్చు విజయన్, స్క్రీన్‌ప్లేః సారంగ్ జయప్రకాష్, లిజో పనాడా.

బ్లాక్ డ్రెస్‌లో మెరిసిపోతోంది



అందాల తార సమంత ప్రస్తుతం 'మజిలీ' చిత్రం షూటింగ్‌లో బిజీగా ఉంది. తన భర్త నాగచైతన్య హీరోగా చేస్తున్న ఈ చిత్రంలో ఆమె ఓ కథానాయికగా చేస్తోంది. మధ్య తరగతి కష్టాలు, భావోద్వేగాలతో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని దర్శకుడు శివ నిర్వాణ రూపొందిస్తున్నాడు. ఈ సినిమాతో పాటు కొరియన్ సినిమా 'మిస్ గ్రానీ' రీమేక్‌లో ప్రయోగాత్మక పాత్రలో నటించేందుకు సమంత సిద్ధమవుతోంది. 60 ఏళ్ల వృద్ధురాలు యువతిగా మారాలని కలగంటే ఏమవుతుంది? అన్నదే కాన్సెప్ట్. ఓవైపు షూటింగ్‌లతో బిజీగా ఉన్నప్పటికీ ఫొటోషూట్లకు సరిపడినంత సమయాన్ని కేటాయిస్తూ సామాజిక మాధ్యమాల్లో ఆ ఫొటోలను పోస్ట్ చేస్తోంది సమంత. తాజాగా బ్లాక్ అండ్ బ్లాక్ డిజైనర్ డ్రెస్‌లో సామ్ ఫొటో యువతరాన్ని ఆకట్టుకుంటోంది. బ్లాక్ డ్రెస్‌లో దేవకన్యలా మెరిసిపోతోంది ఈ బ్యూటీ. ఈ ఫొటోను ఇప్పటికే ఐదున్నర లక్షల మంది సామాజిక మాధ్యమాల్లో వీక్షించడం విశేషం.

రాహుల్ హాలీవుడ్ ఎంట్రీ

'అర్జున్ రెడ్డి' సినిమాలో హీరో విజయ్ దేవరకొండ స్నేహితుడి పాత్రలో నటించి ప్రేక్షకులను మెప్పించిన రాహుల్ రామకృష్ణ మంచి గుర్తింపు సంపాదించుకున్నాడు. ఆతర్వాత కమేడియన్ పాత్రలతో పాటు లీడ్ రోల్స్ కూడా చేస్తున్న రాహుల్ తాజాగా హాలీవుడ్ ఎంట్రీ ఇస్తున్నానంటూ అందరినీ ఆశ్చర్యపరిచాడు. ప్రదీప్ కాటసాని దర్శకత్వం వహిస్తూ నిర్మిస్తున్న 'సిల్క్ రోడ్' అనే సినిమాలో రాహుల్ రామకృష్ణ లీడ్ రోల్ పోషిస్తున్నాడు. దర్శకుడు ప్రదీప్‌కు ఇది డెబ్యూ చిత్రం. లాస్‌ఏంజిల్స్ నేపథ్యంలో సాగే ఈ సినిమా సైబర్ క్రైమ్, డ్రగ్స్ చుట్టూ తిరుగుతుందట. ఈ సినిమాలో రాహుల్ సీరియస్ పాత్రను పోషిస్తాడట. ఇక ఈ మూవీ తనకు డ్రీమ్ ప్రాజెక్ట్ అంటున్నాడు రాహల్ రామకృష్ణ. ఈ సినిమాను ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్స్‌కు పంపే విధంగా ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్‌తో తెరకెక్కిస్తారట.



సమకాలీన రాజకీయ అంశాలతో...



వైష్ణవి ఫిలింస్, ఆలూరి క్రియేషన్స్ పతాకాలపై అట్లూరి నారాయణరావు, ఆలూరి సాంబశివరావు సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం 'నేనే ముఖ్యమంత్రి'. దేవిప్రసాద్, వాయు తనయ్, శశి, సుచిత్ర ప్రధాన పాత్రల్లో మోహన్ రావిపాటి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం అన్ని కార్యక్రమాలను పూర్తి చేసుకొని ఈనెల 8న గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ సందర్భంగా నిర్మాత అట్లూరి నారాయణరావు మాట్లాడుతూ "మా చిత్రం ద్వారా సమకాలీన రాజకీయ అంశాల గురించి చర్చించాం. అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చే అంశాలతో పాటు అందరినీ ఆలోచింపచేసేలా సన్నివేశాలు, సంభాషణలు ఈ చిత్రంలో ఉంటాయి"అని అన్నారు. నిర్మాత ఆలూరి సాంబశివరావు మాట్లాడుతూ "నేటి సమాజంలోని రాజకీయ పరిస్థితులకు అద్దం పడుతూ ఈ చిత్రాన్ని నిర్మించాము. ఇప్పటికే విడుదలైన పాటలు, టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. ఈ సినిమాను ఈనెల 8న విడుదల చేస్తున్నాం"అని తెలిపారు. ఈ చిత్రానికి కెమెరాః కమలాకర్, సంగీతంః ఫణికళ్యాణ్, రచనా సహకారంః హిరణ్మయి, సత్య.

హార్రర్ నేపథ్యంలో 'అమావాస్య'



సచిన్ జోషి, నర్గీస్ ఫక్రీ కాంబినేషన్‌లో 'రాగిణి ఎంఎంఎస్' ఫేం భూషణ్ పటేల్ దర్శకత్వంలో రాబోతున్న చిత్రం 'అమావాస్య'. మోనా జస్బీర్ సింగ్, అలీ అస్గర్ అగా, నవనీత్ కౌర్ థిల్లాన్, వివన్ బతేనా ముఖ్య పాత్రలు పోషించిన ఈ చిత్రం విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ఏర్పాటైన విలేకరుల సమావేశంలో సచిన్ జోషి మాట్లాడుతూ "ఓ డిఫరెంట్ సినిమా చేయాలని ఎదురు చూస్తున్న సమయంలో దర్శకుడు భూషణ్ పటేల్ చెప్పిన 'అమావాస్య' కథ నచ్చి ఈ సినిమా చేశాను. నా గత సినిమాలకు పూర్తి భిన్నంగా ఉంటుంది ఈ చిత్రం. ఇది పూర్తిగా హార్రర్ నేపథ్యంలోనే సాగుతుంది. సినిమాలోని హార్రర్ ఎలిమెంట్స్ ప్రేక్షకులను థ్రిల్ చేస్తాయి. స్క్రీన్‌ప్లే కూడా చాలా బాగుంటుంది. సినిమాలో కనిపించే విఎఫ్ఎక్స్ వర్క్ చాలా కొత్తగా, వైవిధ్యంగా ఉంటుంది. అన్నింటికీ మించి ఇందులో ఆకట్టుకునే గొప్ప కథ ఉంది. ఈ సినిమాను హిందీతో పాటు తెలుగులోనూ తెరకెక్కించాము. రెండు భాషల్లోనూ మా సినిమా హిట్ అవుతుందని నమ్ముతున్నాము. ఈ చిత్రంలో నర్గీస్ ఫక్రీ చాలా బాగా చేసింది. తను హార్డ్ వర్కర్. దర్శకుడు భూషణ్ పటేల్ హార్రర్ ఫిల్మ్ స్పెషలిస్ట్. ఆయన ఇప్పటి వరకు తీసిన నాలుగు సినిమాలు హార్రర్ మూవీలే. ఇక ఇటీవల నేను రెండు కథలు విన్నాను. చాలా బాగున్నాయి. మా 'అమావాస్య' విడుదలైన తర్వాత ఏ సినిమా చేయాలో ఆలోచిస్తాను"అని అన్నారు.



రష్మిక మందన్న

తప్పుడు ప్రచారం చేస్తున్నారు

RASHMIKA

'గీత గోవిందం' చిత్రంతో రష్మిక మందన్న టాలీవుడ్ క్రేజీ హీరోయిన్ అయిపోయిన విషయం తెలిసిందే. టాలీవుడ్‌లోకి రాకముందు కన్నడ సినిమాలు చేసిన ఈ బ్యూటీ ప్రస్తుతం తెలుగు చిత్రాలకే ఎక్కువగా ప్రాధాన్యతనిస్తోంది. కన్నడ చిత్ర పరిశ్రమతో పోల్చితే టాలీవుడ్‌లో పారితోషికం డబుల్ ఉంటుంది. అందకే రష్మిక తెలుగు చిత్రాలకు ఎక్కువగా ప్రాధాన్యతనిస్తోందని అందరి అభిప్రాయం. అయితే హీరోయిన్‌గా కెరీర్‌ను ప్రసాదించిన కన్నడ సినీ పరిశ్రమను వదిలేయడంతో పాటు నిశ్చితార్థం కూడా చేసుకున్న అక్కడి వ్యక్తికి బ్రేకప్ చెప్పడంతో కన్నడ సినీ వర్గాల్లో, ప్రేక్షకుల్లో ఆగ్రహం ఉందని చాలా కాలంగా ప్రచారం జరుగుతోంది. తాజాగా ఈ విషయంపై స్పందించిన రష్మిక మాట్లాడుతూ "కన్నడ సినీ పరిశ్రమ నాపై కోపంగా ఉందని అంటే నేను నమ్మను. కొందరు నాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. టాలీవుడ్‌లో హీరోయిన్‌గా నాకు మంచి గుర్తింపు రావడంతో తెలుగు సినిమాలు చేస్తున్నాను"అని పేర్కొంది.

ఎట్టిపరిస్థితుల్లో మార్చిలోనే విడుదల చేస్తాం



బెనర్జీ, వెంకట్, ముమైత్‌ఖాన్, సంజీవ్ కుమార్, సుమా రంగనాథన్ కీలక పాత్రధారులుగా కె.టి. నాయక్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'దండుపాళ్యం 4'. వెంకట్ నిర్మించిన ఈ చిత్రం ప్రస్తుతం సెన్సార్ కార్యక్రమాల్లో ఉంది. మార్చిలో ఈ చిత్రాన్ని విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఇందులో ఏడు మంది గ్యాంగ్‌కు నాయకురాలిగా సుమా రంగనాథన్ నటించారు. హైదరాబాద్‌లో ఏర్పాటైన కార్యక్రమంలో నిర్మాత వెంకట్ మాట్లాడుతూ "సినిమా షూటింగ్, నిర్మాణానంతర కార్యక్రమాలన్నీ పూర్తిచేశాము. తాజాగా సెన్సార్‌కు వెళ్లింది మా చిత్రం. కంటెంట్ పరంగా సినిమాలో ఏదైనా సమస్య ఉంటే ఆ సన్నివేశాన్ని, డైలాగ్‌ను తొలగించడం జరుగుతుంది. అయితే మా సినిమాను చూసిన సెన్సార్ బోర్డు ఆఫీసర్ సినిమాలోని కొన్ని సీన్లను తొలగించాలి... లేదంటే రిజక్ట్ చేస్తామని చెప్పారు. ఆతర్వాత నేను ఈ సినిమాను సెన్సార్ చేయను. రివైజ్ కమిటీకి వెళ్లండని ఆయన చెప్పారు. ప్రస్తుతం నేను అదే పని మీద ఉన్నాను. రివైజ్ కమిటీనే కాదు ట్రిబ్యునల్.. అదీ కాక పోతే కోర్టుకు వెళ్లడానికి కూడా సిద్ధంగా ఉన్నాను. ఎట్టి పరిస్థితుల్లోనూ మార్చిలో ఈ చిత్రాన్ని విడుదల చేస్తాం"అని అన్నారు. దర్శకుడు కె.టి.నాయక్ మాట్లాడుతూ "ఇంతకన్నా క్రైమ్ సినిమాలు సెన్సార్ పూర్తి చేసుకొని థియేటర్లలో విజయవంతంగా ఆడాయి. మా సినిమాతో సెన్సార్ బోర్డుకు ఇబ్బంది ఏంటో అర్థం కావడం లేదు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా మార్చిలోనే సినిమాను విడుదల చేస్తాం"అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.రావు, ముత్యాల రాందాసు, బెనర్జీ తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ జోన్

నెక్, చికెన్ ధరలు రూపాయల్లో	
టోకు గుడ్లు	రూ. 395
రిటైల్ గుడ్డు	రూ. 4.55
ఫారమ్ కోడి	రూ. 80
డ్రెస్డ్ స్కిన్ చికెన్	రూ. 148
స్కిన్‌లెస్	రూ. 168

పింఛన్ పథకం ప్రచారాస్త్రమేనా?

- అటల్ పెన్షన్ యోజన లాగానే ఇదీ ప్రచారార్భాటమవుతుందా?
- కాలపరిమితి లేకపోవడం పెద్ద లోపం



న్యూఢిల్లీ: అసంఘటిత రంగంలోని కార్మికులు ప్రయోజనం కోసం కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ గురువారం తాత్కాలిక బడ్జెట్‌లో పింఛన్ పథకాన్ని ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ పథకం కింద కార్మికుడికి 60 ఏళ్లు నిడిన తర్వాత బతికున్నంత కాలం నెలకు రూ.3 వేలు పెన్షన్ వస్తుంది. 29 ఏళ్లు నిండిన కార్మికుడు నెలకు వ్ద రూపాయలు, 18 ఏళ్లు నిండిన కార్మికుడైతే నెలకు రూ.55 చొప్పున చెల్లించాల్సి ఉంటుందని, దీనివల్ల పది కోట్ల మంది ప్రయోజనం పొందుతారని పీయూష్ గోయల్ తన బడ్జెట్ ప్రసంగంలో తెలిపారు. అయితే పింఛను కోసం కార్మికుడు ఎంతకాలం పాటు తన వంతు భాగాన్ని చెల్లిస్తూ ఉండాలనే కాలపరిమితి లేకపోవడం ఈ పథకంలో పెద్ద లోపంగా కనిపిస్తోంది. మరో వైపు ఇది కొత్త పథకంగా ప్రభుత్వం పేర్కొంటున్నప్పటికీ 2015 మార్చిలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'అటల్ పెన్షన్' పథకానికి మరో రూపమే ఇదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అసంఘటిత రంగంలోని కార్మికుల కోసం ప్రవేశపెట్టిన అటల్ పెన్షన్ పథకంలో నెలవారీ కనీస పింఛన్‌ను వెయ్యి రూపాయలుగా, గరిష్ఠ పింఛన్‌ను అయిదు వేలుగా నిర్ణయించారు.పింఛన్ సొమ్ముక్రతిపదికన పింఛన్ పథకానికి లబ్ధిదారుడు ఎంత చెల్లిస్తాడో ఆ మొత్తంలోయాభై శాతాన్ని కేంద్ర ప్రభుత్వం చెల్లించాల్సి ఉంటుంది. అలా కార్మికుడి పేరిట వెయ్యి రూపాయలు జమయ్యేంత వరకు కేంద్రం తనవాటాను చెల్లించాల్సి ఉంటుంది. అయితే 2017 ఫిబ్రవరి నాటికి అటల్ పెన్షన్ పథకంకింద లబ్ధిదారులుగా నమోదైన కార్మికుల సంఖ్య 42.8 లక్షలు మాత్రమే. అంతేకాదు వీరిలో 48 శాతం మంది కనీస పింఛన్ అయిన వెయ్యి రూపాయలను ఎంచుకున్నట్లు 'పెన్షన్‌ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ' తెలియజేసింది. ఈ పథకానికి మోడీ ప్రభుత్వం కూడా పెద్దగా ప్రచారం కల్పించలేదు కూడా. ఇప్పుడు తీసుకొచ్చిన కొత్త పథకంలో అటల్ పెన్షన్ పథకాన్ని విలీనం చేస్తారా? లేక రెండు పథకాలను కొనసాగిస్తారా? అన్న విషయంలో ప్రభుత్వంనుంచి ఎలాంటి స్పష్టత లేదు. కార్మికులు పింఛన్ కోసం తమ వంతు వాటా చెల్లించే పథకాలు యూరప్ దేశాల్లో విజయవంతమైనాయి కానీ ఏ వర్ధమాన దేశాల్లోను విజయవంతం కాలేదు. కారణం ఇక్కడ కార్మికుల జీతాలు తక్కువగా ఉండడమే. ఎప్పుడో వచ్చే పెన్షన్ కోసం, అప్పటివరకు బతికి ఉంటామో లేదన్న సంశయంతో అన్నేళ్లపాటు నెలకు వంద రూపాయలు చెల్లించలేని మనస్తత్వం ఉన్న వాళ్లు, ఆర్థిక స్థోమతు లేని వారే భారత కార్మిక రంగంలో ఎక్కువ. నెలకు 15 వేల రూపాయల జీతం వచ్చే కార్మికులు మాత్రమే ఈ పథకానికి అర్హులు కావడం గమనార్హం. 30– 40 ఏళ్ల పాటు నెలకు వంద రూపాయల చొప్పున చెల్లిస్తే అప్పుడు ఇచ్చే మూడు వేల రూపాయల అసలు విలువ ఎంత ఉంటుందనేది పెద్ద ప్రశ్న. ఉదాహరణకు 1970 దశకంలో నూరు పైసలుగా ఉన్న రూపాయి విలువ ఇప్పుడు ఎంత ఉందో ఎవరికైనా తెలుసా? కనీసం ప్రభుత్వం ఎప్పుడైనా చెప్పిందా? అప్పుడు వచ్చే రూ.3 వేలు కనీసం కాఫీ, టిఫిన్‌కు కూడా సరిపోక పోవచ్చు. అలాంటప్పుడు పదికోట్ల మంది ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతారని ప్రభుత్వం ఎలా లెక్క కట్టిందో ఆ దేవుడికే ఎరుక. అయినా ఎన్నికల ముందు ప్రకటించే పథకాలకు ప్రచారం కావాలి కానీ, జనానికి కలిగే ప్రయోజనం గురించి అధికారంలో ఉన్న వాళ్లకు అక్కరలేదు కదా?

ఎస్‌బిఐ నికర లాభం రూ.4,709 కోట్లు



ముంబయి: దేశీయ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్‌బిఐ) ఈ ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో రూ.4,709 కోట్ల నికర లాభం ఆర్జించింది.గత ఆర్థిక సంవత్సరం ఇదే సమయంలో రూ.1,887 కోట్ల నికర నష్టం వచ్చినట్లు ఎస్‌బిఐ తెలిపింది. కేటాయింపులు తగ్గడం, రుణ నాణ్యత మెరుగుపడ్డం వల్ల నికర లాభం భారీగా పెరిగిందని ఎస్‌బిఐ చైర్మన్ రజనీశ్‌కుమార్ వెల్లడించారు. మొత్త ఆదాయం రూ.74,191 కోట్లనుంచి రూ.84,350 కోట్లకు పెరిగిందని ఆయన చెప్పారు. స్టాండలోన్‌పరంగా చూస్తే గత ఏడాది మూడో త్రైమాసికంలో రూ.2,416 కోట్లుగా ఉన్న నికర లాభం ఇప్పుడు రూ.3,955 కోట్లకు పెరిగిందని ఆయన వివరించారు. నికర వడ్డీ ఆదాయం 21 శాతం పెరిగి రూ.22,691 కోట్లకు చేరుకున్నట్లు తెలిపారు. దీనితో నికర వడ్డీ మార్జిన్ 2.67 శాతంనుంచి 2.92 శాతానికి చేరిందని తెలిపారు. ఈ త్రైమాసికంలో నికర లాభం, వ్యాపార వృద్ధి, రుణ నాణ్యత ..ఇలా అన్ని రంగాల్లోను అద్భుతమైన పనితీరును కనబరిచామని రజనీశ్‌కుమార్ తెలిపారు.

ఆర్‌కామ్‌పై దివాలా పరిష్కార చర్యలు?

Reliance Communications
Anil Dhirubhai Ambani Group

న్యూఢిల్లీ : రిలయన్స్ కమ్యూనికేషన్స్(ఆర్‌కామ్) అధినేత అనిల్ అంబానీ రుణాలు చెల్లించలేక చేతులెత్తేశారు. దాంతో జాతీయ కంపెనీల చట్టం ట్రిబ్యునల్ (ఎన్‌సిఎల్‌టి) ద్వారానే సంస్థ రుణాలను పరిష్కరించుకోవాలని కంపెనీ బోర్డు నిర్ణయానికి వచ్చిందని ఆర్‌కామ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేసింది. ఆర్‌కామ్ తన స్పెక్ట్రమ్‌ను అనిల్ సోదరుడైన ముకేష్ అంబానీకి చెందిన కంపెనీ రిలయన్స్ జియోకు విక్రయించడంలో విఫలమైంది. ఆ ఒప్పందం గనుక పూర్తయి ఉంటే కంపెనీకి ఉన్న రూ.46 వేల కోట్ల రుణభారంలో చాలావరకు తగ్గి ఉండేది. అంతేకాకుండా దివాలా గండం కూడా తప్పేది. గతంలో ఆర్‌కామ్‌కు సేవలందించిన స్వీడన్ కంపెనీ ఎరిక్సన్ తన బకాయిలను రాబట్టుకునేందుకు ఎన్‌సిఎల్‌టిని ఆశ్రయించింది.ఆర్‌కామ్‌పై దివాలా పరిష్కార చర్యలు చేపట్టాలని ట్రిబ్యునల్‌ను కోరింది.అయితే ఎరిక్సన్ బకాయిలను తీర్చేందుకు ఆర్‌కామ్‌కు ట్రిబ్యునల్ కొంత సమ యం ఇచ్చింది. అయినప్పటికీ కంపెనీ ఆ అప్పు తీర్చలేకపోయింది.ఈ నేపథ్యంలో సంస్థ రుణాలపై సమీక్ష జరిపిన బోర్డు దివాలా చర్యల ద్వారానే సమస్యను పరిష్కరించుకోవాలనే నిర్ణయానికి వచ్చింది.

అదిరిపోయే ఫీచర్లతో ఒప్పో కె1ఫోన్



న్యూఢిల్లీ: తన కస్టమర్లను ఆకట్టుకునేందుకు చైనాకు చెందిన ప్రముఖ మొబైల్ తయారీ కంపెనీ ఒప్పో మరో కొత్త స్మార్ట్ ఫోన్‌లను మార్కెట్లోకి విడుదల చేస్తోంది. ఫిబ్రవరి 6న భారతీయ మార్కెట్లో ఒప్పో కె1 స్మార్ట్ ఫోన్‌ను ప్రవేశపెడుతున్నట్లు ఆ కంపెనీ తెలిపింది. ఈ ఫోన్ ప్రాంభ ధర రూ.17,000తో మొదలవుతుందని తెలిపింది. స్నాప్ డ్రాగన్ 660,6 జిబి ర్యామ్, 25మెగా పిక్సెల్ సెల్ఫీ కెమెరా,6.4 అంగుళాల పూర్తిస్థాయిలో హెచ్‌డి డిస్‌ప్లే,ఆండ్రాయిడ్ 8.1 ఓరియో, డ్యూయల్ కెమెరా సెటప్‌తో పాటుగా,16 మెగా పిక్సెల్ ప్రైమరీ సెన్సార్ కెమెరా,64 జిబి స్టోరేజి,మైక్రో ఎస్‌డి కార్డు 256 జిబి వరకు,4జి వివోఎల్‌టిఇ,వైఫై 802.11, బ్లూటూత్ 5.0,త్రీడీ గ్లాస్, 3,600ఎంఏహెచ్ బ్యాటరీ దీనిలో ఉంటాయి.గత సంవత్సరం చైనా మార్కెట్లో ఒప్పో కె1 స్మార్ట్‌ఫోన్‌ను విడుదల చేసింది.

దేవాస్ మల్టీమీడియాపై రూ.1585 కోట్ల జరిమానా

న్యూఢిల్లీ: దేవాస్ మల్టీ మీడియా సంస్థ, దాని డైరెక్టర్లు విదేశీ పెట్టుబడులు నిర్వహణ చట్ట(ఫెమా) నిబంధనలు ఉల్లఘించి అక్రమంగా రూ.579 కోట్ల విదేశీ పెట్టుబడులను అందుకున్నారని ఫెమా అడ్జుడికేటింగ్ అథారిటీ పేర్కొంటూ, ఆ సంస్థ, దాని డైరెక్టర్లు, విదేశీ పెట్టుబడిదారులపై రూ1585.08 జరిమానా విధించింది. ఆంత్రిక్స్–దేవాస్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ జరిపిన దర్యాప్తు ఆధారంగా అథారిటీ ఈ మేరకు నిర్ణయానికి వచ్చింది.

బులియన్



బంగారం ధర

నగరం	ధర (రూ / 10 గ్రాములు)		
	22 క్యారట్	24 క్యారట్	మార్పు(%)
చెన్నై	31940	34160.43	0.82%
ముంబై	32490	34748.66	0%
ఢిల్లీ	32600	34866.31	0.77%
కోల్‌కతా	32870	35155.08	0.46%
కేరళ	30900	33048.13	0%
బెంగళూరు	31300	33475.94	0.32%
హైదరాబాద్	31940	34160.43	0.98%
గల్ఫ్	140.25	150.00	0.33%

వెండి ధర (రూ./ కిలో)

చెన్నై	₹ 42241.00
ముంబై	₹ 42241.00
ఢిల్లీ	₹ 42241.00
కోల్‌కతా	₹ 42241.00
హైదరాబాద్	₹ 42241.00



జనవరి జిఎస్‌టి వసూళ్లు
రూ.1.02 లక్షల కోట్లు

పన్ను అమలు తర్వాత ఇది మూడో సారి



న్యూఢిల్లీ: ఈ ఏడాది తొలి నెలలో వస్తు సేవల పన్ను(జిఎస్‌టి) వసూళ్లు లక్ష కోట్లను దాటాయి.2018 డిసెంబర్ నెలలో జిఎస్‌టి వసూళ్లు రూ.94,725 కోట్లుగా ఉండగా, గత నెలలో ఇవి రూ.1,02,503 కోట్లకు చేరాయని ఆర్థిక శాఖ శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. కాగా 2018 జనవరిలో వసూలైన రూ.89,825 కోట్ల జిఎస్‌టితో పోలిస్తే ఇప్పుడు వసూళ్లు గణనీయంగా పెరిగాయి. కాగా గత ఏడాది డిసెంబర్ నాటికి రిటర్న్‌లు దాఖలు చేసిన వారి సంఖ్య 73.3 లక్షలకు చేరుకుంది.' 2019 జనవరిలో జిఎస్‌టి వసూళ్లు రూ.1.02 లక్షల కోట్లుగా ఉన్నాయి. ఇందులో సెంట్రల్ జిఎస్‌టి రూ.17,763 కోట్లు కాగా, రాష్ట్రజిఎస్‌టి(ఎస్‌జిఎస్‌టి) రూ.24,826 కోట్లు, ఇంటిగ్రేటెడ్ జిఎస్‌టి రూ.51,225 కోట్లు సెస్ రూ.8,690 కోట్లుగా ఉంది' ఆర్థిక శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. 2017 జూలై 1న జిఎస్‌టి అమలులోకి వచ్చిన తర్వాత జిఎస్‌టి వసూళ్లు లక్ష కోట్లను దాటడం ఇది మూడో సారి. ఇంతకు ముందు గత ఏడాది ఏప్రిల్, అక్టోబర్‌లో కూడా జిఎస్‌టి వసూళ్లు లక్ష కోట్లను దాటాయి. 2018 ఏప్రిల్‌లో జిఎస్‌ఇ వసూళ్లు రూ.1.03 కోట్లుగా ఉండగా, అక్టోబర్‌లో రూ.1,00,710 కోట్లుగా ఉన్నాయి. కాగా గత ఏడాది ఏప్రిల్ తర్వాత జిఎస్‌టి వసూళ్లు అత్యధికంగా వసూలుయింది ఇప్పుడే కావడం గమనార్హం. కాగా, రెగ్యులర్ సెటిల్‌మెంట్‌లో భాగంగా ప్రభుత్వం సిజిఎస్‌టికి రూ.18,344 కోట్లు, ఎస్‌జిఎస్‌టి కోసం రూ.14,677 కోట్లు పరిష్కారాల కింద చెల్లింపులు జరిపింది.

కొచ్చర్ పతనమే అందుకు నిదర్శనం

దేశీయ బ్యాంకుల్లో పాలన అస్తవ్యస్తంపై ఎస్‌అండ్‌పి



ముంబయి: దేశీయ బ్యాంకుల్లో పరిపాలనా యంత్రాంగం అస్తవ్యస్తంగా ఉందనడానికి ఐసిఐసిఐ బ్యాంక్ మాజీ సిఇఓ చందా కొచ్చర్ పతనమే ఉదాహరణ అని అంతర్జాతీయ రేటింగ్ సంస్థ స్టాండర్డ్ అండ్ పూర్స్(ఎస్‌అండ్‌పి) వెల్లడించింది. 'చందా కొచ్చర్ విషయంలో తాజాగా చోటు చేసుకున్న పరిణామాలు, ఆమెపై బ్యాంక్ బోర్డులో మారిన అభిప్రాయాలు దేశీయ బ్యాంకుల్లో బలహీన యంత్రాంగం, పారదర్శకత కొరవడిందనడానికి ఉదాహరణ 'అని ఆ రేటింగ్ సంస్థ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపింది. దేశంలోనే ఒక బ్యాంకు సిఇఓగా ఎంపికయిన తొలి మహిళగా చందాకొచ్చర్ పేరు ప్రఖ్యాతులు పొందారు. నిబంధనలు ఉల్లంఘించారంటూ ఆమె మీద ఆరోపణలు వచ్చినా .. 2016, 2018లో ఐసిఐసిఐ బ్యాంక్ బోర్డు ఆమెకు వెన్నుదన్నుగా నిలిచింది. ఇప్పుడు అదే బోర్డు నుంచి వచ్చిన వ్యతిరేకత కార్పొరేట్ రంగంలో ఉన్న బోర్డులపై దృష్టి సారించాల్సిన ఆవశ్యకతను ఎత్తి చూపిస్తున్నాయని ఆ సంస్థ వెల్లడించింది. కొచ్చర్‌కు ఇచ్చిన బోనస్‌లను వెనక్కి తీసుకోవాలన్న బోర్డు నిర్ణయాన్ని రేటింగ్ సంస్థ స్వాగతించింది. 'కారణం రీత్యా తొలగింపుగా కొచ్చర్ రాజీనామాను పరిగణిస్తున్నామని ఐసిఐసిఐ బ్యాంక్ డైరెక్టర్ల బోర్డు గత బుధవారం ఒక ప్రకటనలో వెల్లడించిన విషయం తెలిసిందే. రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ బిఎస్ శ్రీకృష్ణ నేతృత్వంలో ర్పాటైన అంతర్గత దర్యాప్తు కమిటీ చందాకొచ్చర్ నిబంధనల ఉల్లంఘనకు పాల్పడినట్లు వెల్లడించిన తర్వాత బోర్డు ఆ ప్రకటన చేసింది. కాగా, బోర్డు ప్రకటన తనను షాక్‌కు గురి చేసిందని, తీవ్ర నిరాశకు గురి చేసిందని కొచ్చర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే కేంద్ర దర్యాప్తు సంస్థ(సిబిఐ) ఆమె మీద కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. వీడియోకాన్ సంస్థకు రుణాలు మంజేరు చేసే విషయంలో కొచ్చర్ క్విడ్ ప్రోకు పాల్పడ్డారన్న ఆరోపణల నేపథ్యంలో ఆమె తన పదవిని కోల్పోవలసి వచ్చిన విషయం తెలిసిందే.



న్యూఢిల్లీలోని ఫిక్కీ కార్యాలయంలో శనివారం భారత్‌లో మధ్యవర్తిత్వం బలోపేతంపై జరిగిన సదస్సులో మాట్లాడుతున్న సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ దీపక్ గుప్తా

వొడాఫోన్ కొత్త ఆఫర్

vodafone

న్యూఢిల్లీ: తన వినియోగదారులను ఆకట్టుకోవడానికి బ్రిటీష్ మల్టీనేషనల్ కమ్యూనికేషన్ కంపెనీ వొడాఫోన్ మరో కొత్త ఆఫర్‌ను ప్రకటించింది. రూ.50,రూ.100, రూ.500 రీచార్జ్ ప్లాన్‌లను ప్రవేశపెట్టింది. వొడాఫోన్ సైట్, వొడాఫోన్ యాప్‌ద్వారా ఈ ప్లాన్‌లను రీచార్జ్ చేసుకోవచ్చని కంపెనీ తెలిపింది. రూ.50 ప్లాన్‌తో రీచార్జ్ చేసుకుంటే 39.37 రూపాయల టాక్‌టైమ్,రూ.100తో రీచార్జ్ చేసుకుంటే ఫుల్ టాక్‌టైమ్ 28 రోజుల వరకు కాలపరిమితి ఉంటుంది. రూ.500తో రీచార్జ్ చేసుకుంటే ఫుల్ టాక్‌టైమ్ 84 రోజులవరకు కాలపరిమితి ఉంటుంది. రూ.1699తో రీచార్జ్ చేసుకుంటే 365 రోజులవరకు కాలపరిమితి ఉంటుంది.

అమెజాన్‌లో ఆ వస్తువులు ఇక దొరకవు

- కొత్త నిబంధనల కారణంగా వెబ్‌సైట్ నుంచి పలు వస్తువుల తొలగింపు
- భారీగా పతనమైన అమెజాన్, వాల్‌మార్ట్ మార్కెట్ విలువ



న్యూఢిల్లీ: ఇ –కామర్స్ దిగ్గజం అమెజాన్ భారత్‌లోని తన వెబ్‌సైట్‌లో భారీగా మార్పులు చేసింది. పలు వస్తువులను తన వెబ్‌సైట్‌నుంచి తొలగించింది. వీటిలో అమెజాన్ ఎకో స్పీకర్లు, బ్యాటరీలు, ఫ్లోర్ క్లీనర్లు తదితర వస్తువులున్నాయి.ఇ–కామర్స్‌కు సంబంధించిన కొత్త నిబంధనలు శుక్రవారంనుంచి భారత్‌లో అమలులోకి వచ్చిన నేపథ్యంలో అమెజాన్ ఈ మార్పులు చేసింది.గురువారం రాత్రినుంచే వెబ్‌సైట్‌లోంచి పలు వస్తువులను తొలగించడం ప్రాంభమైందని ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న అమెజాన్ ప్రతినిధి ఒకరు చెప్పారు. డెడ్‌లైన్ లోపల నిబంధనలకనుగుణంగా వెబ్‌సైట్‌లో వస్తువులను తొలగించడం పూర్తి చేసినట్లు ఆ ప్రతినిధి చెప్పారు. వినియోగదారులు ఇబ్బందులకు గురయినా తమకు వేరే మార్గం లేదని కూడా ఆ ప్రతినిధి స్పష్టం చేశారు. గత డిసెంబర్‌లో ఇ–కామర్స్ రంగానికి సంబంధించి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల నిబంధనలను కేంద్రం మార్చింది. దేశీయ వ్యాపారుల ప్రయోజనాలను కాపాడే విధంగా నిబంధలను మార్చింది. ఈ మార్పుల ప్రభావం అమెజాన్‌తో పాటుగా వాల్‌మార్ట్‌లాంటి అంతర్జాతీయ వాణిజ్య సంస్థలపైనా పడింది. కొత్త ఇ–కామర్స్ నిబంధనల ప్రకారం తమకు వాటాలున్న సంస్థల ఉత్పత్తులను ఆన్‌లైన్‌లో అమ్మరాదు.

అలాగే ఆయా వస్తువుల అమ్మకాల కోసం ప్రత్యేకమైన (ఎక్స్‌క్లూజివ్) ఒప్పందాలను కూడా చేసుకోరాదు. దీంతో క్లౌడ్‌టూల్‌లాంటి విక్రేతల ఉత్పత్తులను అమెజాన్ తన వెబ్‌సైట్‌నుంచి తొలగించింది. ఈ కొత్త నిబంధనలు అమలులోకి రాకుండా చూడడానికి అమెజాన్, వాల్‌మార్ట్‌లు ఒత్తిడి తీసుకువచ్చినా ఫలించలేదు. కొత్త నిబంధనలు అమలులోకి వచ్చిన తర్వాత ఈ రెండు కంపెనీల మార్కెట్ విలువ శుక్రవారం 50 బిలియన్ డాలర్ల మేర పడిపోయింది. మరో ఆన్‌లైన్ మార్కెటింగ్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్‌లో వాల్‌మార్ట్‌కు 77 శాతం వాటా ఉన్న విషయం తెలిపిందే. శుక్రవారం న్యూయార్క్ స్టాక్ ఎక్స్‌చేంజిలో ఈ కంపెనీల షేర్లు 5 శాతానికి పైగా పడిపోయాయి.



యువకులతో రాహుల్ ఇష్టాగోష్ఠి

భోంచేస్తూ ఆలోచనల కలబోత

న్యూఢిల్లీ: దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఏడుగురు యువ విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీతో కలిసి భోంచేస్తూ తమ ఆలోచనల్ని ఆయనతో పాలుపంచుకునే అద్భుతమైన అవకాశం లభించింది. కాంగ్రెస్ అధినేతతో కలిసి చైనీస్ వంటకాల్ని ఆస్వాదిస్తూ, ప్రజల జీవితాల్ని మెరుగుపరిచేందుకు తమ ఆలోచనల్ని కూడా వారు ఆయనతో పంచుకున్నారు. ఆ ఏడుగురు యువకుల ఐడియాల్లో కొన్నింటిని పార్టీ మేనిఫెస్టోలో చేర్చవచ్చని కూడా రాహుల్ వారికి హామీ ఇచ్చినట్టు తెలుస్తోంది. కాంగ్రెస్ మేనిఫెస్టోని అంధులకు ఉపయోగకరమైన బ్రెయిలీలో రూపొందించడం, లింగభేదానికి అతీతంగా మరుగుదొడ్ల నిర్మాణం, విద్యావ్యవస్థలో అసమానతల్ని తొలగించేందుకు చర్యలు, సమాజంలో కులవివక్ష వంటి ఎన్నో వైరుధ్యమైన అంశాలపై వారు రాహుల్‌గాంధీతో స్వేచ్ఛగా, స్నేహపూర్వకంగా మాట్లాడారు. లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తుండడంతో ప్రజలకు దగ్గరయ్యేందుకు రాహుల్‌గాంధీ 'అపనీ బాత్ రాహుల్ కె సాథ్' కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఢిల్లీ, అసోమ్, మహారాష్ట్ర, కేరళ, ఉత్తరప్రదేశ్ నుంచి వచ్చిన యువకులతో రాహుల్ మొదటిసారి ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. వారి ఆలోచనల్ని పంచుకున్నారు. రాబోయే రోజుల్లో రాహుల్ విద్యార్థులతో మరిన్ని సమావేశాలు నిర్వహించే ఆలోచనలో ఉన్నారు.

నేడు బిజెపి సన్నాహక సమావేశం

మన తెలంగాణ/హైదరాబాద్ : పార్లమెంట్ ఎన్నికల కోసం తెలంగాణ బిజెపి రాష్ట్ర శాఖ సమాయత్తమవుతోంది. ఇందులో భాగంగా ప్రారంభ సమావేశాన్ని ఆదివారం నాంపల్లిలోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసింది. పార్టీ రాష్ట్ర ఎన్నికల ఇన్‌ఛార్జీ (పార్టీ వ్యవహారాల ఇన్‌ఛార్జి) అరవింద్ లింబావళి ఈ సమావేశానికి ప్రత్యేకంగా హాజరవుతున్నారు. పార్లమెంట్ ఎన్నికల కోసం పార్టీ జాతీయ నాయకత్వం ఆయనను తెలంగాణ బిజెపి ఎన్నికల ఇన్‌చార్జిగా ఇటీవల నియమించడంతో తొలిసారి ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నారు. మరో రెండు నెలల్లో రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, అభ్యర్థుల ఎంపిక, ప్రచార శైలి, ఏయే అంశాలపై ప్రజల్లోకి వెళ్ళాలి, ఎలాంటి ప్రణాళిక రూపొందించాలి, ఓటర్లకు చేరువవ్వడం ఎలా తదితర అంశాలపై చర్చించేందుకుగానూ సన్నాహక సమావేశాన్ని నిర్వహిస్తున్నారు. రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ సమావేశంలో జరిగిన తప్పులను దృష్టిలో పెట్టుకుని పార్లమెంటు ఎన్నికల్లో అవి పునరావృతం కాకుండా పటిష్టమైన వ్యూహాలను రూపొందించడం కోసం సన్నాహక సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఈ సమావేశానికి పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మ ణ్ అధ్యక్షత వహించనున్నారు.

ప్రజల కోసం పనిచేసిన వారిని మరువలేం

రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ



మన తెలంగాణ/హైదారాబాద్ : ప్రజల కోసం పనిచేసినవారిని మరిచిపోలేమని, ప్రజల కోసం పనిచేయడంలో మించిన ఆనందం ఎందులోనూ ఉండదని రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ అన్నారు. మాసబ్‌ట్యాంక్‌లోని మీడియా అకాడమీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ సభ్యులు జూలూరి గౌరిశంకర్ సంపాదకత్వంలో ప్రముఖ విద్యావేత్త వైవి రెడ్డిపై వెలువరించిన 'నిలువెత్తు పాఠం' పుస్తకాన్ని అల్లం నారాయణ శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అల్లం నారాయణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం, నల్గొండ, కోదాడ ఎపి రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీ నాగార్జున సాగర్‌లో ప్రిన్సిపల్‌గా పనిచేసిన ఆయన అనేక మంది విద్యార్థులను తీర్చిదిద్దారన్నారు. చైతన్యవంతమైన తెలంగాణ నేలతో కళాశాలలను తీర్చిదిద్దే కర్తవ్యంలో వైవి రెడ్డి తన వంతు కర్తవ్యాన్ని నిర్వర్తించారని అన్నారు. పుస్తకావిష్కరణ కార్యక్రమంలో బిసి కమిషన్ సభ్యులు జూలూరి గౌరీ శంకర్, డాక్టర్ అంజనేయగౌడ్, మేనేజర్ లక్ష్మ ణ్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ప్రాక్టికల్‌కు 46,949 మంది హాజరు

మన తెలంగాణ/హైదరాబాద్ : ఇంటర్మీడియేట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు కొనసాగుతున్న ప్రాక్టికల్ పరీక్షల్లో రెండవ రోజైన శనివారం 386 పరీక్షా కేంద్రాలలో 46,949 మంది విద్యార్థులు హాజరయ్యారు. తనిఖీ అధికారుల పర్యవేక్షణలో ప్రయోగ పరీక్షలు సాఫీగా జరిగాయని, ఎక్కడా అవాంఛనీయ ఘటనలు జరగలేదని ఇంటర్ బోర్డు కార్యదర్శి ఒక ప్రకటనలో తెలిపారు.

గవర్నర్‌ను కలిసిన వర్శిటీ వైస్ చాన్స్‌లర్లు

మన తెలంగాణ/హైదరాబాద్ : రాష్ట్ర గవర్నర్ నరసింహన్‌ను డాక్టర్ బిఆర్ అంబేద్కర్, కాళోజీ నారాయణరావు యూనివర్శిటీల వైస్ చాన్స్‌లర్లు శనివారం రాజ్‌భవన్‌కు వెళ్ళి కలిశారు. వివిధ అంశాలపై వీరు చర్చించుకున్నారు. గవర్నర్‌తో జరిగిన ఈ భేటీ మర్యాదపూర్వకమైనదేనని, ఎలాంటి ప్రత్యేక ప్రాధాన్యత లేదని రాజ్‌భవన్ వర్గాలు తెలిపాయి.

తెలంగాణను కేంద్రం విస్మరించింది

టిఆర్‌ఎస్ నాయకులు గట్టు, గెల్లు

మన తెలంగాణ/హైదరాబాద్: కేంద్రం ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ రానున్న సాధారణ ఎన్నికల్లో ఓట్ల కోసం మోడి చేసిన నాటకమని టిఆర్‌ఎస్ నాయకులు గట్టు రామచందరరావు, కిషన్‌రెడ్డి, విద్యార్థి విభాగం అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ తీవ్రంగా దుయ్యబట్టారు. శనివారం టిఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణలో అమలవుతున్న 'రైతుబంధు' పథకాన్ని పూర్తి స్థాయిలో కాపీకొట్టడం కూడా కేంద్రానికి సరిగా రాలేదని విమర్శించారు. దేశానికి అన్నం పెడుతున్న రైతులకు కేంద్రం బిచ్చమేసినట్లు సంవత్సరానికి ఆరు వేల రూపాయలు ఇస్తామనడం విచారకరమన్నారు. తెలంగాణ ప్రయోజనాలను కేంద్రం విస్మరిస్తూ బడ్జెట్‌ను ప్రవేశపెట్టిందని దుయ్యబట్టారు. తెలంగాణకు ఏ కొత్త ప్రాజెక్టును కూడా కేంద్రం ప్రకటించలేకపోవడాన్ని తప్పుబట్టారు. కాళేశ్వరం, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ ఊసే కేంద్రబడ్జెట్‌లో లేకపోవడం బాధాకరమన్నారు. అవగాహన లేకుండా కేంద్రం బడ్జెట్ రూపొందించిందని విమర్శించారు. బడ్జెట్ ప్రవేశపెట్టేముందు ప్రధాని మోడి తెలంగాణ సిఎం కెసిఆర్ సలహా తీసుకుని ఉంటే బాగుండేదనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. తాత్కాలిక తాయిలాలు ప్రజలకు ప్రయోజనం చేకూర్చవనే అంశాన్ని కేంద్రం గుర్తించాలన్నారు. ప్రైవేటు విద్యావ్యవస్థకు ధీటుగా ప్రభుత్వ విద్యారంగాన్ని తీర్చిదిద్దాల్సిన కేంద్రం ఆ తరహాలో ఎలాంటి ప్రయత్నమూ చేయలేదన్నారు. దేశంలో ఉన్న 700 విశ్వవిద్యాలయాల ప్రయోజనాలను కేంద్రం విస్మరించిందని ఆరోపించారు. నిరుద్యోగులను, రైతులను నిండా ముంచిన మోసపూరిత బడ్జెట్‌ను కేంద్రం ప్రవేశపెట్టిందని తీవ్రంగా నిందించారు.



రాష్ట్రపతి భవన్ వికసించిన పుష్పాలతో కళకళలాడుతోంది. ఈ నెల 6 నుంచి సందర్శకులను అనుమతిస్తారు.

బాధితులుగా గుర్తించండి

భారతీయ విద్యార్థుల నిర్బంధంపై అమెరికా ఎంబసీకి భారత్ దౌత్య పిటిషన్



న్యూఢిల్లీ : అమెరికాలో భారతీయ విద్యార్థుల నిర్బంధంపై భారతదేశం తీవ్రంగా స్పందించింది. ఇక్కడి అమెరికా ఎంబసీకి దీనిపై దౌత్య పిటిషన్‌ను (డిమార్చ్) పంపించింది. నకిలీ విశ్వవిద్యాలయాలలో ప్రవేశాల పేరిట అమెరికాను ఇప్పుడు స్టే స్కామ్ కుదిపేస్తోంది. ఈ దశలో వందలాది మంది భారతీయ విద్యార్థులను అక్కడి ఇమిగ్రేషన్ అధికారులు అరెస్టు చేశారు. పలువురిని తిప్పి పంపించేందుకు రంగం సిద్ధం అయింది. అమెరికా రాయబార కార్యాలయానికి పంపించిన పిటిషన్‌లో పలు కీలక అంశాలను ప్రస్తావించారు. అక్రమ వర్శిటీలో చేరేందుకు ఆకర్షితులు అయిన విద్యార్థులు అక్కడ మోసపోయినట్లుగా తాము భావిస్తున్నట్లు భారతదేశం తెలియచేసింది. వారికి ప్రవేశాలను కల్పించిన రిక్రూటర్లకు భిన్నంగా ఈ విద్యార్థులను పరిగణించాల్సి ఉంటుందని ఈ దౌత్యపిటిషన్‌లో తెలిపారు. మోసానికి గురి అయిన వారిగా ఈ విద్యార్థులను పరిగణించి, వారి పట్ల తగు విధంగా వ్యవహరించాల్సి ఉందని తెలిపారు. ఈ దశలో భారత విదేశాంగ మంత్రిత్వశాఖ తరఫున శనివారం ప్రకటన వెలువడింది. తాము అక్కడి పరిస్థితిని జాగ్రత్తగా గమనిస్తున్నట్లు ఇందులో తెలిపారు. విద్యార్థుల నిర్బంధంతో తలెత్తిన ఆందోళనను తాము పరిశీలిస్తున్నట్లు, అన్ని విధాలుగా త్వరితగతిన చర్యలకు యత్నిస్తున్నట్లు వెల్లడించారు. 130మంది విద్యార్థులను అమెరికా అధికారులు అరెస్టు చేశారు. అమెరికాలోనే ఉండిపోవడానికి వీలుగా విద్యార్థి వీసాలు పొందేందుకు ఈ విద్యార్థులు నకిలీ వర్శిటీలో ప్రవేశాలు పొందినట్లు ఆరోపణలు వెలువడ్డాయి. దళారీల ప్రలోభాలు, తమ అమెరికన్ కల నెరవేరుతుందనే ఆశతోనే విద్యార్థులు అక్రమ రీతిలో చదువుకోవల్సిన అవసరం లేని డిగ్రీలలో చేరినట్లు అక్కడి అధికారులు అభియోగాలు మోపారు. తమ పిల్లలు ఇప్పుడు అమెరికాలో అరెస్టు కావడంతో వారి గురించి ఇక్కడి తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు. అక్రమ ఉనికికి జరిగిన ప్రక్రియలో చిక్కుపడ్డ విద్యార్థులలో అత్యధికంగా భారతీయ విద్యార్థులే ఉన్నారు. అరెస్టు అయిన విద్యార్థులకు తగు న్యాయసాయం అందించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నట్లు విదేశాంగ మంత్రిత్వశాఖ తెలిపింది. ప్రస్తుతం విద్యార్థులు అక్కడి నిర్బంధంలో ఉన్నారు. వారి గౌరవం, వారి బాగోగుల గురించి పట్టించుకుంటామని, వారిని అన్ని విధాలుగా ఆదుకుంటామని ఇక్కడి అధికార వర్గాలు తెలిపాయి. అక్కడి విచారణ ప్రక్రియ సంగతి పక్కనపెడితే వారి క్షేమం గురించి తాము పాటుపడుతామని వెల్లడించారు. అక్కడి విద్యార్థుల పరిస్థితి గురించి ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు తెలియచేయాలని పిటిషన్‌లో కోరారు. సాధ్యమైనంత త్వరగా వారిని విడుదల చేయాల్సి ఉందని, వారి ఇష్టానికి వ్యతిరేకంగా తిప్పిపంపిచవద్దని ఇందులో తెలిపారు. ఇప్పటికే అక్కడ చెరలో ఉన్న విద్యార్థులకు న్యాయ సాయం కోసం అమెరికాలోని ఇండియా దౌత్య కార్యాలయ వర్గాలు, న్యాయ నిపుణులు వివిధ నిర్బంధ కేంద్రాలకు వెళ్లారని వివరించారు. పలు ప్రాంతాలలో విద్యార్థులను అదుపులోకి తీసుకున్నారు. వారిని పలు చోట్ల ఉంచారు. ఇప్పటికైతే దాదాపు 30 మంది భారతీయ విద్యార్థులను తమ కాన్సుల్ అధికారులు కలిశారని , మిగిలిన వారిని కూడా కలుసుకుని వారికి తగు భరోసా కల్పించేందుకు అన్ని ప్రయత్నాలు సాగుతున్నట్లు విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రకటనలో తెలిపారు. అమెరికాలోని ఇండియన్ ఎంబసీలో ఇటువంటి విద్యార్థుల గురించి వారి ఆప్తులకు సమాచారం అందించేందుకు 24 గంటల సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ప్రకటనలో వివరించారు. వాషింగ్టన్‌లోని ఈ హెల్ప్‌లైన్ ద్వారా ఎప్పటికప్పుడు విద్యార్థుల ప్రస్తుత పరిస్థితి గురించి తెలుసుకోవచ్చు. హెల్ప్‌లైన్ నెంబర్లు ఈ విధంగా ఉన్నాయి. 1–202–322–1190, మరియు 1–202–340–2590, ఇక ఇ మెయిల్ చిరునామా ఇది : cons 3.washington @ mea.gov.in. భారత ప్రభుత్వం, విదేశాంగ మంత్రిత్వశాఖ , అమెరికాలోని ఇండియన్ ఎంబస్సీలు, కన్సల్టెంట్లు అంతా రంగంలోకి దిగారని, విద్యార్థుల క్షేమానికి తగు ప్రాధాన్యతను ఇచ్చారని అధికారిక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుత సమస్య పరిష్కారం దిశలో భారతదేశం వైపు నుంచి అమెరికాకు అక్కడి కస్టమ్స్, ఇమిగ్రేషన్ అధికారులకు అన్ని విధాలుగా సహకారం అందిస్తామని విదేశాంగ మంత్రిత్వశాఖ తరఫున ప్రకటనలో పొందుపర్చారు

బాసటగా నిలిచిన అమెరికన్ తెలంగాణ అసోసియేషన్

మనతెలంగాణ/హైదరాబాద్ : అమెరికాలో అరెస్ట్ అయిన తెలుగు విద్యార్థులకు అమెరికన్ తెలంగాణ అసోసియేషన్ బాసటగా నిలిచింది. డెట్రాయిట్, బాటిల్ గ్రీక్ రెండు ప్రాంతాలలో డిటెన్సెన్ సెంటర్‌లలో ఉన్న విద్యార్థుల తరపున వాదించేందుకు మిచిగన్ ఇమిగ్రేషన్ అటార్నీలను ఏర్పాటు చేసింది. అటార్నీలతోపాటు డిటెన్షన్ సెంటర్‌లలో అసోసియేషన్ ప్రతినిధులు పర్యటించి విద్యార్థుల పరిస్థితిని పరిశీలించారు. అరెస్ట్ అయిన విద్యార్థులు, వారి స్నేహితులు, తల్లిదండ్రుల ఫోన్ల ద్వారా వచ్చిన సమాచారం మేరకు సహాయం చేసేందుకు రంగంలోకి దిగామని అమెరికన్ తెలంగాణ అసోసియేషన్ (ఆట–తెలంగాణ) అధ్యక్షుడు సత్య కందిమల్ల, ఛైర్మన్ కరుణాకర్ మాధవరం, ఇతర ప్రతినిధులు వినోద్ కుకునూర్, వెంకట్ మంతెన తెలిపారు. అమెరికాలో తెలుగు విద్యార్థులు అరెస్టు అయిన సమాచారం తెలిసి, సహాయం కావాలనుకునేవారు info@atausa.org కు మెయిల్ పంపించాలని పేర్కొన్నారు.

ఆటార్నీలను ఏర్పాటు చేసిన 'నాటా'

అమెరికాలో అరెస్టు అయిన తెలుగు విద్యార్థుల కోసం నార్త్ అమెరికన్ తెలుగు అసోసియేషన్ (నాటా) ఉచితంగా అటార్నీలను ఏర్పాటు చేసింది. పలువురు విద్యార్థులు నాటా ప్రతినిధులను కలిసి తమ సమస్యలను వివరించగా, వెంటనే స్పందించి విద్యార్థులకు సహాయం అందించేందుకు అటార్నీలను ఏర్పాటు చేసినట్లు నాటా అధ్యక్షుడు డాక్టర్ రాఘవరెడ్డి గోసాలా, కార్యదర్శి అల్ల రామిరెడ్డి తెలిపారు. విద్యార్థుల అరెస్టు పట్ల తల్లిదండ్రులు ఆందోళన చెందవద్దని, కస్టడీలో ఉన్న విద్యార్థులకు ఎలాంటి హాని జరగదని పేర్కొన్నారు.

సాధ్యమైనంత త్వరగా రామమందిరం

మందిరంపై కాంగ్రెస్ వైఖరేంటో చెప్పాలి : బిజెపి అధ్యక్షుడు అమిత్ షా డిమాండ్

డెహ్రాడూన్: అయోధ్యలో సాధ్యమైనంత త్వరగా రామాలయ నిర్మాణం జరగాలని, ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీ తన వైఖరి ఏమిటో చెప్పాలని భారతీయ జనతాపార్టీ అధ్యక్షుడు అమిత్ షా శనివారం డిమాండ్ చేశారు. 'కుంభమేళా జరుగుతోంది. ఈ సందర్భంగా రామాలయ నిర్మాణానికి డిమాండ్ చేయడం చాలా సముచితం' అన్నారాయన. బిజెపి బూత్ స్థాయి కార్యకర్తల సమావేశంలో అమిత్ షా మాట్లాడారు. అమిత్ షా మాటలకు పార్టీ కార్యకర్తలు..జై శ్రీరాం' అంటూ హర్షధ్వానాలు చేశారు. నిజం చెప్పాలంటే, ఈ డిమాండ్‌తో లోక్‌సభ ఎన్నికలకోసం ఉత్తరాఖండ్‌లో బిజెపి ప్రచారం ప్రారంభించిందని చెప్పవచ్చు.పెరేడ్‌గ్రౌండ్‌లో జరిగిన సమావేశంలో అమిత్ షా...ఇంక కొద్ది నెలల్లో పార్లమెంట్ జరగబోతున్న సమయంలో మహాగట్ బంధన్ పేరు తో భారీ కూటమి ఏర్పాటు కోసం ప్రతిపక్షాలు చేస్తున్న ప్రయత్నాలపై విరుచుకుపడ్డారు. సుప్రీంకోర్టులో తమ లాయర్ల ద్వారా కాంగ్రెస్ పార్టీ ఆలయ నిర్మాణానికి అవరోధాలు సృష్టిస్తోందని అమిత్ షా ఆరోపించారు.లోక్‌సభ ఎన్నికలు పూర్తయ్యేవరకూ రామ్ జన్మభూమి ..బాబ్రీ మసీదు స్థలవివాదంపై విచారణలను వాయిదా వేయాల్సిందిగా సున్నీ వక్ఫ్ బోర్డు కు ప్రాతినిధ్యం వహించిన కపిల్ సిబాల్ 2017లో పిటిషన్ వేసిన విషయాన్ని అమిత్ షా గుర్తు చేశారు. కాంగ్రెస్ వేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. 'పేరుకు సంబంధించిన కేసు దేశంలోనే చాలా పాతది. ఈ కేసు విచారణల్ని ఎందుకు వాయిదా వేయమని కోరుతోందో కాంగ్రెస్ పార్టీ వివరణ ఇవ్వాలి' అని బిజెపి జాతీయ అధ్యక్షుడు విజ్ఞప్తి చేశారు. అయోధ్యలో వివాదంలో ఉన్న రామ జన్మభూమి స్థలం చుట్టూ ఉన్న భూమిని దాని అసలు యజమానులకు తిరిగి ఇవ్వాలని బిజెపి ప్రభుత్వం ఇటీవల పిటిషన్ దాఖలు చేసిందని అమిత్ షా పేర్కొన్నారు. కుంభమేళాలో సమావేశాలు నిర్వహించిన హిందూత్వ వాద సంస్థలు, సాధువులు... మందిర నిర్మాణాన్ని త్వరగా చేపట్టాలని బిజెపి సారథ్యంలోని ప్రభుత్వం ఒత్తిడి తీసుకొస్తున్న నేపథ్యంలో అమిత్ షా ఈ వ్యాఖ్యలు చేశారు.

బడ్జెట్‌తో ప్రతిపక్షాల్లో గుబులు

తాత్కాలిక బడ్జెట్ ప్రతిపక్షాలను కలవరపాటుకు గురి చేస్తోందని బిజెపి అధ్యక్షుడు అమిత్ షా పేర్కొన్నారు. శనివారం డెహ్రాడూన్‌లో త్రిశక్తి బూత్ స్థాయి కార్యకర్తల ర్యాలీనుద్దేశించి ఆయన ప్రసంగించారు. రైతులు, కార్మికులు, మధ్యతరగతికి ఉపయోగపడేలా ప్రవేశపెట్టిన పథకాలు ప్రతిపక్షాల్లో గుబులు రేపుతోందన్నారు. బడ్జెట్ ప్రసంగాన్ని పీయుష్ గోయల్ చదువుతన్నప్పుడు ప్రతిపక్షాల ముఖాలు మందకొడిగా మారాయని, వారు చిరు నవ్వుతో ఎందుకు లేరో అర్థం కావడం లేదని షా పేర్కొన్నారు. దేశంలో 12 కోట్ల మంది రైతులకు లబ్ధి కలిగించేందుకు మోడీ ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశ పెట్టిందన్నారు. ఇలాంటి సమయంలో బడ్జెట్‌ను ప్రశంసించాల్సిన ప్రతిపక్షాలు అలా చేయలేదని షా పేర్కొన్నారు. పిఎం కిసాన్ పథకాన్ని కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ సహా ప్రతిపక్షాలన్నీ రైతులకు అవమానకరమని విమర్శించారన్నారు. అయితే ఈ పథకం కింద రైతులకు వార్షిక నగదు సహాయంగా రూ.6 వేలు అందుతుందన్నారు. యుపిలో బిఎస్‌పి, ఎస్‌పి కూటమిగా ఏర్పడాన్ని షా విమర్శించారు. బిజెపి శక్తివంతంగా ఉండడం వల్లే వారు కూటమిగా ఏర్పడ్డారన్నారు. అయోధ్యలో రామాలయం నిర్మాణంపై తన విధానమేంటో రాహుల్ గాంధీ స్పష్టం చేయాలని షా డిమాండ్ చేశారు.



ఏమొస్తది? ఏమైతది?

కిసాన్ సమ్మాన్ నిధిపై పెదవి విరుపులు



న్యూఢిల్లీ : కేంద్ర బడ్జెట్‌లో రైతాంగానికి ఏటా రూ 6000 ఆర్థిక సాయం పథకం ప్రకటించారు. రెండు హెక్టార్లు (ఐదు ఎకరాలు) సేద్యం చేస్తున్న రైతులు ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పరిధిలో ఏటా ఈ ఆరువేల రూపాయల మొత్తాన్ని ప్రత్యక్ష నగదు మద్దతుగా పొందుతారు. రైతుల ఖాతాలలోకి ఇవి మూడు దఫాలలో రెండు వేల రూపాయలు చొప్పున చేరుతాయి. ఇలా రూ 6000 సాయాన్ని మూడు దఫాలుగా కేంద్ర బడ్జెట్‌లో నిర్దేశించారు. దేశవ్యాప్తంగా ఉన్న 12 కోట్ల మంది రైతులకు ఒకో దఫా రూ 2000 చొప్పున చెల్లింపులకు ఇప్పుడు రంగం సిద్ధం చేశారు. నిజానికి రైతాంగానికి సాగు సహాయ పథకం తీసుకువస్తామని చాలా కాలంగా కేంద్రం ఊరిస్తూ వచ్చింది. ఇప్పుడు లోక్‌సభ ఎన్నికలకు ముందు వచ్చిన బడ్జెట్‌లో దీనిని అత్యంత కీలకమైన అంశంగా పొందుపర్చి ప్రజల ముందుకు తీసుకువచ్చారు. పిఎం కిసాన్ పథకం పరిధిలో దక్కే మొత్తం మూడు కిస్తీలలో నేరుగా రైతులకు చేరుతుందని ఆర్థిక మంత్రి తెలిపారు. 2015–16 వ్యవసాయ గణన మేరకు సాగులో ఉన్న వ్యవసాయ క్షేత్రాలు మొత్తం సంఖ్య 14.57 కోట్ల వరకూ ఉన్నాయి. వీటిలో 12.56 కోట్ల వరకూ రెండు హెక్టార్లకు తక్కువ విస్తీర్ణంలో ఉన్న కమతాలు ఉన్నాయి. ఈసారి బడ్జెట్‌లో పిఎం కిసాన్ పథకానికి రూ 75,000 కోట్లు కేటాయించారు. ఈ కోటా నుంచే రైతాంగానికి ప్రతిపాదిత రూ 6000 చెల్లింపులు దశలవారిగా జరగాల్సి ఉంటుంది.

ఎప్రిల్ తరువాతనే చెల్లింపులు ...అయితే ?

ఎప్రిల్ తరువాత ఈ కిసాన్ పథకం పరిధిలో చెల్లింపులు జరగాల్సి ఉంటుంది. అయితే ఇప్పటి విశ్లేషణల మేరకు ఎన్నికల సంఘం తరఫున అప్పటికే ఎన్నికల ప్రవర్తనా నియమావళి (కోడ్) అమలులోకి వస్తుంది. ఈ క్రమంలో చెల్లింపుల ప్రక్రియ ఏమిటనేది వెల్లడి కావాల్సి ఉంటుంది. అయితే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో (2018–19) ఈ పథకం పరిధిలో రూ 20,000 కోట్లను కేటాయిస్తున్నట్లు బడ్జెట్‌లో పేర్కొన్నారు. దీనితో పది కోట్ల మంది రైతులకు మార్చి 31వ తేదీలోగా రూ 2000 మేర ఒక కిస్తీని చెల్లించేందుకు వీలేర్పడుతుంది. అప్పటికీ ఎన్నికల సమయం వస్తుంది.

రూ 2000లతో ఏం ఒరుగుతుంది?

కేంద్ర ప్రకటిత కిసాన్ స్కీంతో దక్కే ఆరు వేలలో తొలి దఫా రెండువేల రూపాయలతో రైతు ఏమేం చేయవచ్చు? దీనితో ఏడున్నర సంచుల యూరియాను కొనుక్కోవచ్చు. (సంచికి రూ 266 చొప్పున). లేదా దీనికి బదలుగా ఒక్కటిన్నర బ్యాగుల డిఎపి(బ్యాగుకు రూ 1,450), రెండు బ్యాగుల పొటాష్ బ్యాగ్‌ను (రూ 900కు బ్యాగ్ చొప్పున) సమకూర్చుకోవచ్చు. ఇక గోధుమ రైతలు సాధారణంగా మూడు బ్యాగుల యూరియాను పొలాలకు వాడుతారు. ఒకటిన్నర లేదా రెండు బ్యాగుల డిఎపిని, రెండు బ్యాగులకు పైగా పొటాష్‌ను ఎకరాకు వాడుతారు. దీని మొత్తం విలువ రూ 3324.50 . అయితే రైతుకు దక్కే ఎకరాకు రూ 2000తో వారు పూర్తి స్థాయిలో చివరికి ఎరువులు కూడా కొనుక్కునే పరిస్థితి ఉండదు. ఒక ఎకరా గోధుమ పంటకు ప్రస్తుత రేట్ల ప్రకారం వివిధ ఖర్చుల కింద కనీసం సాగు వ్యయం రూ. 1500 అవుతోంది. నాట్లు తదితరాలకు అయ్యే ఈ మొత్తానికి ఈ రెండు వేల సాయం కొంత ఉపశమనం అవుతుంది.

ఇంధన ఖర్చు సంగతి

రైతుల దుక్కి దున్నే ట్రాక్టర్లకు దాదాపు 66 లీటర్ల డీజిల్ అవసరం ఉంటుంది. రెండు వేల రూపాయలతో 30 లీటర్ల డీజిల్‌ను కొనుక్కోవచ్చు. ట్రాక్టర్ ఇంజిన్ ఇంధన సామర్థ్యం వాటి రేంజ్‌లను బట్టి 35 లీటర్ల నుంచి 60 లీటర్ల వరకూ ఉంటుంది. ఈ కోణంలో ట్రాక్టర్ ట్యాంక్ కూడా పూర్తి స్థాయిలో నిండే అవకాశం ఉండదు. విత్తనాలకు కొంచెం వెన్నుదన్ను బిటి పత్తి విత్తనాలు ధరలు సగటున చూస్తే ప్యాకెట్‌కు రూ 800. ఒక ఎకరానికి రైతులకు ఒకటిన్నర ప్యాకెట్లు విత్తనాలు అవసరం ఉంటుంది. రెండువేల సాయంతో రెండే ఎకరాల విత్తనాలకు ఖర్చు దక్కుతుంది.

ఒంటె మూతికి జిలకర్ర మూత

రైతాంగానికి ఈ సాయం చాలా అత్యల్పంగా ఉందని వ్యాఖ్యలు వెలువడ్డాయి. ఎడారిలో సాగే ఒంటెకు కొన్ని జిలకర్ర గింజలు మూతి ముందు పెట్టిన చందంగా ఈ వ్యవహారం ఉందని ఉత్తరప్రదేశ్‌కు చెందిన రైతు జితేందర్ సింగ్ హూడా వ్యాఖ్యానించారు. ప్రస్తుత పథకం పుండుపై కారం చల్లినట్లుగా ఉందని అన్నారు. ఈ రైతు షిమ్లీ జిల్లాలోని ఖేరీ బైరాగి గ్రామంలో ఎనిమిదెకరాలలో పంటలు వేస్తున్నాడు. ఒక ఎకరా రైతుకు కూడా ఈ సాయం సరిపోదని, తన లాంటి వారి సంగతి ఇక అడగడానికి లేదన్నారు. కెసిఆర్ ప్రభుత్వం ప్రకటించిన రైతుబంధు పథకానికి ఇది కొంత భిన్నంగా ఉంది. రైతు బంధు పరిధిలో నేరుగా ఖాతాల్లోకి సాయం వెళ్లుతోంది. ఇక భూ విస్తీర్ణంపై పరిమితి లేకుండడా రెండు వాయిదాలలో ఎకరాకు రూ 8000 అందుతోంది. ఖరీఫ్, రబీ పంట కాలాల దశలో ఈ సాయం పథకం సంకల్పించారు. ఈ రైతు బంధు పథకం పరిధిలో ఐదు ఎకరాల విస్తీర్ణం భూమి ఉన్న రైతు రెండు పంటలు పండించినట్లు అయితే మొత్తం రూ 40,000 వరకూ పొందవచ్చు. పిఎం కిసాన్ పథకం పరిధిలో మొత్తం ఏడాదిలో రైతులకు దక్కే రూ 6000 కన్నా ఇది సగటున చూస్తే ఎక్కువ.

కేంద్ర పథకం ఆలస్యం, పైగా అత్యల్పం

తెలంగాణ రైతుబంధు అన్నింటా మిన్న

కేంద్రం స్కీం చాలా ఆలస్యంగా వెలువడింది. పైగా అతి తక్కువ సాయం ప్రకటించారని ప్రముఖ ఆర్థిక వేత్త, వ్యవసాయ ఖర్చులు, ధరల కమిషన్ మాజీ సభ్యులు అశోక్ గులాటీ విమర్శించారు. తెలంగాణ రైతు బంధు పథకం మాదిరిగా ఇది లేదని ఈ దశలో మోడీ సర్కారుకు రైతు బంధు పథకం తరహాలో ఎటువంటి రాజకీయ పంట పండదని విశ్లేషించారు. 2018 ఖరీఫ్ కాలానికి ముందుగానే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు బంధు పథకంలో తొలి దఫా చెల్లింపులకు రూ 5600 కోట్లు కేటాయించి పెట్టింది. ఇక రెండో దఫా చెల్లింపులలో భాగంగా రూ 6400 కోట్లను రబీ సీజన్ దశలో చెల్లించారు. డిసెంబర్ 7వ తేదీ నాటి తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు ముందుగా రైతులకు నేరుగా ఈ చెల్లింపులు జరిగాయి. ఖరీఫ్ సీజన్‌లో లాగానే రబీ సీజన్ లో చెల్లింపులకు ఎన్నికల సంఘం నేరుగా నగదు బదిలీలకు అనుమతిని ఇచ్చింది. తెలంగాణ తరువాత ఒడిషాలో బిజెడి ప్రభుత్వం కూడా రైతాంగ సహాయ పథకానికి ముందుకు వచ్చింది. సొంతంగా కౌశక్ పథకం తీసుకువచ్చింది. దీని మేరకు రైతాంగానికి ఆదాయం వృద్ధికి, జీవనోపాధికి సంకల్పించింది. రెండు హెక్టార్ల భూమి ఉన్న రైతుకు రూ 25000, భూమి లేని వ్యవసాయ కూలీలకు ఇతరులకు రూ 12,500 ప్రకటించింది. దీనికి రూ 10,000 కోట్ల రూపాయలు కేటాయించింది. అమలు కూడా చేపట్టింది. కేంద్రం తలపెట్టిన పిఎం కిసాన్ పథకం ఆర్థిక కోణంలో చూస్తే పూర్తి ఆర్థిక సంవత్సరానికి పథకం అమలు చేయాలంటే కేంద్రంలో రాబోయే ప్రభుత్వానికి రూ 75000 కోట్లు వ్యయం అవుతుంది.

> వరుస వైఫల్యాలతో సతమతమవుతున్న లోకేశ్ రాహుల్ మళ్లీ గాడిలో పడడం ఖాయం. అతనిలో అపార నైపుణ్యం దాగివుంది. మూడు ఫార్మాట్‌లలోనూ శతకాలు సాధించిన ఘనత అతనికి ఉంది. రానున్న రోజుల్లో భారత జట్టులో కీలక పాత్ర పోషిస్తాడు.
>
> – రాహుల్ ద్రవిడ్, మాజీ క్రికెటర్

మంధాన @ 1

ఐసిసి వన్డే ర్యాంకింగ్స్



దుబాయి : అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసిసి) తాజాగా ప్రకటించిన మహిళల వన్డే ర్యాంకింగ్స్‌లో భారత ఓపెనర్ స్మృతి మందన టాప్ ర్యాంక్‌ను సాధించింది. ఇటీవల న్యూజిలాండ్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో అసాధారణ ఆటను కనబరిచిన మందన తాజా ర్యాంకింగ్స్‌లో నంబర్‌వన్ బ్యాట్స్‌విమెన్‌గా నిలిచింది. తొలి వన్డేలో సెంచరీ సాధించిన మందన, రెండో వన్డేలో 90 పరుగులు చేసి భారత్‌కు కివీస్ గడ్డపై సిరీస్ అందించడంలో కీలక పాత్ర పోషించింది. అసాధారణ ఆటతో చెలరేగిన మందన తాజాగా వెల్లడించిన ర్యాంకింగ్స్‌లో నంబర్ వన్‌గా నిలిచింది. ఇప్పటి వరకు నాలుగో స్థానంలో ఉన్న మందన మూడు ర్యాంక్‌లను మెరుగు పరుచుకుని టాప్ ర్యాంక్‌కు చేరుకుంది. మందన ప్రస్తుతం 751 పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతోంది. ఆస్ట్రేలియా క్రికెటర్లు ఎలిసె పెరీ, మెక్ లానింగ్ రెండో, మూడో ర్యాంక్‌లో నిలిచారు. న్యూజిలాండ్ కెప్టెన్ సాటర్‌వైట్ నాలుగో ర్యాంక్‌ను దక్కించుకుంది. భారత కెప్టెన్ మిథాలీ రాజ్ ఐదో ర్యాంక్‌లో నిలిచింది. ఇక, బౌలింగ్ విభాగంలో సీనియర్ బౌలర్ జులన్ గోస్వామి నాలుగో ర్యాంక్‌ను కాపాడుకుంది. పాకిస్థాన్ కెప్టెన్ సనా మీర్ టాప్ ర్యాంక్‌ను నిలబెట్టుకుంది. భారత బౌలర్లు పూనమ్ యాదవ్, దీప్తి శర్మలు టాప్ టెన్ ర్యాంకింగ్స్‌లో నిలిచారు. పూనమ్‌కు 8, దీప్తికు 9వ ర్యాంక్ లభించింది. టీమ్ విభాగంలో ఆస్ట్రేలియా టాప్, భారత్ మూడో ర్యాంక్‌లో నిలిచింది.



ప్రతీకారం కోసం భారత్

ఆత్మవిశ్వాసంతో కివీస్, నేడు చివరి వన్డే

వెల్లింగ్టన్ : కిందటి మ్యాచ్‌లో న్యూజిలాండ్ చేతిలో ఎదురైన పరాజయానికి బదులు తీర్చుకోవాలనే పట్టుదలతో టీమిండియా ఆదివారం జరిగే చివరి వన్డేకు సిద్ధమైంది. ఈ మ్యాచ్‌లో గెలిచి కివీస్‌పై ప్రతీకారం తీర్చుకోవాలనే లక్ష్యంతో రోహిత్ సేన బరిలోకి దిగుతోంది. హామిల్టన్ వన్డేలో బ్యాటింగ్ వైఫల్యంతో కివీస్ చేతిలో ఘోర పరాజయం ఎదురైంది. కానీ, చివరి వన్డేలో గెలిచి కివీస్ గడ్డపై అతి పెద్ద విజయాన్ని అందుకోవాలనే పట్టుదలతో భారత్ ఉంది. మరోవైపు కిందటి మ్యాచ్‌లో ఘన విజయం సాధించిన ఆతిథ్య కివీస్ జట్టు చివరి పోరుకు ఆత్మవిశ్వాసంతో సిద్ధమైంది. ఈ మ్యాచ్‌లోనూ గెలిచి రానున్న ట్వంటీ–20 సిరీస్‌లో సమరోత్సాహంతో బరిలోకి దిగాలని తహతహలాడుతోంది. రెండు జట్లలోనూ ప్రతిభావంతులైన ఆటగాళ్లకు కొదవలేదు. దీంతో ఆఖరి వన్డే నువ్వానేనా అన్నట్టు సాగే అవకాశాలు అధికంగా ఉన్నాయి. ఇదే జరిగితే అభిమానులకు మరో అద్భుత మ్యాచ్‌ను చూసే అవకాశం దక్కుతోంది. ఇక, గాయం వల్ల రెండు మ్యాచ్‌లకు దూరంగా ఉన్న సీనియర్ ఆటగాడు మహేంద్ర సింగ్ ధోని ఈ మ్యాచ్‌లో బరిలోకి దిగనున్నాడు. ఇదే జరిగితే దినేశ్ కార్తీక్ పెవిలియన్‌కే పరిమితం కాక తప్పదు.

ఓపెనర్లే కీలకం...

నాలుగో వన్డేలో ఓపెనర్లు శిఖర్ ధావన్, రోహిత్ శర్మలు శుభారంభం అందించడంలో విఫలమయ్యారు. దీని ప్రభావం జట్టుపై స్పష్టంగా కనిపించింది. ఓపెనర్లు తక్కువ స్కోరుకే పరిమితం కావడంతో తర్వాత వచ్చిన బ్యాట్స్‌మెన్ ఒత్తిడికి తట్టుకోలేక వికెట్లను పారేసుకున్నారు. దీంతో భారత్ హామిల్టన్ వన్డేలో 92 పరుగులకే కుప్పకూలింది. ఇలాంటి పరిస్థితుల్లో సీనియర్లు ధావన్, రోహిత్‌ల బాధ్యత మరింత పెరిగింది. వీరిద్దరూ మెరుగైన ఆరంభాన్ని అందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కొంతకాలంగా ధావన్ భారీ స్కోర్లను సాధించలేక పోతున్నాడు. ఒక్క మొదటి వన్డేలోనే కాస్త మెరుగ్గా ఆడాడు. ఈ మ్యాచ్‌లోనైనా భారీ ఇన్నింగ్స్ ఆడాల్సిన అవసరం ఉంది. ధావన్ చెలరేగితే భారత్‌కు భారీ స్కోరు కష్టమేమి కాదు. అంతేగాక ఒంటిచేతో మ్యాచ్ ఫలితాన్ని తారుమారు చేయగలిగే సత్తా కలిగిన రోహిత్ కూడా తన బ్యాట్‌కు పని చెప్పాల్సిన అవసరం ఉంది. రోహిత్ చెలరేగితే భారత్ కష్టాలు చాలా వరకు తీరిపోతాయి. దీంతో ఈ మ్యాచ్‌లో ధావన్, రోహిత్‌లు రాణించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

గిల్‌కు మరో ఛాన్స్ !

ఆడిన తొలి మ్యాచ్‌లో ఆశించిన స్థాయిలో రాణించని యువ సంచలనం శుభ్‌మన్ గిల్‌కు మరో అవకాశం ఖాయంగా కనిపిస్తోంది. ఈ మ్యాచ్‌లో కూడా గిల్‌ను ఆడించే ఛాన్స్ ఉంది. ఒకవేళ అవకాశం లభిస్తే చెలరేగాలనే పట్టుదలతో గిల్ ఉన్నాడు. ఆరంగేట్రం మ్యాచ్‌లో గిల్‌కు నిరాశే మిగిలింది. కానీ, కివీస్ పిచ్‌లపై మంచి రికార్డు కలిగిన గిల్ ఈసారి బ్యాట్‌ను ఝులిపించాలనే పట్టుదలతో ఉన్నాడు. ఇదే జరిగితే గిల్‌ను ఆపడం కివీస్ బౌలర్లకు అంత తేలిక కాదనే చెప్పాలి.

రాయుడుకు పరీక్ష...

వరుస అవకాశాలు లభిస్తున్నా తెలుగుతేజం అంబటి రాయుడు దాన్ని సద్వినియోగం చేసుకోవడం లేదనే చెప్పాలి. కొంతకాలంగా రాయుడు భారీ ఇన్నింగ్స్‌లు ఆడలేక పోతున్నాడు. నిలకడగా రాణిస్తున్నా అతనిలో మునుపటి జోష్ కనిపించడం లేదు. రానున్న ప్రపంచకప్ నేపథ్యంలో రోహిత్ తన బ్యాటింగ్‌ను మరింత మెరుగు పరుచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఆస్ట్రేలియా గడ్డపై కాస్త బాగానే ఆడాడు. అయితే కివీస్‌తో జరిగిన మ్యాచుల్లో పెద్దగా ఆకట్టు కోవడం లేదు. ఒకటి రెండు మ్యాచుల్లో రాణించినా ఆ ఇన్నింగ్స్‌లు అతని స్థాయికి తక్కువేనని చెప్పాలి. ఈ మ్యాచ్‌లో భారీ స్కోరు సాధించడం ద్వారా జట్టులో తన స్థానాన్ని మరింత పదిలం చేసుకోవాల్సిన బాధ్యత రాయుడుపై ఉంది. మరోవైపు కేదార్ జాదవ్, దినేశ్ కార్తీక్‌లలో ఒకరికే అవకాశం దక్కనుంది. బంతితోనూ రాణించే సత్తా కలిగిన జాదవ్‌వైపు కెప్టెన్ మొగ్గే అవకాశాలున్నాయి. ఇదే జరిగితే కార్తీక్ పెవిలియన్‌కే పరిమితం కావాల్సి ఉంటుంది. ఇక, ఆల్‌రౌండర్‌లలో హార్దిక్ పాండ్యకు తుది జట్టులో చోటు ఖాయంగా కనిపిస్తోంది. ఇదే జరిగితే జడేజా, విజయ్ శంకర్‌లకు ఛాన్స్ దొరకదు. బౌలింగ్ విభాగంలో కుల్దీప్, చాహల్‌లలో ఒకరికి విశ్రాంతి ఇచ్చే అవకాశాలున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో జడేజా తుది జట్టులోకి రావడం ఖాయం. ఇక, ఫాస్ట్ బౌలింగ్‌లో షమీను ఆడిస్తారా లేదా తేలలేదు. ఒకవేళ షమీని ఆడిస్తే భువనేశ్వర్‌కు విశ్రాంతి ఇస్తారు. అప్పుడు ఖలీల్, సిరాజ్‌లలో ఒకరికి తుది జట్టులో అవకాశం లభిస్తుంది.





జోరుమీదున్నారు..

నాలుగో వన్డేలో భారత్‌ను చిత్తుగా ఓడించిన కివీస్ ఈ మ్యాచ్‌లోనూ అదే సంప్రదాయాన్ని కొనసాగించాలనే పట్టుదలతో ఉంది. ట్రెంట్ బౌల్ట్ కిందటి మ్యాచ్‌లో అద్భుతంగా రాణించాడు. ఈసారి కూడా జట్టు అతనిపై భారీ ఆశలు పెట్టుకుంది. గ్రాండోమ్ కూడా రాణించడం కివీస్‌కు మరింత ఊరటనిస్తోంది. ఈ మ్యాచ్‌లో కూడా కివీస్ వీరిద్దరిపైనే ఆధారపడుతోంది. ఒంటిచేత్తో మ్యాచ్ ఫలితాన్ని తారుమారు చేయగలిగే సత్తా కలిగిన బౌల్ట్ చెలరేగితే భారత బ్యాట్స్‌మెన్‌కు మరోసారి ఇబ్బందులు తప్పకపోవచ్చు. కాగా, కివీస్‌ను బ్యాటింగ్ వైఫల్యం వెంటాడుతోంది. ముఖ్యంగా ఓపెనర్ మార్టిన్ గుప్టిల్ ఇప్పటి వరకు ఆడిన అన్ని మ్యాచుల్లోనూ నిరాశే మిగిల్చాడు. కనీసం ఈ మ్యాచ్‌లోనైనా జట్టుకు అండగా నిలువాల్సిన బాధ్యత అతనిపై ఉంది. ఇక, కెప్టెన్ విలియమ్సన్, మాజీ కెప్టెన్ రాస్ టైలర్‌లు భీకర ఫామ్‌లో ఉన్నారు. టైలర్ అయితే ప్రతి మ్యాచ్‌లోనూ రాణిస్తున్నాడు. ఈసారి కూడా జట్టుకు కీలకంగా మారాడు. మరోవైపు ఈ మ్యాచ్‌లో ఇరు జట్లు కూడా గెలుపే లక్ష్యంగా పెట్టుకున్నాయి. రెండు జట్లలోనూ అగ్రశ్రేణి ఆటగాళ్లు ఉండడంతో పోరు హోరాహోరీగా సాగడం తథ్యం.

ప్రతిభావంతులకు కొదవలేదు

• ఎమ్మెస్కే ప్రసాద్



ముంబయి : ప్రపంచ క్రికెట్‌లో భారత్‌కు ఉన్నంత పటిష్టమైన రిజర్వ్‌బెంచ్ మరో జట్టుకు లేదనడంలో అతిశయోక్తి లేదని బిసిసిఐ చీఫ్ సెలెక్టర్ ఎమ్మెస్కే ప్రసాద్ అన్నారు. భారత్‌లో ఎందరో ప్రతిభావంతులైన క్రికెటర్లు ఉన్నారన్నాడు. ఇప్పుడున్న ఆటగాళ్లతో కనీసం మూడు అంతర్జాతీయ స్థాయి జట్లను తయారు చేసుకోవచ్చని ప్రసాద్ పేర్కొన్నారు. భారత క్రికెట్ ఈ స్థాయిలో ఉందంటే దానికి ప్రధాన కారణం దేశవాళీ క్రికెటే అని స్పష్టం చేశారు. ప్రపంచంలో ఏ దేశంలో లేని విధంగా భారత్‌లో దేశవాళి క్రికెట్ చాలా పటిష్టంగా ఉందన్నారు. దీనికి తోడు ఐపిఎల్ వంటి అంతర్జాతీయ స్థాయి టోర్నీ కూడా దీనికి మరో కారణంగా చెప్పొచ్చన్నారు. రానున్న వన్డే ప్రపంచ కప్‌లో భారత్‌కు ట్రోఫీ సాధించే అవకాశాలు అధికంగా ఉన్నాయన్నారు. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో భారత్‌కు ఎదురులేదన్నారు. ప్రస్తుతం తుది జట్టులో స్థానం కోసం ఆటగాళ్ల మధ్య ఆరోగ్యకర పోటీ నెలకొందన్నారు. ఒక్కసారి విఫలమైతే జట్టులో స్థానం నిలబెట్టుకోవడం కష్టంగా మారిందన్నారు. అందివచ్చిన అవకాశాన్ని ప్రతి క్రికెటర్ సద్వినియోగం చేసుకుంటున్నాడని, దీంతో జట్టులో స్థానం సంపాదించడం క్లిష్టంగా తయారైందన్నారు. ఇతర జట్లు 11 మంది ఆటగాళ్లను తయారు చేసేందుకే తంటాలు పడుతున్న తరుణంలో భారత్‌లో దాదాపు వంద మంది అంతర్జాతీయ స్థాయి క్రికెటర్లు అందుబాటులో ఉన్నారని ప్రసాద్ వివరించారు. భారత క్రికెట్ బోర్డు దూరదృష్టితో ఆలోచించి తీసుకున్న ఫలితాల వల్లే భారత క్రికెట్ ఇంత బలంగా తయారైందన్నారు.

భారత్ పరాజయం

• ఇటలీతో డేవిస్ కప్ సమరం



కోల్‌కతా : భారత్‌తో జరిగిన డేవిస్ కప్ వరల్డ్ గ్రూప్ క్వాలిఫయింగ్ పోటీల్లో ఇటలీ 3–1 తేడాతో విజయం సాధించింది. ఈ విజయంతో ఇటలీ ఫైనల్స్‌కు అర్హత సాధించింది. శనివారం జరిగిన పురుషుల డబుల్స్ భారత్ జయభేరి మోగించింది. రోహన్ బోపన్న–దివిజ్ శరణ్ జోడీ డబుల్స్‌లో విజయం సాధించింది. ఇటలీకి చెందిన మటెరొ బెరెటిని–సైమోన్ బొలెలి జోడీతో జరిగిన మ్యాచ్‌లో భారత జంట విజయం దక్కించుకుంది. అయితే కీలకమైన తొలి రివర్స్ సింగిల్స్‌లో ఇటలీ స్టార్ ఆటగాడు ఆండ్రియన్ సెప్పి విజయం సాధించడంతో భారత్ ఆశలు నీరుగారాయి. చివరి సింగిల్స్‌తో సంబంధం లేకుండా ఇటలీ ముందంజ వేసింది. డబుల్స్‌లో బోపన్న జోడీ పోరాడి విజయం సాధించింది. ఉత్కంఠభరితంగా సాగిన పోరులో బోపన్న జంట 4–6, 6–3, 6–4తో జయకేతనం ఎగుర వేసింది. తొలి సెట్‌లో భారత జోడీకి షాక్ తగిలింది. బెరెటిని జోడీ 6–4తో సెట్‌ను సొంతం చేసుకుంది. భారత జోడీపై ఆధిపత్యం చెలాయించిన ఇటలీ జంట పెద్దగా శ్రమించకుండానే సెట్‌ను సాధించింది. కానీ, తర్వాతి రెండు సెట్లలో బోపన్న–దివిజ్ జోడీ ఆధిపత్యం చెలాయించింది. దూకుడుగా ఆడుతూ ఇటలీ జోడీని హడలెత్తించింది. భారత జంట చెలరేగి ఆడడంతో ఇటలీ జోడీ చేతులెత్తేసింది. వరుసగా రెండు సెట్లను గెలిచిన బోపన్న జోడీ మ్యాచ్‌ను సొంతం చేసుకుంది. దీంతో ఈ పోరులో ఇటలీ ఆధిక్యాన్ని భారత్ 2–1కి తగ్గించింది. కానీ ఈ ఆనందం భారత్‌కు ఎక్కువ సేపు మిగలలేదు. ఆ వెంటనే జరిగిన తొలి రివర్స్ సింగిల్స్‌లో భారత అగ్రశ్రేణి ఆటగాడు ప్రజ్నేశ్ గునేశ్వరన్ ఓటమి పాలయ్యాడు. ఇటలీ స్టార్ ఆండ్రియన్ సెప్పి 6–1, 6–4తో ప్రజ్నేశ్‌ను చిత్తు చేశాడు. ప్రారంభం నుంచే చెలరేగి ఆడిన సెప్పి ఏ దశలోనూ భారత ఆటగాడిని కోలుకోనివ్వ లేదు. చివరికి అలవోకగా మ్యాచ్‌ను సొంతం చేసుకుని ఇటలీని ఫైనల్‌కు చేర్చాడు.



శ్రీలంక ఎదురీత



కాన్‌బెర్రా : ఆస్ట్రేలియాతో జరుగుతున్న రెండో టెస్టులో శ్రీలంక తొలి ఇన్నింగ్స్‌లో 3 వికెట్ల నష్టానికి 123 పరుగులు చేసి ఎదురీదుతోంది. ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో ఐదు వికెట్ల నష్టానికి 534 పరుగులు చేసి డిక్లేర్డ్ చేసింది. పాటర్సన్ అజేయ శతకంతో ఆసీస్‌కు భారీ స్కోరు అందించడంలో తనవంతు పాత్ర పోషించాడు. కీలక ఇన్నింగ్స్ ఆడిన పాటర్సన్ 14 ఫోర్లు, సిక్స్‌తో 114 పరుగులు చేశాడు. కెప్టెన్ టిమ్ పైన్ 45 పరుగులతో నాటౌట్‌గా ఉన్నాడు. అంతకుముందు ఓపెనర్ బర్న్స్ (180), ట్రావిస్ హెడ్ (181) సెంచరీలతో కదంతొక్కిన విషయం తెలిసిందే. తర్వాత బ్యాటింగ్‌కు దిగిన శ్రీలంకకు ఓపెనర్లు దిముత్ కరుణరత్నె, లహిరు తిరిమన్నే శుభారంభం అందించారు. తిరిమన్నే 41 పరుగులు చేసి పెవిలియన్ చేరాడు. మరోవైపు కరుణరత్నె 46 పరుగులు చేసి రిటైర్డ్‌హర్ట్ అయ్యాడు. కెప్టెన్ దినేశ్ చండీమల్ (15), కుశాల్ మెండిస్ (6) నిరాశ పరిచారు. దీంతో శ్రీలంక కష్టాల్లో చిక్కుకుంది. ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్ స్కోరును అందుకోవాలంటే లంక మరో 411 పరుగులు చేయాలి.

ధ్రువ హిమతాకిడితో మరో మంచుఖండంగా మారుతోన్న అమెరికా తల్లడిల్లుతోంది. పలు ప్రాంతాలలో ఉష్ణోగ్రతలు మైనస్ 40 డిగ్రీల కన్నా తక్కువ స్థాయికి పడిపోవడంతో చాలా రోజులుగా ప్రజలు ఇళ్లల్లోనే బందీలుగా మారారు. ప్రత్యేకించి ఇప్పుడు మినియాపోలిస్, చికాగో, న్యూజెర్సీ, డెట్రాయిట్ వంటి పలు ప్రాంతాలు అత్యల్ప ఉష్ణోగ్రతల ప్రభావంతో తల్లడిల్లుతున్నాయి. మంచు కురుస్తూ మనసును చివుక్కు మన్పిస్తున్న అమెరికాలో ఇప్పుడు పలు విచిత్రాలు చోటుచేసుకుంటున్నాయి.

విశాల

పౌరసత్వ బిల్లు తప్పనిసరి

- బిజెపిని చూసి మమత కాళ్ల కింద నేల కదులుతోంది
- కాంగ్రెస్ రైతు రుణమాఫీ హామీ కంటితుడుపు
- పశ్చిమ బెంగాల్ సభలలో ప్రధాని మోడీ





ఠాకూర్‌నగర్/24పరగణాలు : తర తరాల మతపర వేధింపుల నుంచి రక్షించేందుకు పౌరసత్వ(సవరణ) బిల్లు అత్యవసరం అని ప్రధాని నరేంద్రమోడీ చెప్పారు. అప్పుడే మతపరమైన వివక్ష ఎదుర్కొన వారికి న్యాయం జరుగుతుందని, గౌరవం పెరుగుతుందన్నారు. పశ్చిమ బెంగాల్‌లో ప్రధాని మోడీ శనివారం వివిధ సభలలో ప్రసంగించారు. తనకు కీలక రాజకీయ ప్రత్యర్థిగా నిలిచిన బెంగాల్ సిఎం మమత బెనర్జీ స్వస్థలంలో ప్రధాని సభలు ఎన్నికల ప్రచార సంరంభాన్ని తలపించాయి. బిజెపి వైపు ఇక్కడి ప్రజల ఆదరాభిమానాలు పెరుగుతున్నాయని, తమ పట్ల ప్రజలు వాత్సల్యం కనబరుస్తున్నారన్నారు. దీంతో ముఖ్యమంత్రి మమత కాళ్ల కింద నేల జారిపోతోంది, కోటలకు బీటలు పడుతున్నాయనే అసహనం నెలకొందని మోడీ తెలిపారు. అధికార టిఎంసి నేతలు, కార్యకర్తలు బిజెపి కార్యకర్తలపై దాడులకు దిగుతన్నారని, హింసాకాండకు పాల్పడుతున్నారని మోడీ ఆరోపించారు. కేంద్రం తీసుకువచ్చే ప్రతి పథకాన్ని తప్పుపట్టడమే పనిగా ఇక్కడి పాలక పక్షం వ్యవహరిస్తోందని అన్నారు. కేంద్రం ప్రత్యేకించి ఈశాన్య ప్రాంత ప్రజలకు సరైన న్యాయం, అంతకు మించి గౌరవం దక్కేలా చేసేందుకు పౌరసత్వ బిల్లును తీసుకువచ్చినట్లు , ఇది వేధింపుల పర్వం నుంచి ప్రజలను రక్షిస్తుందని బిల్లుకు ప్రధాని మద్దతు ప్రకటించారు. 'రెండు ముక్కలుగా చీలిపోయిన తరువాత భారత్‌కు స్వాతంత్ర్యం లభించింది. ప్రజలు తమకు ఇష్టమైన దేశంలో ఉండొచ్చునని ఆశించారు. అయితే అందుకు విరుద్ధంగా జరిగింది. హిందువులు, సిక్కులు, జైన్లు, పార్శీలపై మతపరమైన విద్వేషంతో దాడులు జరిగాయి. వేధింపులకు గురయ్యారు. దీనిని దృష్టిలో పెట్టుకునే కేంద్రం పౌరసత్వ బిల్లు తీసుకువచ్చింది. వేరే ప్రాంతాల్లోని హిందువులు, సిక్కులు ఇతరులు భారత్‌కు తప్ప వేరే ప్రాంతాలకు వెళ్లలేరు. ఆ విధంగా ఇక్కడికి వచ్చిన వారికి సరైన న్యాయం కల్పించాలా? వద్దా? వారికి గౌరవం దక్కాలా? వద్దా' అని మోడీ నిలదీశారు. బిల్లుకు తృణమూల్ వారు మద్దతు ప్రకటించాలని, పార్లమెంట్‌లో ఇది ఆమోదం పొందేలా చూడాల్సి ఉందని కోరారు. కాంగ్రెస్ పేర్కొంటున్న రుణమాఫీ కేవలం కంటితుడుపు చర్య అని, రైతులకు మేలు కల్పించే దిశలో తమ ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మోడీ వివరించారు.

స్వల్ప తొక్కిసలాట.. ప్రసంగం నిలిపివేత...

మతూవా వర్గ సభలో ప్రధాని ఆవేశంగా మాట్లాడుతూ, మమత బెనర్జీపై తీవ్ర విమర్శలు చేస్తున్న దశలోనే సభలో ఒక్కసారిగా గందరగోళం చెలరేగింది. సభలో వెనుక వైపున ఉన్న వారు ఉరుకులు పరుగులపై ముందుకు దూసుకువచ్చారు. దీనితో తొక్కిసలాట జరిగి పలువురు గాయపడ్డారు. వెనుక వైపు ఉన్న వారు ముందుకు దూసుకువచ్చే క్రమంలో అడ్డుగా ఉన్న బారికేడ్లను తీసి పడేశారు. ఓ వైపు ప్రధాని మోడీ వేదిక నుంచి సభికులు శాంతంగా ఉండాలని, ఎక్కడివారు అక్కడనే ఉండాలని కోరారు. సభా వేదిక ముందు ఉన్న కుర్చీలను తీసి దూరంగా పారేశారు. వేదికకు చాలా దగ్గరికి రావడానికి యత్నించారు. ఈ దశలో పలువురికి గాయాలు అయ్యాయి. గాయపడ్డ వారిలో పలువురు మహిళలు, పిల్లలు కూడా ఉన్నారు. పరిస్థితి మరింతగా దిగజారుతూ ఉండటంతో మోడీ తమ ప్రసంగాన్ని 14 నిమిషాలలో ముగించి వేసి, వేదిక నుంచి చకచకా వెళ్లిపొయ్యారు. ప్రధానిని అతిదగ్గరినుంచి చూసేందుకు వెనుక ఉన్న వారు ముందుకు దూసుకురావడంతోనే తొక్కిసలాట జరిగిందని సీనియర్ పోలీసు అధికారి ఒకరు తెలిపారు.

మతువాలను ఆకర్షించేందుకు బిజెపి యత్నం

ఠాకూర్‌నగర్‌లో మతూవా షెడ్యూల్ తెగల సభలో ప్రధాని మాట్లాడారు. ఇక్కడి మతూవాలు పూర్వపు తూర్పు పాకిస్థాన్‌కు (ఇప్పటి బంగ్లాదేశ్) చెందిన వారు. 1950 ఆరంభం దశలో వారు పశ్చిమ బెంగాల్‌కు వలస వచ్చారు. మతపరమైన వేధింపులకు తాళలేక బెంగాల్‌కు వచ్చి నివసిస్తున్నారు. బెంగాల్‌లో ఈ తెగ వారు 30 లక్షల మంది వరకూ ఉన్నారు. నార్త్, సౌత్ 24 పరగణా జిల్లాల్లోని కనీసం ఐదు లోక్‌సభ స్థానాల పరిధిలో వీరి సంఖ్య ఎక్కువగా ఉంది. వీరి మద్దతు ఉన్న పార్టీలకే విజయావకాశాలు ఉన్నాయి. అయితే నాలుగు దశాబ్దాలు దాటినా ఇప్పటికీ వీరిలో అసంఖ్యాకులు భారతీయ పౌరసత్వం పొందలేదు. ఓటర్లుగా అవకాశం పొందలేదు. ఈ ప్రాంతంలో ఈ వర్గాన్ని ఉద్ధేశించి మోడీ తమ ప్రసంగం సాగించారు. బిజెపికి సరికొత్త ఓటు దన్ను కల్పించేందుకు యత్నించారు. ఈ ప్రాంతపు మతూవా మహాసంఘ్ బిజెపికి అనుబంధంగా ఉంది.

ముందు మీ గెలుపు చూసుకోండి

మోడీ, రాజ్‌నాథ్‌లపై మమత ఫైర్



కోల్‌కతా: పశ్చిమ బెంగాల్‌లో విజయం సాధిస్తామని కలలుకనే ముందు ప్రధానమంత్రి నరేంద్రమోడీ, హోంమంత్రి రాజ్‌నాథ్ సింగ్ తమ సొంత లోక్‌సభ స్థానాల్లో గెలుస్తామా లేదా అన్నది ఆలోచించుకోవాలని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ శనివారం ఎద్దేవా చేశారు. బిజెపి నాయకులు బయటివారే కానీ, పశ్చిమ బెంగాల్‌కు చెందిన వారు కాదని, ఈ రాష్ట్ర సంస్కృతి, ఆచారాల గురించి వారికి తెలిసింది శూన్యమని మమతా బెనర్జీ పరిహసించారు. పశ్చిమ బెంగాల్‌లో శనివారం జరిగిన రెండు ర్యాలీల్లో మోడీ, రాజ్‌నాథ్ సింగ్ మమతా బెనర్జీపై ఘాటు విమర్శలు చేసిన కొద్దిసేపటికే మమతా వారిద్దరిపై ఫైరయ్యారు. 'పశ్చిమ బెంగాల్‌లో వారికి (బిజెపి) నాయకులు లేరు. రాష్ట్రం గురించి తెలీని బయటివారిని తీసుకొస్తున్నారు. అలాంటివారు ఎన్నికల ముందు వస్తారు. తర్వాత వెళ్లిపోతారు. రాష్ట్ర ప్రజలతో వారికి సంబంధం లేదు. బెంగాల్ గురించి ఆలోచించే ముందు వారి సొంత రాష్ట్రాల గురించి ఆలోచించాలి. మోడీ తన సొంత నియోజకవర్గం వారణాసి నుంచి గెలవగలరా?' అని మమతా బెనర్జీ ప్రశ్నించారు.



బ్యాగులో పులిపిల్ల.. చెన్నైలో స్వాధీనం

చెన్నై : చిరుత పులి పిల్లను స్మగ్లింగ్ చేస్తున్న వ్యక్తిని చెన్నై ఎయిర్‌పోర్టులో పోలీసులు అరెస్టు చేశారు. బ్యాంకాక్ నుంచి వచ్చిన ఓ ప్రయాణికుడి బ్యాగేజ్ చెక్ చేస్తున్న సమయంలో నెలన్నర వయసు ఉన్న చిరుత పులి పిల్ల బయటపడింది. ఈ క్రమంలో ఎయిర్‌పోర్టు ఇంటెలిజెన్స్ అధికారులు దానిని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం చెన్నైలోని ఆరినగర్ అన్నా జువాలాజికల్ పార్కుకు తరలించారు. కాగా భయంతో వణికిపోతున్న చిరుత పులి పిల్లను ఎయిర్‌పోర్టు సిబ్బంది అక్కున చేర్చుకున్నారు. అనంతరం దానికి పాలు పట్టించారు. శనివారం జరిగిన ఈ ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం నెటిజన్లను ఆకర్షిస్తోంది.

వాద్రాకు తాత్కాలిక బెయిల్



న్యూఢిల్లీ: మనీ లాండరింగ్ కేసులో రాబర్ట్ వాద్రాకు ఢిల్లీ కోర్టు శనివారం తాత్కాలిక బెయిల్ మంజూరు చేసింది. ఫిబ్రవరి 16 వరకు ఆయనకు బెయిల్ మంజూరు చేశామని, ఆ తర్వాత ఆయన విచారణకు హాజరవుతారని న్యాయమూర్తి పేర్కొన్నారు. ఫిబ్రవరి 6న జరగనున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఇడి) విచారణకు ఆయన సహకరించాలని స్పెషల్ జడ్జి అరవింద్ కుమార్ ఆదేశించారు. అక్రమ నగదు చలామణి ద్వారా లండన్‌లోని 12, బ్రాన్‌స్టన్ స్క్వేర్‌లో 1.9 మిలియన్ పౌన్ల విలువైన ఆస్తిని వాద్రా కొనుగోలు చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. వాద్రాకు ముందస్తు బెయిల్‌ను ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ డిపి సింగ్, న్యాయవాది రితేష్ రానా వ్యతిరేకించారు. 2009లో పెట్రోలియం వ్యవహారంలో వాద్రా ముడుపులు స్వీకరించినట్లు వారు తెలిపారు. ఇవే కాకుండా వాద్రాకు లండన్‌లో 5, 4 మిలియన్ల విలువ గల రెండు ఇళ్లు, ఆరు ఫ్లాట్లు మరిన్ని ఆస్తులు ఉన్నట్లు తెలిపారు. వాద్రా ఇక్కడకు వచ్చి ఆయన ఆస్తుల వివరాలు తెలపాలని కోరుతున్నట్లు రానా పేర్కొన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న తన తల్లికి చికిత్స నిమిత్తం తన కక్షిదారు విదేశాల్లో ఉన్నారని, ఆయన వచ్చిన తర్వాత విచారణలో పాల్గొంటారని వాద్రా తరుపున న్యాయవాది కెటి తులసి తెలిపారు. తనపై రాజకీయ వేధింపులు, దురుద్దేశ్యంతో కేసు నమోద చేశారని బెయిల్ పిటిషన్‌లో వాద్రా పేర్కొన్నారు.

వేర్పాటువాద నేత మిర్వాయిజ్ గృహనిర్బంధం

శ్రీనగర్: మితవాద హురియత్ కాన్ఫరెన్స్ ఛైర్మన్ మిర్వాయిజ్ ఉమర్ ఫారూఖ్‌ను శనివారం గృహ నిర్బంధంలోకి తీసుకున్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ జమ్ము కశ్మీర్ పర్యటనకు ఒక రోజు ముందు ఈ చర్య తీసుకున్నారు. వేర్పాటు వాదులు ఆదివారం పూర్తి బంద్‌కు పిలుపునిచ్చిన నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణకు మిర్వాయిజ్‌ను హౌస్ అరెస్ట్ చేసినట్టు అధికారులు తెలిపారు. నగరంలోని నిగీన్ ప్రాంతంలో ఉన్న మిర్వాయిజ్ నివాసం మెయిన్ గేట్ బయట పోలీస్ కాపలా ఏర్పాటు చేశారు. ప్రధానమంత్రి పర్యటన సందర్భంగా ప్రభుత్వం చాలా ఆందోళనతో ఉందని మిర్వాయిజ్ ట్వీట్ చేశాడు. ప్రధాని మోడీ ఆదివారంనాడు రాష్ట్రంలోని మూడు ప్రాంతాల్లో పర్యటించి, అనేక ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేస్తారు.

పాక్‌కు 250 కోట్ల డాలర్ల చైనా రుణసాయం

ఇస్లామాబాద్: తనకు సన్నిహిత మిత్రదేశం పాకిస్థాన్‌కు చైనా 250 కోట్ల డాలర్ల రుణసాయాన్ని అందిస్తుంది. పాకిస్థాన్ విదేశీ మారక ద్రవ్య నిల్వల పరిస్థితిని చక్కదిదేందుకు చైనా ఈ రుణాల రూపంలో తోడ్పాటునందిస్తోంది. ప్రస్తుతం పాకిస్థాన్‌లో విదేశీ ద్రవ్య నిల్వలు అట్టడుగు స్థాయికి చేరుకున్నాయి. విదేశీ రుణభారం నానాటికీ పెరిగిపోతోంది. ప్రస్తుతం పాకిస్థాన్‌కు అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్), ప్రపంచ బ్యాంక్ నిర్దేశించిన కనీస స్థాయి విదేశీ ద్రవ్య నిలవ 812 కోట్ల అమెరికన్ డాలర్ల కంటే తక్కువే ఉంది. పాక్ వద్ద ఇప్పుడున్న విదేశీ కరెన్సీ నిలవలు ఏడువారాల దిగుమతులకు మాత్రమే సరిపోతుంది. ఇందువల్ల ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్, ప్రపంచ బ్యాంక్ పాక్ బడ్జెట్‌కోసం రుణాలివ్వడం లేదు. 'పాకిస్థాన్‌కోసం చైనా 250 కోట్ల డాలర్లను సెంట్రల్ బ్యాంక్‌లో డిపాజిట్ చేస్తుంది' అని ఆర్థిక మంత్రిత్వశాఖ ఉన్నతాధికారి ఒకరు చెప్పారు.

అండర్ వరల్డ్ డాన్ రవి పూజారి అరెస్ట్



న్యూఢిల్లీ : అండర్ వరల్డ్ డాన్ రవి పూజారిని సెనెగల్ దేశ పోలీసులు అరెస్ట్ చేసినట్లు భారత దర్యాప్తు సంస్థలు శుక్రవారం వెల్లడించాయి. గత నెల 22న పూజారిని సెనెగల్ పోలీసులు అరెస్ట్ చేయగా, జనవరి 26న భారత దౌత్య కార్యాలయానికి సెనెగల్ దేశ అధికారులు సమాచారం అందించారని పేర్కొన్నాయి. ఆఫ్రికా ఖండంలో పశ్చిమ తీరంలోసెనెగల్ ఉంది. పూజారి గతంలో మరో గ్యాంగ్‌స్టర్ చోట రాజన్‌తో కలిసి పనిచేశాడు. కిడ్నాప్‌లు, హత్యలు, అపహరణ వంటి కేసుల్లో పూజారి కీలక నిందితుడు. సంవత్సరం క్రితం గుజరాత్ యువనాయకుడు జిఘ్నేష్ మేవానిని చంపుతానని బెదిరించనట్టు పూజారిపై ఆరోపణలు రావటంతో గుజరాత్ పోలీసులు కేసు నమోదు చేశారు. అంతకుమునుపు బాలీవుడ్ ప్రముఖులైన మహేష్ భట్, ఫరాఖాన్లపై కూడా బెదిరింపులకు పాల్పడ్డట్టు ముంబయి పోలీసులు వెల్లడించారు.

తుంబ్డే అరెస్టు సరికాదు

వెంటనే విడుదల చేయాలి: పుణే కోర్టు ఆదేశం



పుణే : ఎల్గార్ పరిషద్ కేసులో దళిత మేధావి ఆనంద్ తెలుతుంబ్డే అరెస్టు అక్రమం అని స్థానిక సెషన్స్ కోర్టు స్పష్టం చేశారు. ఆయనను వెంటనే విడుదల చేయాలని ఆదేశించింది. ఆనంద్ గోవా ఇనిస్ట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్‌లో ప్రొఫెసర్. ఎల్గార్ కేసుకు సంబంధించి శనివారం తెల్లవారు జాముననే ముంబై విమానాశ్రయంలో అరెస్టు చేశారు. ఆయనపై ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలనే అభ్యర్థనను సుప్రీంకోర్టు తిరస్కరిస్తూ, నాలుగు వారాల పాటు అరెస్టు కాకుండా రక్షణ కల్పించిన విషయాన్ని అదనపు సెషన్స్ జడ్జి కిశోర్ వదానే గుర్తు చేశారు. సుప్రీం కోర్టు కల్పించిన భద్రత ఈ నెల 11వ తేదీ వరకూ ఉందని, ఈ దశలో ఇప్పుడు అరెస్టు చేయడం తగదని న్యాయమూర్తి తెలిపారు. అరెస్టు కాకుండా ఆయనకు గడువు ఇచ్చారు. ఈ లోగా చట్టపరమైన సాయం కోసం ఆశ్రయించుకునే అవకాశాన్ని అత్యున్నత న్యాయస్థానం కల్పించింది. దీనికి ముందుగానే ఆయనను అదుపులోకి తీసుకోవడం కుదరదని వెంటనే విడుదల చేయాలని ఆదేశించారు. యాంటిసిపేటరీ బెయిల్ దరఖాస్తును సెషన్స్ కోర్టు శుక్రవారం తోసిపుచ్చింది. బెయిల్ దరఖాస్తును సెషన్స్ కోర్టు వారు తిరస్కరించినందున, వెంటనే ఆయనను అరెస్టు చేసే నిర్ణయం తీసుకున్నామని పుణే అసిస్టెంట్ పోలీసు కమిషనర్ శివాజీ పవార్ తమ వివరణ ఇచ్చుకున్నారు.

ఇండియాకు మొదటి చినూక్ హెలికాప్టర్

అందజేసిన అమెరికా



న్యూఢిల్లీ: భారతదేశానికి అమెరికా అందించాల్సిన చినూక్ హెలికాప్టర్లలో మొదటి చాపర్‌ను శనివారం అధికారికంగా అందజేసింది. ఫిలడెల్ఫియాలోని బోయింగ్ ఫెసిలిటీ కేంద్రంలో అమెరికాలో భారత రాయబారి హర్ష్ శ్రింగ్లా సమక్షంలో జరిగిన ఇండియా – చినూక్ ట్రాన్స్‌ఫర్ సెరిమనీలో మొదటి హెలికాప్టర్‌ను అందించారు. ఎయిర్ హెడ్ క్వార్టర్స్ (వాయుభవన్) నుంచి ఎయిర్ మార్షల్ ఎ.దేవ్, న్యూయార్క్‌లో ఇండియా కాన్సుల్ జనరల్ సందీప్ చక్రవర్తి, ఎయిర్ ఎటాచీ ఎయిర్ సిఎండిఇ శివానంద్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాయబారి శ్రింగ్లా మాట్లాడుతూ, ఇండియా– అమెరికాల మధ్య పారిశ్రామిక భాగస్వామ్యం పెంపొందుతోంది. ఇండియాలోనే బోయింగ్ తయారు చేయాలని కట్టుబడి ఉన్నందుకు పశంసిస్తున్నాను' అన్నారు. 22 ఎహెచ్ – 64 ఇ ఎపాచీ ఎటాక్ హెలికాప్టర్లు, 15 సిహెచ్–47(ఐ) చినూక్ ట్రాన్స్‌పోర్ట్ హెలికాప్టర్లకోసం భారతదేశం 2015లో అమెరికాకు ఆర్డర్ చేసింది. 'ఎహెచ్ – 64 ఇ ఎపాచీ ఎటాక్, సిహెచ్–47(ఐ) చినూక్ ట్రాన్స్‌పోర్ట్ హెలికాప్టర్లు విమానాల్లో అత్యాధునిక మోడళ్లు. ఈ ఏడాదిలోనే వీటన్నింటినీ అమెరికా మనకు అందిస్తుంది. ఎపాచీ అనేది ప్రపంచంలోనే లీడింగ్‌లో ఉన్న మల్టీ రోల్ ఎటాక్ హెలికాప్టర్. సిహెచ్–47(ఐ) చినూక్ ట్రాన్స్‌పోర్ట్ హెలికాప్టర్ అనేది అడ్వాన్స్‌డ్ మల్టీ మిషన్ హెలికాప్టర్. ఈ రెండు రకాల హెలికాప్టర్లను అమెరికా ఆర్మీ వినియోగిస్తోంది' అని బోయింగ్ సంస్థ తెలిపింది.

పలు పాక్ నగరాల్లో భూకంపం

రిక్టర్ స్కేల్‌పై 5.8 తీవ్రతతో నమోదు

ఇస్లామాబాద్ : పాకిస్థాన్ ఉత్తరాన ఉన్న అనేక నగరాల్ని శనివారం భూకంపం కుదిపేసింది. దీని తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 5.8 గా నమోదైనట్టు వాతావరణశాఖ తెలిపింది. అయితే ఆస్తి నష్టం, ప్రాణ నష్టానికి సంబంధించిన సమాచారం ఏదీ వెంటనే అందలేదు. ఆఫ్ఘన్– పాకిస్థాన్ సరిహద్దులో సెంట్రల్ ఆఫ్ఘనిస్థాన్ నుంచి పాక్ ఉత్తరభాగం వరకు విస్తరించిన హిందూ కుష్ పర్వతశ్రేణుల్లో 208 కిలోమీటర్ల లోతులో ఈ భూకంపకేంద్రం ఉందని ఇస్లామాబాద్‌లోని పాకిస్థాన్ వాతావరణ శాఖకు చెందిన నేషనల్ సిస్మిక్ మోనిటరింగ్ సెంటర్ తెలిపింది. పాకిస్థాన్‌లోని పెషావర్, రావల్పిండి, లాహోర్; కోహట్, స్వాత్, మియాన్‌వలి, సర్గోధ నగరాల్లో భూమి కంపించింది. శనివారం ఉదయం 7.38కి కరాచీలో స్వల్పంగా భూమి కంపించింది. దీని తీవ్రత 2.9గా నమోదైంది.



వారణాసి రైల్వే స్టేషన్ నుంచి బయలుదేరడానికి సిద్ధంగా ఉన్న వందే భారతి ఎక్స్‌ప్రెస్ (రైలు 18) వద్ద ప్రయాణికుల హడావుడి

సిబిఐ కొత్త చీఫ్ రుషికుమార్ శుక్లా

- అలోక్‌వర్మ స్థానంలో నియామకం
- ఎంపిక చేసిన సెలెక్షన్ కమిటీ
- సుప్రీం అసంతృప్తి నేపథ్యంలో సమావేశమైన కమిటీ



న్యూఢిల్లీ: మధ్యప్రదేశ్ పోలీస్‌శాఖ మాజీ అధిపతి రిషి కుమార్ శుక్లాను సిబిఐ అధిపతిగా శనివారం నియమించినట్టు సిబ్బంది మంత్రిత్వశాఖ ఆదేశాన్ని జారీ చేసింది. శుక్లా రెండేళ్లపాటు ఈ పదవిలో ఉంటారు. 1983 బ్యాచ్‌కి చెందిన ఐపిఎస్ అధికారి శుక్లా ప్రస్తుతం భోపాల్‌లో మధ్యప్రదేశ్ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా ఉన్నారు. జనవరి 10న సిబిఐ డైరెక్టర్ పదవి నుంచి తొలగించబడిన అలోక్ కుమార్ వర్మ స్థానంలో శుక్లాను నియమించారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ సారథ్యంలోని సెలెక్షన్ కమిటీ జనవరి 24న, ఫిబ్రవరి 1న రెండు సార్లు సమావేశమైన తర్వాత శుక్లా నియామకం జరిగింది. శుక్రవారం జరిగిన సెలెక్షన్ కమిటీ రెండో సమావేశంలో శుక్లా పేరును జాబితాలో చేర్చారు.

సుప్రీం అసంతృప్తి

సిబిఐకి తాత్కాలిక డైరెక్టర్‌ను నియమించడంపట్ల సుప్రీం కోర్టు శుక్రవారం అసంతృప్తి వ్యక్తం చేయడమే కాక, దర్యాప్తు ఏజెన్సీకి కేంద్రం తక్షణమే రెగ్యులర్ చీఫ్‌ను నియమించాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలో చోటుచేసుకున్న ఈ పరిణామం ప్రాధాన్యతను సంతరించుకుంది. సిబిఐ డైరెక్టర్ పదవి సున్నితమైందే కాదు, కీలకమైంది కూడా. తాత్కాలిక డైరెక్టర్‌ను ఎక్కువ కాలం కొనసాగించడం మంచిది కాదని అత్యున్నత న్యాయస్థానం అభిప్రాయపడింది. ప్రభుత్వం ఇంతవరకు రెగ్యులర్ డైరెక్టర్‌ను ఎందుకు నియమించలేదో తెలియజేయాలని విజ్ఞప్తి చేసింది.

ప్రధాని నివాసంలో కమిటీ సమావేశం

జనవరి 10న అవమానకరమైన రీతిలో అలోక్ వర్మను తొలగించినప్పటి నుంచి సిబిఐ అధిపతి పదవి ఖాళీగానే ఉంది. అంతకు ముందు గుజరాత్ కేడర్ ఐపిఎస్ అధికారి రాకేష్ అస్థానా అవినీతిని వర్మ తీవ్రంగా వ్యతిరేకించారు. ఇద్దరి మధ్యా గొడవలు జరిగాయి. అవినీతిపై ఇద్దరూ ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకున్నారు. వర్మను పదవి నుంచి తొలగించిన తర్వాత ఎం. నాగేశ్వరరావు సిబిఐ తాత్కాలిక అధిపతిగా పనిచేస్తున్నారు. శుక్రవారంనాడు ప్రధానమంత్రి నివాసంలో గంటసేపు జరిగిన సమావేశానికి భారత ప్రధాన న్యాయమూర్తి రంజన్ గొగోయ్, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ ఎంపి మల్లికార్జున్ ఖర్గే హాజరయ్యారు. ప్రధానమంత్రి సారథ్యంలోని ప్యానెల్ వర్మను సిబిఐ డైరెక్టర్ పదవినుంచి తొలగించిన తర్వాత, అంతగా ప్రాధాన్యంలేని ఫైర్ సర్వీసెస్, సివిల్ సర్వీసెస్, హోంగార్డ్స్ డైరెక్టర్ జనరల్ పదవికి ఆయనను నామినేట్ చేశారు. అయితే వర్మ ఆ ఆఫర్‌ను తిరస్కరించారు. 2017 జూలై 31న తనకు 60 ఏళ్లు పూర్తయి, పదవీ విరమణ వయసు దాటింది కనుక, ప్రభుత్వం ఆ విషయాన్ని పరిశీలించాలని వర్మ కోరారు. 2017 ఫిబ్రవరి 1న వర్మను సిబిఐ అధిపతిగా రెండేళ్ల కాలానికి నియమించారు. గత గురువారంతో వర్మ పదవీ కాలం ముగిసింది.

Printed and Published by **Tumu Mohan Rao** on behalf of Moveon Media Private Limited, Printed at M/s. JAGATI PUBLICATIONS LIMITED, Sakshi Press, D-75 & C-52, Industrial Estate (APIE), Balanagar-500037 Medchel-Malkajgiri District, TELANGANA and Published from H.No.1-1-60/7A, 4th floor Beacon towers, street no.13, Jawaharnagar, near RTC X Roads Hyderabad-500020 Telangana state, Editor : **Anjaiah Polisetty**, RNI No. TELTEL/2012/42234. Email Id. editor@manatelangana.org. Phone No.040-27655666

ధ్రువ హిమతాకిడితో మరో మంచుఖండంగా మారుతోన్న అమెరికా తల్లడిల్లుతోంది. పలు ప్రాంతాలలో ఉష్ణోగ్రతలు మైనస్ 40 డిగ్రీల కన్నా తక్కువ స్థాయికి పడిపోవడంతో చాలా రోజులుగా ప్రజలు ఇళ్లల్లోనే బందీలుగా మారారు. ప్రత్యేకించి ఇప్పుడు మినియాపోలిస్, చికాగో, న్యూజెర్సీ, డెట్రాయిట్ వంటి పలు ప్రాంతాలు అత్యల్ప ఉష్ణోగ్రతల ప్రభావంతో తల్లడిల్లుతున్నాయి. మంచు కురుస్తూ మనసును చివుక్కు మన్పిస్తున్న అమెరికాలో ఇప్పుడు పలు విచిత్రాలు చోటుచేసుకుంటున్నాయి.

విశాల

పౌరసత్వ బిల్లు తప్పనిసరి

- బిజెపిని చూసి మమత కాళ్ల కింద నేల కదులుతోంది
- కాంగ్రెస్ రైతు రుణమాఫీ హామీ కంటితుడుపు
- పశ్చిమ బెంగాల్ సభలలో ప్రధాని మోడీ





ఠాకూర్‌నగర్/24పరగణాలు : తర తరాల మతపర వేధింపుల నుంచి రక్షించేందుకు పౌరసత్వ(సవరణ) బిల్లు అత్యవసరం అని ప్రధాని నరేంద్రమోడీ చెప్పారు. అప్పుడే మతపరమైన వివక్ష ఎదుర్కొన్న వారికి న్యాయం జరుగుతుందని, గౌరవం పెరుగుతుందన్నారు. పశ్చిమ బెంగాల్‌లో ప్రధాని మోడీ శనివారం వివిధ సభలలో ప్రసంగించారు. తనకు కీలక రాజకీయ ప్రత్యర్థిగా నిలిచిన బెంగాల్ సిఎం మమత బెనర్జీ స్వస్థలంలో ప్రధాని సభలు ఎన్నికల ప్రచార సంరంభాన్ని తలపించాయి. బిజెపి వైపు ఇక్కడి ప్రజల ఆదరాభిమానాలు పెరుగుతున్నాయని, తమ పట్ల ప్రజలు వాత్సల్యం కనబరుస్తున్నారన్నారు. దీంతో ముఖ్యమంత్రి మమత కాళ్ల కింద నేల జారిపోతోంది, కోటలకు బీటలు పడుతున్నాయనే అసహనం నెలకొందని మోడీ తెలిపారు. అధికార టిఎంసి నేతలు, కార్యకర్తలు బిజెపి కార్యకర్తలపై దాడులకు దిగుతన్నారని, హింసాకాండకు పాల్పడుతున్నారని మోడీ ఆరోపించారు. కేంద్రం తీసుకువచ్చే ప్రతి పథకాన్ని తప్పుపట్టడమే పనిగా ఇక్కడి పాలక పక్షం వ్యవహరిస్తోందని అన్నారు. కేంద్రం ప్రత్యేకించి ఈశాన్య ప్రాంత ప్రజలకు సరైన న్యాయం, అంతకు మించి గౌరవం దక్కేలా చేసేందుకు పౌరసత్వ బిల్లును తీసుకువచ్చినట్లు , ఇది వేధింపుల పర్వం నుంచి ప్రజలను రక్షిస్తుందని బిల్లుకు ప్రధాని మద్దతు ప్రకటించారు. 'రెండు ముక్కలుగా చీలిపోయిన తరువాత భారత్‌కు స్వాతంత్ర్యం లభించింది. ప్రజలు తమకు ఇష్టమైన దేశంలో ఉండొచ్చునని ఆశించారు. అయితే అందుకు విరుద్ధంగా జరిగింది. హిందువులు, సిక్కులు, జైన్లు, పార్శీలపై మతపరమైన విద్వేషంతో దాడులు జరిగాయి. వేధింపులకు గురయ్యారు. దీనిని దృష్టిలో పెట్టుకునే కేంద్రం పౌరసత్వ బిల్లు తీసుకువచ్చింది. వేరే ప్రాంతాల్లోని హిందువులు, సిక్కులు ఇతరులు భారత్‌కు తప్ప వేరే ప్రాంతాలకు వెళ్లలేరు. ఆ విధంగా ఇక్కడికి వచ్చిన వారికి సరైన న్యాయం కల్పించాలా? వద్దా? వారికి గౌరవం దక్కాలా? వద్దా' అని మోడీ నిలదీశారు. బిల్లుకు తృణమూల్ వారు మద్దతు ప్రకటించాలని, పార్లమెంట్‌లో ఇది ఆమోదం పొందేలా చూడాల్సి ఉందని కోరారు. కాంగ్రెస్ పేర్కొంటున్న రుణమాఫీ కేవలం కంటితుడుపు చర్య అని, రైతులకు మేలు కల్పించే దిశలో తమ ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మోడీ వివరించారు.

స్వల్ప తొక్కిసలాట.. ప్రసంగం నిలిపివేత...

మతూవా వర్గ సభలో ప్రధాని ఆవేశంగా మాట్లాడుతూ, మమత బెనర్జీపై తీవ్ర విమర్శలు చేస్తున్న దశలోనే సభలో ఒక్కసారిగా గందరోగళం చెలరేగింది. సభలో వెనుక వైపున ఉన్న వారు ఉరుకులు పరుగులపై ముందుకు దూసుకువచ్చారు. దీనితో తొక్కిసలాట జరిగి పలువురు గాయపడ్డారు. వెనుక వైపు ఉన్న వారు ముందుకు దూసుకువచ్చే క్రమంలో అడ్డుగా ఉన్న బారికేడ్లను తీసి పడేశారు. ఓ వైపు ప్రధాని మోడీ వేదిక నుంచి సభికులు శాంతంగా ఉండాలని, ఎక్కడివారు అక్కడనే ఉండాలని కోరారు. సభా వేదిక ముందు ఉన్న కుర్చీలను తీసి దూరంగా పారేశారు. వేదికకు చాలా దగ్గరికి రావడానికి యత్నించారు. ఈ దశలో పలువురికి గాయాలు అయ్యాయి. గాయపడ్డ వారిలో పలువురు మహిళలు, పిల్లలు కూడా ఉన్నారు. పరిస్థితి మరింతగా దిగజారుతూ ఉండటంతో మోడీ తమ ప్రసంగాన్ని 14 నిమిషాలలో ముగించి వేసి, వేదిక నుంచి చకచకా వెళ్లిపొయ్యారు. ప్రధానిని అతిదగ్గరినుంచి చూసేందుకు వెనుక ఉన్న వారు ముందుకు దూసుకురావడంతోనే తొక్కిసలాట జరిగిందని సీనియర్ పోలీసు అధికారి ఒకరు తెలిపారు.

మతువాలను ఆకర్షించేందుకు బిజెపి యత్నం

ఠాకూర్‌నగర్‌లో మతూవా షెడ్యూల్ తెగల సభలో ప్రధాని మాట్లాడారు. ఇక్కడి మతూవాలు పూర్వపు తూర్పు పాకిస్థాన్‌కు (ఇప్పటి బంగ్లాదేశ్) చెందిన వారు. 1950 ఆరంభం దశలో వారు పశ్చిమ బెంగాల్‌కు వలస వచ్చారు. మతపరమైన వేధింపులకు తాళలేక బెంగాల్‌కు వచ్చి నివసిస్తున్నారు. బెంగాల్‌లో ఈ తెగ వారు 30 లక్షల మంది వరకూ ఉన్నారు. నార్త్, సౌత్ 24 పరగణా జిల్లాల్లోని కనీసం ఐదు లోక్‌సభ స్థానాల పరిధిలో వీరి సంఖ్య ఎక్కువగా ఉంది. వీరి మద్దతు ఉన్న పార్టీలకే విజయావకాశాలు ఉన్నాయి. అయితే నాలుగు దశాబ్దాలు దాటినా ఇప్పటికీ వీరిలో అసంఖ్యాకులు భారతీయ పౌరసత్వం పొందలేదు. ఓటర్లుగా అవకాశం పొందలేదు. ఈ ప్రాంతంలో ఈ వర్గాన్ని ఉద్దేశించి మోడీ తమ ప్రసంగం సాగించారు. బిజెపికి సరికొత్త ఓటు దన్ను కల్పించేందుకు యత్నించారు. ఈ ప్రాంతపు మతూవా మహాసంఘ్ బిజెపికి అనుబంధంగా ఉంది.

ముందు మీ గెలుపు చూసుకోండి

మోడీ, రాజ్‌నాథ్‌లపై మమత ఫైర్



కోల్‌కతా: పశ్చిమ బెంగాల్‌లో విజయం సాధిస్తామని కలలుకనే ముందు ప్రధానమంత్రి నరేంద్రమోడీ, హోంమంత్రి రాజ్‌నాథ్ సింగ్ తమ సొంత లోక్‌సభ స్థానాల్లో గెలుస్తామా లేదా అన్నది ఆలోచించుకోవాలని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ శనివారం ఎద్దేవా చేశారు. బిజెపి నాయకులు బయటివారే కానీ, పశ్చిమ బెంగాల్‌కు చెందిన వారు కాదని, ఈ రాష్ట్ర సంస్కృతి, ఆచారాల గురించి వారికి తెలిసింది శూన్యమని మమతా బెనర్జీ పరిహసించారు. పశ్చిమ బెంగాల్‌లో శనివారం జరిగిన రెండు ర్యాలీల్లో మోడీ, రాజ్‌నాథ్ సింగ్ మమతా బెనర్జీపై ఘాటు విమర్శలు చేసిన కొద్దిసేపటికే మమతా వారిద్దరిపై ఫైరయ్యారు. 'పశ్చిమ బెంగాల్‌లో వారికి (బిజెపి) నాయకులు లేరు. రాష్ట్రం గురించి తెలీని బయటివారిని తీసుకొస్తున్నారు. అలాంటివారు ఎన్నికల ముందు వస్తారు. తర్వాత వెళ్లిపోతారు. రాష్ట్ర ప్రజలతో వారికి సంబంధం లేదు. బెంగాల్ గురించి ఆలోచించే ముందు వారి సొంత రాష్ట్రాల గురించి ఆలోచించాలి. మోడీ తన సొంత నియోజకవర్గం వారణాసి నుంచి గెలవగలరా?' అని మమతా బెనర్జీ ప్రశ్నించారు.



బ్యాగులో పులిపిల్ల.. చెన్నైలో స్వాధీనం

చెన్నై : చిరుత పులి పిల్లను స్మగ్లింగ్ చేస్తున్న వ్యక్తిని చెన్నై ఎయిర్‌పోర్టులో పోలీసులు అరెస్టు చేశారు. బ్యాంకాక్ నుంచి వచ్చిన ఓ ప్రయాణికుడి బ్యాగేజ్ చెక్ చేస్తున్న సమయంలో నెలన్నర వయసు ఉన్న చిరుత పులి పిల్ల బయటపడింది. ఈ క్రమంలో ఎయిర్‌పోర్టు ఇంటెలిజెన్స్ అధికారులు దానిని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం చెన్నైలోని ఆరినగర్ అన్నా జువాలాజికల్ పార్కుకు తరలించారు. కాగా భయంతో వణికిపోతున్న చిరుత పులి పిల్లను ఎయిర్‌పోర్టు సిబ్బంది అక్కున చేర్చుకున్నారు. అనంతరం దానికి పాలు పట్టించారు. శనివారం జరిగిన ఈ ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం నెటిజన్లను ఆకర్షిస్తోంది.

వాద్రాకు తాత్కాలిక బెయిల్



న్యూఢిల్లీ: మనీ లాండరింగ్ కేసులో రాబర్ట్ వాద్రాకు ఢిల్లీ కోర్టు శనివారం తాత్కాలిక బెయిల్ మంజూరు చేసింది. ఫిబ్రవరి 16 వరకు ఆయనకు బెయిల్ మంజూరు చేశామని, ఆ తర్వాత ఆయన విచారణకు హాజరవుతారని న్యాయమూర్తి పేర్కొన్నారు. ఫిబ్రవరి 6న జరగనున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఇడి) విచారణకు ఆయన సహకరించాలని స్పెషల్ జడ్జి అరవింద్ కుమార్ ఆదేశించారు. అక్రమ నగదు చలామణి ద్వారా లండన్‌లోని 12, బ్రాన్‌స్టన్ స్క్వేర్‌లో 1.9 మిలియన్ పౌన్ల విలువైన ఆస్తిని వాద్రా కొనుగోలు చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. వాద్రాకు ముందస్తు బెయిల్‌ను ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ డిపి సింగ్, న్యాయవాది రితేష్ రానా వ్యతిరేకించారు. 2009లో పెట్రోలియం వ్యవహారంలో వాద్రా ముడుపులు స్వీకరించినట్లు వారు తెలిపారు. ఇవే కాకుండా వాద్రాకు లండన్‌లో 5, 4 మిలియన్ల విలువ గల రెండు ఇళ్లు, ఆరు ఫ్లాట్లు మరిన్ని ఆస్తులు ఉన్నట్లు తెలిపారు. వాద్రా ఇక్కడకు వచ్చి ఆయన ఆస్తుల వివరాలు తెలపాలని కోరుతున్నట్లు రానా పేర్కొన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న తన తల్లికి చికిత్స నిమిత్తం తన కక్షిదారు విదేశాల్లో ఉన్నారని, ఆయన వచ్చిన తర్వాత విచారణలో పాల్గొంటారని వాద్రా తరుపున న్యాయవాది కెటి తులసి తెలిపారు. తనపై రాజకీయ వేధింపులు, దురుద్దేశ్యంతో కేసు నమోద చేశారని బెయిల్ పిటిషన్‌లో వాద్రా పేర్కొన్నారు.

వేర్పాటువాద నేత మిర్వాయిజ్ గృహనిర్బంధం

శ్రీనగర్: మితవాద హురియత్ కాన్ఫరెన్స్ ఛైర్మన్ మిర్వాయిజ్ ఉమర్ ఫారూఖ్‌ను శనివారం గృహ నిర్బంధంలోకి తీసుకున్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ జమ్ము కశ్మీర్ పర్యటనకు ఒక రోజు ముందు ఈ చర్య తీసుకున్నారు. వేర్పాటు వాదులు ఆదివారం పూర్తి బంద్‌కు పిలుపునిచ్చిన నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణకు మిర్వాయిజ్‌ను హౌస్ అరెస్ట్ చేసినట్టు అధికారులు తెలిపారు. నగరంలోని నిగీన్ ప్రాంతంలో ఉన్న మిర్వాయిజ్ నివాసం మెయిన్ గేట్ బయట పోలీస్ కాపలా ఏర్పాటు చేశారు. ప్రధానమంత్రి పర్యటన సందర్భంగా ప్రభుత్వం చాలా ఆందోళనతో ఉందని మిర్వాయిజ్ ట్వీట్ చేశాడు. ప్రధాని మోడీ ఆదివారంనాడు రాష్ట్రంలోని మూడు ప్రాంతాల్లో పర్యటించి, అనేక ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేస్తారు.

పాక్‌కు 250 కోట్ల డాలర్ల చైనా రుణసాయం

ఇస్లామాబాద్: తనకు సన్నిహిత మిత్రదేశం పాకిస్థాన్‌కు చైనా 250 కోట్ల డాలర్ల రుణసాయాన్ని అందిస్తుంది. పాకిస్థాన్ విదేశీ మారక ద్రవ్య నిల్వల పరిస్థితిని చక్కదిదేందుకు చైనా ఈ రుణాల రూపంలో తోడ్పాటునందిస్తోంది. ప్రస్తుతం పాకిస్థాన్‌లో విదేశీ ద్రవ్య నిల్వలు అట్టడుగు స్థాయికి చేరుకున్నాయి. విదేశీ రుణభారం నానాటికీ పెరిగిపోతోంది. ప్రస్తుతం పాకిస్థాన్‌కు అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్), ప్రపంచ బ్యాంక్ నిర్దేశించిన కనీస స్థాయి విదేశీ ద్రవ్య నిలవ 812 కోట్ల అమెరికన్ డాలర్ల కంటే తక్కువే ఉంది. పాక్ వద్ద ఇప్పుడున్న విదేశీ కరెన్సీ నిలవలు ఏడువారాల దిగుమతులకు మాత్రమే సరిపోతుంది. ఇందువల్ల ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్, ప్రపంచ బ్యాంక్ పాక్ బడ్జెట్‌కోసం రుణాలివ్వడం లేదు. 'పాకిస్థాన్‌కోసం చైనా 250 కోట్ల డాలర్లను సెంట్రల్ బ్యాంక్‌లో డిపాజిట్ చేస్తుంది' అని ఆర్థిక మంత్రిత్వశాఖ ఉన్నతాధికారి ఒకరు చెప్పారు.

అండర్ వరల్డ్ డాన్ రవి పూజారి అరెస్ట్



న్యూఢిల్లీ : అండర్ వరల్డ్ డాన్ రవి పూజారిని సెనెగల్ దేశ పోలీసులు అరెస్ట్ చేసినట్లు భారత దర్యాప్తు సంస్థలు శుక్రవారం వెల్లడించాయి. గత నెల 22న పూజారిని సెనెగల్ పోలీసులు అరెస్ట్ చేయగా, జనవరి 26న భారత దౌత్య కార్యాలయానికి సెనెగల్ దేశ అధికారులు సమాచారం అందించారని పేర్కొన్నాయి. ఆఫ్రికా ఖండంలో పశ్చిమ తీరంలోసెనెగల్ ఉంది. పూజారి గతంలో మరో గ్యాంగ్‌స్టర్ చోట రాజన్‌తో కలిసి పనిచేశాడు. కిడ్నాప్‌లు, హత్యలు, అపహరణ వంటి కేసుల్లో పూజారి కీలక నిందితుడు. సంవత్సరం క్రితం గుజరాత్ యువనాయకుడు జిఘ్నేష్ మేవానిని చంపుతానని బెదిరించనట్టు పూజారిపై ఆరోపణలు రావటంతో గుజరాత్ పోలీసులు కేసు నమోదు చేశారు. అంతకుమునుపు బాలీవుడ్ ప్రముఖులైన మహేష్ భట్, ఫరాఖాన్లపై కూడా బెదిరింపులకు పాల్పడ్డట్టు ముంబయి పోలీసులు వెల్లడించారు.

తుంబ్డే అరెస్టు సరికాదు

వెంటనే విడుదల చేయాలి: పుణే కోర్టు ఆదేశం



పుణే : ఎల్గార్ పరిషద్ కేసులో దళిత మేధావి ఆనంద్ తెలుతుంబ్డే అరెస్టు అక్రమం అని స్థానిక సెషన్స్ కోర్టు స్పష్టం చేశారు. ఆయనను వెంటనే విడుదల చేయాలని ఆదేశించింది. ఆనంద్ గోవా ఇనిస్ట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్‌లో ప్రొఫెసర్. ఎల్గార్ కేసుకు సంబంధించి శనివారం తెల్లవారుజాముననే ముంబై విమానాశ్రయంలో అరెస్టు చేశారు. ఆయనపై ఎఫ్‌ఐఆర్‌ను కొట్టివేయాలనే అభ్యర్థనను సుప్రీంకోర్టు తిరస్కరిస్తూ, నాలుగు వారాల పాటు అరెస్టు కాకుండా రక్షణ కల్పించిన విషయాన్ని అదనపు సెషన్స్ జడ్జి కిశోర్ వదానే గుర్తు చేశారు. సుప్రీం కోర్టు కల్పించిన భద్రత ఈ నెల 11వ తేదీ వరకూ ఉందని, ఈ దశలో ఇప్పుడు అరెస్టు చేయడం తగదని న్యాయమూర్తి తెలిపారు. అరెస్టు కాకుండా ఆయనకు గడువు ఇచ్చారు. ఈ లోగా చట్టపరమైన సాయం కోసం ఆశ్రయించుకునే అవకాశాన్ని అత్యున్నత న్యాయస్థానం కల్పించింది. దీనికి ముందుగానే ఆయనను అదుపులోకి తీసుకోవడం కుదరదని వెంటనే విడుదల చేయాలని ఆదేశించారు. యాంటిసిపేటరీ బెయిల్ దరఖాస్తును సెషన్స్ కోర్టు శుక్రవారం తోసిపుచ్చింది. బెయిల్ దరఖాస్తును సెషన్స్ కోర్టు వారు తిరస్కరించినందున, వెంటనే ఆయనను అరెస్టు చేసే నిర్ణయం తీసుకున్నామని పుణే అసిస్టెంట్ పోలీసు కమిషనర్ శివాజీ పవార్ తమ వివరణ ఇచ్చుకున్నారు.

ఇండియాకు మొదటి చినూక్ హెలికాప్టర్

అందజేసిన అమెరికా



న్యూఢిల్లీ: భారతదేశానికి అమెరికా అందించాల్సిన చినూక్ హెలికాప్టర్లలో మొదటి చాపర్‌ను శనివారం అధికారికంగా అందజేసింది. ఫిలడెల్ఫియాలోని బోయింగ్ ఫెసిలిటీ కేంద్రంలో అమెరికాలో భారత రాయబారి హర్ష్ శ్రింగ్లా సమక్షంలో జరిగిన ఇండియా – చినూక్ ట్రాన్స్‌ఫర్ సెరిమనీలో మొదటి హెలికాప్టర్‌ను అందించారు. ఎయిర్ హెడ్ క్వార్టర్స్ (వాయుభవన్) నుంచి ఎయిర్ మార్షల్ ఎ.దేవ్, న్యూయార్క్‌లో ఇండియా కాన్సుల్ జనరల్ సందీప్ చక్రవర్తి, ఎయిర్ ఎటాచీ ఎయిర్ సిఎండిఇ శివానంద్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాయబారి శ్రింగ్లా మాట్లాడుతూ, ఇండియా– అమెరికాల మధ్య పారిశ్రామిక భాగస్వామ్యం పెంపొందుతోంది. ఇండియాలోనే బోయింగ్ తయారు చేయాలని కట్టుబడి ఉన్నందుకు పశంసిస్తున్నాను' అన్నారు. 22 ఎహెచ్ – 64 ఇ ఎపాచీ ఎటాక్ హెలికాప్టర్లు, 15 సిహెచ్–47(ఐ) చినూక్ ట్రాన్స్‌పోర్ట్ హెలికాప్టర్లకోసం భారతదేశం 2015లో అమెరికాకు ఆర్డర్ చేసింది. 'ఎహెచ్ – 64 ఇ ఎపాచీ ఎటాక్, సిహెచ్–47(ఐ) చినూక్ ట్రాన్స్‌పోర్ట్ హెలికాప్టర్లు విమానాల్లో అత్యాధునిక మోడళ్లు. ఈ ఏడాదిలోనే వీటన్నింటినీ అమెరికా మనకు అందిస్తుంది. ఎపాచీ అనేది ప్రపంచంలోనే లీడింగ్‌లో ఉన్న మల్టీ రోల్ ఎటాక్ హెలికాప్టర్. సిహెచ్–47(ఐ) చినూక్ ట్రాన్స్‌పోర్ట్ హెలికాప్టర్ అనేది అడ్వాన్స్‌డ్ మల్టీ మిషన్ హెలికాప్టర్. ఈ రెండు రకాల హెలికాప్టర్లను అమెరికా ఆర్మీ వినియోగిస్తోంది' అని బోయింగ్ సంస్థ తెలిపింది.

పలు పాక్ నగరాల్లో భూకంపం

రిక్టర్ స్కేల్‌పై 5.8 తీవ్రతతో నమోదు

ఇస్లామాబాద్ : పాకిస్థాన్ ఉత్తరాన ఉన్న అనేక నగరాల్ని శనివారం భూకంపం కుదిపేసింది. దీని తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 5.8 గా నమోదైనట్టు వాతావరణశాఖ తెలిపింది. అయితే ఆస్తి నష్టం, ప్రాణ నష్టానికి సంబంధించిన సమాచారం ఏదీ వెంటనే అందలేదు. ఆఫ్ఘన్– పాకిస్థాన్ సరిహద్దులో సెంట్రల్ ఆఫ్ఘనిస్థాన్ నుంచి పాక్ ఉత్తరభాగం వరకు విస్తరించిన హిందూకుష్ పర్వతశ్రేణుల్లో 208 కిలోమీటర్ల లోతులో ఈ భూకంపకేంద్రం ఉందని ఇస్లామాబాద్‌లోని పాకిస్థాన్ వాతావరణ శాఖకు చెందిన నేషనల్ సిస్మిక్ మోనిటరింగ్ సెంటర్ తెలిపింది. పాకిస్థాన్‌లోని పెషావర్, రావల్పిండి, లాహోర్; కోహట్, స్వాత్, మియాన్‌వలి, సర్గోధ నగరాల్లో భూమి కంపించింది. శనివారం ఉదయం 7.38కి కరాచీలో స్వల్పంగా భూమి కంపించింది. దీని తీవ్రత 2.9గా నమోదైంది.



వారణాసి రైల్వే స్టేషన్ నుంచి బయలుదేరడానికి సిద్ధంగా ఉన్న వందే భారత్ ఎక్స్‌ప్రెస్ (రైలు 18) వద్ద ప్రయాణికుల హడావుడి

సిబిఐ కొత్త చీఫ్ రుషికుమార్ శుక్లా

- అలోక్‌వర్మ స్థానంలో నియామకం
- ఎంపిక చేసిన సెలెక్షన్ కమిటీ
- సుప్రీం అసంతృప్తి నేపథ్యంలో సమావేశమైన కమిటీ



న్యూఢిల్లీ: మధ్యప్రదేశ్ పోలీస్‌శాఖ మాజీ అధిపతి రిషి కుమార్ శుక్లాను సిబిఐ అధిపతిగా శనివారం నియమించినట్టు సిబ్బంది మంత్రిత్వశాఖ ఆదేశాన్ని జారీ చేసింది. శుక్లా రెండేళ్లపాటు ఈ పదవిలో ఉంటారు. 1983 బ్యాచ్‌కి చెందిన ఐపిఎస్ అధికారి శుక్లా ప్రస్తుతం భోపాల్‌లో మధ్యప్రదేశ్ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా ఉన్నారు. జనవరి 10న సిబిఐ డైరెక్టర్ పదవి నుంచి తొలగించబడిన అలోక్ కుమార్ వర్మ స్థానంలో శుక్లాను నియమించారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ సారథ్యంలోని సెలెక్షన్ కమిటీ జనవరి 24న, ఫిబ్రవరి 1న రెండు సార్లు సమావేశమైన తర్వాత శుక్లా నియామకం జరిగింది. శుక్రవారం జరిగిన సెలెక్షన్ కమిటీ రెండో సమావేశంలో శుక్లా పేరును జాబితాలో చేర్చారు.

సుప్రీం అసంతృప్తి

సిబిఐకి తాత్కాలిక డైరెక్టర్‌ను నియమించడంపట్ల సుప్రీం కోర్టు శుక్రవారం అసంతృప్తి వ్యక్తం చేయడమే కాక, దర్యాప్తు ఏజెన్సీకి కేంద్రం తక్షణమే రెగ్యులర్ చీఫ్‌ను నియమించాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలో చోటుచేసుకున్న ఈ పరిణామం ప్రాధాన్యతను సంతరించుకుంది. సిబిఐ డైరెక్టర్ పదవి సున్నితమైందే కాదు, కీలకమైంది కూడా. తాత్కాలిక డైరెక్టర్‌ను ఎక్కువ కాలం కొనసాగించడం మంచిది కాదని అత్యున్నత న్యాయస్థానం అభిప్రాయపడింది. ప్రభుత్వం ఇంతవరకు రెగ్యులర్ డైరెక్టర్‌ను ఎందుకు నియమించలేదో తెలియజేయాలని విజ్ఞప్తి చేసింది.

ప్రధాని నివాసంలో కమిటీ సమావేశం

జనవరి 10న అవమానకరమైన రీతిలో అలోక్ వర్మను తొలగించినప్పటి నుంచి సిబిఐ అధిపతి పదవి ఖాళీగానే ఉంది. అంతకు ముందు గుజరాత్ కేడర్ ఐపిఎస్ అధికారి రాకేష్ అస్థానా అవినీతిని వర్మ తీవ్రంగా వ్యతిరేకించారు. ఇద్దరి మధ్యా గొడవలు జరిగాయి. అవినీతిపై ఇద్దరూ ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకున్నారు. వర్మను పదవి నుంచి తొలగించిన తర్వాత ఎం. నాగేశ్వరరావు సిబిఐ తాత్కాలిక అధిపతిగా పనిచేస్తున్నారు. శుక్రవారంనాడు ప్రధానమంత్రి నివాసంలో గంటసేపు జరిగిన సమావేశానికి భారత ప్రధాన న్యాయమూర్తి రంజన్ గొగోయ్, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ ఎంపి మల్లికార్జున్ ఖర్గే హాజరయ్యారు. ప్రధానమంత్రి సారథ్యంలోని ప్యానెల్ వర్మను సిబిఐ డైరెక్టర్ పదవినుంచి తొలగించిన తర్వాత, అంతగా ప్రాధాన్యంలేని ఫైర్ సర్వీసెస్, సివిల్ సర్వీసెస్, హోంగార్డ్స్ డైరెక్టర్ జనరల్ పదవికి ఆయనను నామినేట్ చేశారు. అయితే వర్మ ఆ ఆఫర్‌ను తిరస్కరించారు. 2017 జూలై 31న తనకు 60 ఏళ్లు పూర్తయి, పదవీ విరమణ వయసు దాటింది కనుక, ప్రభుత్వం ఆ విషయాన్ని పరిశీలించాలని వర్మ కోరారు. 2017 ఫిబ్రవరి 1న వర్మను సిబిఐ అధిపతిగా రెండేళ్ల కాలానికి నియమించారు. గత గురువారంతో వర్మ పదవీ కాలం ముగిసింది.

Printed and Published by **Tumu Mohan Rao** on behalf of Moveon Media Private Limited, Printed at M/s. JAGATI PUBLICATIONS LIMITED, Sakshi Press, D-75 & C-52, Industrial Estate (APIE), Balanagar-500037 Medchel-Malkajgiri District, TELANGANA and Published from H.No.1-1-60/7A, 4th floor Beacon towers, street no.13, Jawaharnagar, near RTC X Roads Hyderabad-500020 Telangana state, Editor : **Anjaiah Polisetty**, RNI No. TELTEL/2012/42234. Email Id. editor@manatelangana.org. Phone No.040-27655666